07 . 11. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శుక్రవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 158 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com


velthuru Newspaper



## 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**తిరుమల,నవంబర్6( వెలుతురు):**

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 21 తిరుమలలో శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్రపతి నవంబరు 20న తిరుచానూరులో పద్మావతి అమ్మవారిని దర్శించుకుని అనంతరం తిరుమలకు




# జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిది

- గెలిచి చేసేదేమీ లేదన్నది ప్రజలకూ తెలుసు
- గెలవడం కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకే అవసరం
- ఓడినా గెలిచినా బిజెపికి వచ్చే నష్టం లేదు






*జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం హోరాహోరీ పోరు సాగుతోంది. అతిరథ మహారథులంతా ప్రచారంలో దిగారు. కాంగ్రెస్ తరపున సిఎం రేవంత్, మంత్రులు గల్లీగల్లీ ప్రచారం చేస్తున్నారు. కార్నర్ మీటింగ్‌ల్తో సవాళ్లు విసురుతున్నారు. బిఆర్ఎస్ తరపున కెటిఆర్ ముందు వరసలో ఉన్నారు. అనేకమంది బిఆర్ఎస్ నేతలు ఉన్నా ఆయనే ముందుండి నడుపుతున్నారు. ఇక బిజెపి నుంచి ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపిలు తదితరులు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎవరికి వారు విమర్శలు, ప్రతి విమర్శలతో ఈ ఉప ఎన్నిక వేడెక్కింది.*

**హైదరాబాద్,నవంబర్6( వెలుతురు):**

గెలిస్తే కాంగ్రెస్‌కు పరువు ఉంటుంది. తమ పథకాలకు ప్రజలు ఆమోదిస్తున్నారని, పాలనను మెచ్చుకుంటున్నారని చెప్పుకోవచ్చు. బిఆర్ఎస్ గెలిస్తే ప్రభుత్వంపై దుమ్మెత్తి పోసే అవకాశం మరింత పెరుగుతుంది. ఎంతమంది వచ్చినా ప్రజలు తమ వెన్నంటే ఉన్నారని చెప్పుకోవచ్చు. ఇక బిజెపి గెలిస్తే నరేంద్రమోడీ ఛరిష్మా అని ప్రచారం చేసుకుంటారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని అంటారు. ఎన్నికల తరవాత ఇవే ప్రకటనలు కొంచెం అటుఇటుగా ఉంటాయి. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ఓటరు మహాశయుడు మరిచిపోలేదు. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన దురాగాతాలను కూడా గమనిస్తూనే ఉన్నాడు. ఇక, సమయం వచ్చింది. రేవంత్ బుల్డోజర్ పాలనకు తమ సిరా చుక్కతో బుద్ధి చెప్పాలని జూబ్లీహిల్స్ ఓటర్లను బిఆర్ఎస్ కోరుతోంది. మరో నాలుగు రోజుల్లో జరుగనున్న ఉప ఎన్నికలో హస్తం పార్టీ 30వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తుందని సిఎం రేవంత్ ప్రచారం చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటలా పిలిచే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హ్యాట్రిక్ విజయాలు సాధించారు. దురదృష్టవశాత్తు ఆయన అనారోగ్యంతో మరణించడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో హైదరాబాద్‌లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఆసక్తి రేకెత్తిస్తున్నది. ఇక మైనార్టీలు ఎక్కువగా ఉన్న జూబ్లీహిల్స్‌లో ఆ వర్గం ఓటర్లను ఆకట్టుకోవడానికి అజారుద్దీన్‌కుఅ త్యవసరంగా మంత్రి పదవి కట్టబెట్టారు. దీంతో వారి మద్దతు కొంత కాంగ్రెస్ సాధించిందనే చెప్పాలి.

## నేటి కేబినేట్ భేటీ వాయిదా

### తిరిగి 12న జరపాలని నిర్ణయం



**హైదరాబాద్,నవంబర్6( వెలుతురు):**

నేడు జరగాల్సిన తెలంగాణ కేబినెట్ సమావేశం వాయిదా పడింది. ఈ నెల 12వ తేదీన తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు కేబినెట్ సమావేశం జరగనుంది. సీఎం రేవంత్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మంత్రులు,

## వందేమాతరానికి 150 ఏళ్లు

- ఏడాదిపాటు దేశ వ్యాప్తంగా ఉత్సవాలు
- నేడు ఢిల్లీలో వేడుకలను ప్రారంభించనున్న ప్రధాని



## గతంలో వచ్చిన 25వేల ఓట్లు తెచ్చుకోగలరా

- మీకు పదివేల లోపే ఓట్లు రాలుతాయి
- కిషన్ రెడ్డికి మంత్రి పొన్నం సవాల్



**హైదరాబాద్,నవంబర్6( వెలుతురు):**

కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి సవాల్ విసిరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీ చేసిన అభ్యర్థికి 25 వేల ఓట్లు వచ్చాయని, ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో 25 వేలకు ఒక్క ఓటు తగ్గకుండా తీసుకువస్తే.. మీరేం చెబితే అందుకు తాను సిద్ధం అని చెప్పారు. 25 వేల

## జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యంగా సాగాలి

## చిన్న ఏమరుపాటు కూడా పనికి రాదు

- ఈ మూడు రోజులు అత్యంత జాగ్రత్తగా ఉండాలి
- ప్రతి ఓటరును కలిసి మన వాయిస్ వినిపించాలి
- బిఆర్ఎస్ దుష్ప్రచారాలను గట్టిగా తిప్పికొట్టాలి
- మంత్రులు, పార్టీ నేతలకు సిఎం దిశానిర్దేశం



**హైదరాబాద్,నవంబర్6( వెలుతురు):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నాయకులకు సూచించారు. ఇక్కడ ఖచ్చితంగా గెలవబోతున్నామని, అందువల్ల మెర్జీ కోసం కృషి చేయాలన్నారు. అలాగే ఓటింగ్ శాతం పెరిగేలా ప్రతి ఒక్కరూ బూత్‌కు వచ్చి ఓటేసేలా చూసుకోవాలన్నారు. జూబ్లీహిల్స్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, అందుబాటులో ఉన్న మంత్రులు పాల్గొన్నారు. ఇప్పటికే మంత్రులు, సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు గడప గడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా గత నెల 31, ఈ నెల 1, 4, 5 తేదీల్లో నియోజక వర్గంలోని పలు డివిజన్లలో రోడ్ షోలు నిర్వహించడంతోపాటు కార్నర్ సమావేశాలు నిర్వహించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో.. క్షేత్ర స్థాయి పరిస్థితులు, సర్వే నివేదికలు, పార్టీ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలు,

## ప్రధాని మోడీతో సరదాగా సాగిన క్రికెటర్ల సంభాషణ

- చదువుకున్న స్కూళ్లకు వెళ్లి స్ఫూర్తి నింపాలని మోడీ సూచన
- నూనె వాడకాలు తగ్గించేలా, ఒబిసిటీపైనా ప్రచారకర్తలుగా నిలవాని హితవు



## బీహార్ తొలివిడతలో 60.13శాతం పోలింగ్

- ప్రశాంతంగా ముగిసిన పోలింగ్,
- డిప్యూటి సిఎం సిన్హా కారుపై దాడి

**పాట్నా, నవంబర్6( వెలుతురు):**

దేశమంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన బీహార్ ఎన్నికల్లో తొలి విడత పోలింగ్



పూర్తయింది. సాయంత్రం 5 గంటల సమయం వరకు 60.13 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. బీహార్ రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గానూ ఈ రోజు తొలిదశ పోలింగ్‌లో భాగంగా 121 స్థానాలకు

## మాజీ క్రికెటర్ల ఆస్తులపై ఇడి సోదాలు

### ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కేసులో 11.12 కోట్ల ఆస్తులు అటాచ్



## ఎపిలో మెడికల్ విద్య ప్రైవేటీకరణ

- 12న పెద్ద ఎత్తున ఆందోళనలు,ర్యాలీలు చేపడతాం
- చంద్రబాబు ప్రభుత్వ తీరుపై మండిపడ్డ జగన్

**అమరావతి,నవంబర్6( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ విద్యారంగంపై సీఎం చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు చేతుల్లోకి ఇవ్వడం దరిద్రపు పని

## ఓట్‌చోరికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ

- సేకిరించిన సంతకాల దస్త్రాలను ఢిల్లీకి రవాణా
- జెండా ఊపి ప్రారంభించిన పిసిసి చీఫ్ షర్మిల



**విజయవాడ,నవంబర్6( వెలుతురు):**

బీజేపీ దొంగ ఓట్లకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ఇప్పటికే సంతకాల సేకరణ చేపట్టింది. ప్రజల నుంచి సేకరించిన సంతకాలను హస్తం నేతలు ట్రక్కులో ఢిల్లీకి పంపించారు.

## సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన

- సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా సమర్థంగా సేవలు
- డిజి లాకర్ ద్వారా వైద్య తదితర సేవల వివరాలు
- డేటా లేక్‌లో అన్ని విభాగాల డేటా వివరాలు పొందుపర్చాలి
- శాఖలవారీగా లక్ష్యాలు, సాధించిన అభివృద్ధిపై దృష్టి
- డేటా-డ్రివెన్ గవర్నెన్స్ - పాలనలో టెక్నాలజీ పై సిఎం చంద్రబాబు సమీక్ష




**అమరావతి,నవంబర్ 6( వెలుతురు):**

సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన అందించాలని, గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చి సమర్థంగా వాడాలని సిఎం చంద్రబాబు అన్నారు. రియల్‌టైమ్ గవర్నెన్స్‌లో పౌరుల డేటా పొందుపరిచామని, 42 విభాగాల్లో డేటా మొత్తం అందుబాటులోకి తెచ్చామని సిఎం చంద్రబాబు అన్నారు. డిజిలాకర్‌లో విద్యార్థుల అన్ని ధ్రువపత్రాలు, ప్రజల హెల్త్ రికార్డులు ఉండాల్సిందేనని అన్నారు. వైద్యుడి వద్దకు వెళితే డిజిలాకర్‌లో హెల్త్ రికార్డులు లభించాలి. వీలైనంత త్వరగా

## జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిది

ఎంఐఎం కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడం కలిసివచ్చే అంశం. ఓటర్లు ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా ఓటేసే అవకాశాలు ఉన్నాయని బిజెపి, బిఆర్ఎస్ ఆశగా ఉన్నాయి. ఇదే సందర్భంలో బిఆర్ఎస్ సొంత సర్వేలతో హడలెత్తించే ప్రయత్నంలో ఉంది. ప్రతి సర్వేలోనూ కారు దూసుకుపోయినట్టు ఉందని చెబుతోంది. . జూబ్లీహిల్స్ ఓటర్లలో 48 శాతం మంది కేసీఆర్ పార్టీకి మద్దతు ప్రకటించగా.. కాంగ్రెస్‌కు 42శాతం, బీజేపీకి 9శాతం మంది ఓటేస్తారని ముందే చెప్పుకుంటున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురనున్నట్టు సర్వే తేల్చిందని ప్రచారం చేసుకుంటున్నారు. రేవంత్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా?, కేసీఆర్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా? అనే ప్రశ్న ఇప్పుడు ఇక్కడ ఉత్పన్నం కానేకాదు. ఎందుకంటే ఇక్కడ ప్రభుత్వ అజమాయి షీయే ఉంటుంది. అధికారంలో ఉన్న పార్టీకి మాత్రమే ఉప ఎన్నికల్లో అనుకూలత ఉంటుంది. కాబట్టి కొంత అటుఇటుగా మాత్రమే మెజార్టీ ఉన్నా గెలుపు అవకాశాలు ఎక్కువగా అధికార పార్టీకి ఉంటుంది. ఇకపోతే ఇక్కడ ఎవరు గెలిచినా ప్రజలకు ఒరిగేదేమీ లేదు. ఇది ప్రజలకు కూడా బాగా తెలుసు.

## 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

చేరుకుంటారు. ఆలయ సంప్రదాయం ప్రకారం నవంబరు 21న రాష్ట్రపతి ముందుగా శ్రీ వరాహస్వామి ఆలయాన్ని, తరువాత శ్రీవెంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని దర్శించుకోనున్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఏర్పాట్లపై గురువారం తిరుమలలోని పద్మావతి విశ్రాంతి భవనం సమావేశ మందిరంలో టీటీడీ అదనపు ఈవో సి. హెచ్.వెంకయ్య చౌదరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయనతో పాటు సీవీఎస్వో మురళీకృష్ణ, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.

## నేటి కేబినేట్ భేటీ వాయిదా

ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. హైకోర్టు తీర్పు కారణంగా వాయిదా పడిన స్థానిక ఎన్నికలపై చివరిసారిగా జరిగిన కేబినెట్‌లోనూ క్లారిటీ రాలేదు. నవంబర్ 7న జరిగే మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ శుక్రవారం జరగాల్సిన కేబినెట్ సమావేశాన్ని ఈ నెల 12వ తేదీకి ప్రభుత్వం వాయిదా వేసింది. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అమల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేస్తున్నట్టు గత కేబినెట్ సమావేశం సందర్భంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018లోని సెక్షన్ 21(3)ని తొలగించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు.

## జూబ్లీహిల్స్‌లోగెలుపే లక్ష్యంగా సాగాలి

ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు, వ్యూహ, ప్రతి వ్యూహాలు తదితర అంశాలపై సమీక్ష చేసినట్లు తెలుస్తోంది. మొత్తం మంత్రులందరికి బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి....ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని దిశానిర్దేశంచేసినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలువబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు సూచించారు. మంత్రులు, పార్టీ నాయకులు అందరూ మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీఆర్ఎస్ చేస్తున్న ఫేక్ ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారానికి గట్టిగా కౌంటర్ ఇవ్వాలని సూచించారు. మంత్రులు ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రోజుకో సర్వేను వదులుతూ ప్రజలను, ఓటర్లను బీఆర్ఎస్ సోషల్ మీడియా గందరగోళానికి గురి చేసేందుకు ప్రయత్నిస్తోందని, ఫీల్డ్ లో కాంగ్రెస్ కు బలం ఉందని, నవీన్ యాదవ్ మంచి మెజార్టీతో విజయం సాధిస్తారని గ్రౌండ్ రిపోర్టులు చెబుతున్నాయని అన్నారు. ప్రచారానికి ఇంకా మూడు రోజులే మిగిలి ఉందని, ప్రతి గంటనూ సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఓటరుకు మన వాయిస్ చేరాలని అన్నారు. మనం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు చేర్చే బాధ్యతను మంత్రులు, పార్టీ నాయకులు తీసుకోవాలని సూచించారు. రాబోయే మూడు రోజుల్లో పోల్ మేనేజ్మెంట్ పై ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటి వరకు సాగిన ప్రచారంపై రివ్యూ చేశారు. ఈ సెగ్మెంట్ లో పోలింగ్ పర్సంటేజీ పెంచడంపై ప్రధానంగా దృష్టి సారించాలని సీఎం ఈ రివ్యూలో సూచించినట్టు సమాచారం. ఇక్కడ మొత్తం 4,01,365 మంది ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 2,08,561మంది, మహిళలు 1,92,779 మంది, ఇతరులు 25 మంది ఉన్నారు. వీళ్లంతా 139 పోలింగ్ కేంద్రాల్లోని 407 పోలింగ్ బూత్ లలో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ఇక్కడ చాలా తక్కువగా పోలింగ్ శాతం నమోదవుతోంది.ఇక్కడ 2009 లో 52.76శాతం , 2014లో 50.18, 2018లో 45.59 2023లో 47.49 శాతం పోలింగ్ నమోదవుతోంది. దానిని పెంచడం, ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రం వరకూ వచ్చేలా చర్యలు తీసుకోవడంపై ప్రధానంగా దృష్టి సారించాలని సీఎం చెప్పినట్టు సమాచారం. దీంతో పాటు బస్తీల వారీగా పరిస్థితిని కూడా సీఎం సమీక్షించినట్టు తెలుస్తోంది.

## ఓట్చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ

గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ట్రక్కును జెండా ఊపి ప్రారంభించారు. ఓట్ చోర్... గద్దీ చోర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. దొంగ ఓట్లకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా సంతకాల సేకరణ మొదలు పెట్టామని.. అన్ని రాష్ట్రాల సంతకాలను రామ్ లీలా మైదానానికి తెస్తామన్నారు. అక్కడ నుంచి రాష్ట్రపతికి అందజేయనున్నట్లు వైఎస్ షర్మిలా రెడ్డి పేర్కొన్నారు.రాహుల్ గాంధీ బుధవారం హైడ్రోజన్ బాంబ్ పేల్చారని.. దొంగ ఓట్లపై ఒక్కొక్కటిగా రాహుల్ గాంధీ బయటకు తీస్తున్నారని తెలిపారు. హర్యానాలో రెండు కోట్ల ఓట్లు ఉంటే.. 25 లక్షల దొంగ ఓట్లు ఉన్నాయని.. ఎనిమిది మందికి ఒక దొంగ ఓటు చేర్చారని అన్నారు. లక్షా 18 వేల ఓట్ల తేడాతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని షర్మిల అన్నారు. అయితే 25 లక్షల దొంగ ఓట్లు చేర్చారు కాబట్టే బీజేపీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. అంటే దొంగ ఓట్లు లేకుంటే బీజేపీకి అధికారంలేదన్నారు. హర్యానాలో కాంగ్రెస్‌కే ప్రజలు పట్టం కట్టారని తేలిందని షర్మిల తెలిపారు. సర్వేలు కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఇచ్చాయని గుర్తుచేశారు. అయినా బీజేపీ ఎలా గెలిచిందో ఇప్పుడు రాహుల్ గాంధీ బయట పెట్టారన్నారు. ఎన్నికల సంఘం కూడా బీజేపీకి ఆర్ఎస్ఎస్‌గా పని చేస్తోందని ఆరోపించారు. బీజేపీ అన్ని వ్యవస్థలను ఇప్పటికే భ్రష్టు పట్టించిందని విమర్శించారు. ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని కూడా భ్రష్టు పట్టేలా చేసిందని మండిపడ్డారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేశారని విరుచుకుపడ్డారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం కాపాడటానికి పోరాటం చేశారన్నారు. దేశ వ్యాప్తంగా ఆయన పోరాటం చేస్తున్నారని అన్నారు. ఓటర్ల జాబితా డిజిటర్ రూపంలో ఇవ్వాలని కోరినా స్పందన లేదన్నారు. కాంగ్రెస్‌కు బలం ఉన్న ప్రాంతాల్లో దొంగ ఓట్లు ఎక్కించారని ఆరోపించారు. ఇలా అనేక రాష్ట్రాల్లో దొంగ ఓట్లతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని వ్యాఖ్యలు చేశారు.

## వందేమాతరానికి 150 ఏళ్లు

**న్యూఢిల్లీ,నవంబర్6( వెలుతురు):**

జాతీయ గీతం 'వందేమాతరానికి' 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించనుంది. భారతదేశ స్వాతంత్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలు నవంబర్ 7 నుంచి వచ్చే ఏడాది నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నాయి. శుక్రవారం ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభోత్సవ వేడుకలు జరగనున్నాయి. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గేయం 'వందేమాతరం' 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. 1875 నవంబర్ 7వ తేదీన అక్షయ నవమి పర్వదినం సందర్భంగా దీనిని రచించినట్లు చెబుతారు. ఆయన నవల 'ఆనందమఠ్'లో మొదటగా ఈ గేయం వెలుగు చూసింది. ఈ నవల అప్పట్లో 'బంగదర్శన్' అనే సాహిత్య పత్రికలో ధారావాహికగా వెలువడింది. ఆ తర్వాత 1882లో ఒక ప్రత్యేక పుస్తకంగా వచ్చింది. భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలమది. జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం.. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది. జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారింది. 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్.. వందేమాతరం స్వాతంత్య పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ, జాతీయ గీతం జనగణమనతో సమానంగా వందేమాతరానికి గౌరవం ఇచ్చారు.

# ప్రధాని మోడీతో సరదాగా సాగిన క్రికెటర్ల సంభాషణ

**న్యూఢిల్లీ,నవంబర్6( వెలుతురు):**

ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్-2025 లో విజేతగా నిలిచిన భారత జట్టు బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ వారితో సరదాగా ముచ్చటించారు. అలాగే వారికి పలు సూచనలు చేశారు. గెలుపు అనే ఉత్సాహంలో ఉండడంతో పాటు, ప్రజల్లో క్రేజీ ఏర్పడినందున దానిని పాజిటివ్‌గా ఉపయోగించాలన్నారు. ఎవరికి వారు తాము చదువుకున్న స్కూళ్లకు వెళ్లి అక్కడి విద్యార్థులతో ముచ్చటించాలన్నారు. దీనివల్ల విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపిన వారు అవుతారని ప్రధాని అన్నారు. అలాగే వారు కూడా మిమ్ములను చూసి స్ఫూర్తి పొందుతారని అన్నారు. వారినుంచి కొత్త విషయాలు నేర్చుకునే అవకాశం ఉందన్నారు. అలాగే ఆ తరవాత ఏవైనా మూడు స్కూళ్లను ఎంచుకుని సందర్శించాలన్నారు. అంతేగాకుండా నూనె ఉపయోగాలను తగ్గించడం, ఒబిసిటీ మీద ప్రచారం చేయడం వంటివి చేయాలని మహిళా క్రికెటర్లకు సూచించారు. ఈ క్రమంలో పలువురు తమ అభిప్రాయాలను మోడీతో పంచుకున్నారు. మోడీ పట్ల భారత స్టార్ క్రికెటర్ దీప్తి శర్మ అభిమానం చాటుకుంది. ఆయనను నేరుగా కలవాలని ఎన్నాళ్ల నుంచో ఎదురు చూస్తున్నానని.. ఇప్పటికి తన కల నెరవేరిందని హర్షం వ్యక్తం చేసింది. ప్రధాని మోదీతో దీప్తి మాట్లాడుతూ.. 'మిమ్మల్ని కలవాలని ఎన్నాళ్లుగానో వేచి చూస్తున్నా. ఈరోజు నేను సంతోషంగా ఉన్నాను. 2017లో మీరు మాతో ఓ మాట చెప్పారు. అవరోధాలను అధిగమించి సవాళ్లను సమర్థవంతంగా పూర్తి చేసినవాళ్లే అసలైన ఆటగాళ్లు అని మీరన్నారు. కఠినంగా శ్రమిస్తే తప్పక ఫలితం వస్తుందని చెప్పారు. మీ మాటలు, సలహాలు మాలో స్ఫూర్తిని నింపాయి' అని దీప్తి శర్మ ప్రధాని మోదీతో పేర్కొంది. ఈ క్రమంలో మోదీ లార్డ్ హనుమాన్ టాటూ మీకెలా ఉపయోగపడుతుంది? అని దీప్తిని అడిగారు. ఆమె సమాధానం ఇస్తూ.. 'నా కంటే నేను హనుమాన్‌నే ఎక్కువగా నమ్ముతాను. నా ఆట మెరుగుపడటానికి ఆయన మీదున్న నా నమ్మకం, సానుకూల దృక్పథమే కారణం' అని దీప్తి బదులిచ్చింది. కాగా మహిళల వరల్డ్‌కప్-2025లో భాగంగా సౌతాఫ్రికాతో ÷నైల్లో దీప్తి శర్మ 58 పరుగులు చేయడంతో పాటు.. ఐదు వికెట్లు తీసి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించింది. టోర్నీ ఆసాంతం మంచి ప్రదర్శన కనబరిచి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా దీప్తి శర్మ నిలిచింది. మహిళల వన్డే వరల్డ్‌కప్ గెలిచిన హర్మన్‌ప్రీత్ నేతృత్వంలోని భారత బృందం బుధవారం ప్రధాని మోదీని ఆయన నివాసంలో కలిసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అమ్మాయిలతో ప్రధాని మోదీ సరదాగా ముచ్చటించారు. ప్రతి ప్లేయర్‌తో సంభాషించి వారి వద్ద నుంచి అనేక విషయాలను రాబట్టారు. ఈ సమావేశంలో ప్రధాని మోదీకి ఓ ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. ప్రధానితో సంభాషణ సందర్భంగా టాపార్డర్ బ్యాటర్ హర్లీన్ డియోల్ ఓ ఆసక్తికర ప్రశ్న అడిగింది. 'మీ స్కిన్ ఎప్పుడూ చాలా గ్లోగా కనిపిస్తుంది. మీ స్కిన్ టోన్ రహస్యం ఏంటి సర్..?' అని ప్రశ్నించింది. ఈ ప్రశ్నతో అక్కడ నవ్వులు విరబూశాయి. ఇక ఊహించని ఈ ప్రశ్నకు ప్రధాని తొలుత ఆశ్చర్యపోయారు. 'నేను వాటి గురించి అంతగా ఆలోచించను' అంటూ సమాధానమిచ్చారు.

# బీహార్ తొలివిడతలో 60.13శాతం పోలింగ్

ఎన్నికలు జరుగుతున్నాయి. మిగిలిన అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11వ తేదీన ఎన్నికలు జరుగుతాయి. నవంబర్ 14వ తేదీన కౌంటింగ్ ఉంటుంది. మొత్తం 121 నియోజకవర్గాల్లో పోలింగ్ దాదాపు ప్రశాంతంగానే జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో మాత్రం కాస్త ఆందోళన నెలకొంది. బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు . విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ హింసాత్మకంగా మారింది. గురువారం ఉదయం 7 గంటలకు తొలి దశ పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ సమయంలో బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో ఈ ఘటన చోటుచేసుకుంది. తన కాన్వాయ్‌పై ఆర్జేడీ కార్యకర్తలు దాడి చేశారని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మళ్లీ ఆటవిక పాలన తప్పదని విజయ్ కుమార్ సిన్హా హెచ్చరించారు. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు. విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఇందుకు సంబంధించి వీడియో వైరల్‌గా మారింది. తన నియోజకవర్గంలో ఓ పోలింగ్ బూత్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఆర్జేడీ కార్యకర్తలు ప్రయత్నించారని, దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక యంత్రాంగం చర్యలు తీసుకోలేదని విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం పోలీసులు, భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి జనసమూహాన్ని వెనక్కి నెట్టి, విజయ్ కుమార్ సిన్హా కాన్వాయ్‌ను సురక్షితంగా అక్కడి నుంచి పంపించారు. ఈ ఘటనపై ఎలక్షన్ కమిషన్ స్పందించింది. ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని బీహార్ రాష్ట్ర డీజీపీని భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఆదేశించినట్టు ఈసీ తెలిపింది.

# గతంలో వచ్చిన 25వేల ఓట్లు తెచ్చుకోగలరా

ఓట్లు బీజేపీ అభ్యర్థికి రాకపోతే.. తాను చెప్పింది చేయడానికి కిషన్ రెడ్డి సిద్ధమా? అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పదివేల లోపే బీజేపీకి ఓట్లు వస్తాయని పొన్నం ప్రభాకర్ జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా యూసఫ్ గూడలో ప్రచారంలో హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 'మా అభ్యర్థి యువకుడు, స్థానికుడు, ఉత్సాహవంతుడు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధికి అవకాశం ఉంటుందని ప్రజలు విశ్వసిస్తున్నారు. గతంలో అధికారంలో ఉండి కూడా అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు మావైపు ఉన్నారు. మేము అధికారంలోకి వచ్చి అందించిన అనేక సంక్షేమ పథకాలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ తరపున సానుకూలంగా ఉన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలు ఏ విధంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని అభివృద్ధి చేయించు కుంటున్నారో.. ఇక్కడి ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించి అభివృద్ధి చేయించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. బీఆర్ఎస్ పెన్షన్లు ఇచ్చిన నిధులను కూడా లెక్క చెబితే.. అది అభివృద్ధి అవుతుందా?. అభివృద్ధి చేయడం అంటే ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరంగా డెవలప్ చేయడం. ఈ రెండు నెలల్లోనే ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరంగా 2500 కోట్ల అభివృద్ధి పనులను చేశామని అన్నారు. 'దివంగత మాజీ ఎమ్మెల్యే గోపీనాథ్ తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదు. ఇక మా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇక్కడ సమస్యలను రిప్రెంటేషన్ చేయడంలో విఫలమయ్యాడు. భవిష్యత్తులో జూబ్లీహిల్స్ సంబంధించిన ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, కిషన్ రెడ్డికి సహకరించింది. అందుకే ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గురుదక్షిణగా బీజేపీ అభ్యర్థిని బీఆర్ఎస్కు తాకట్టు పెట్టాడు. మీ ప్రచారం సరళి చూసిన ప్రజలు మీ సొంత ఎమ్మెల్యే రాజాసింగ్ బీఆర్ఎస్ పార్టీకి లొంగిపోయారని అంటున్నారు. బీఆర్ఎస్, బీజేపీలో మీ ఓటు ఎటు వేసిన సరే అనే ప్రవర్తన కనిపిస్తుందని ప్రజలే అంటున్నారు. మీరు కేంద్ర మంత్రిగా ఉన్నారు.. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్నారు. ఈ శాసనసభ నియోజకవర్గంలో కూడా మీ పార్లమెంట్ పరిధిలోకే వస్తది. మరి నా చాలెంజ్ కు కిషన్ రెడ్డి సిద్ధమా?. ప్రజల స్పందన చూస్తే కచ్చితంగా మెజారిటీతోనే జూబ్లీహిల్స్ గెలవబోతున్నాం' అని మంత్రి పొన్నం ధీమా వ్యక్తం చేశారు.

## మాజీ క్రికెటర్ల ఆస్తులపై ఇడి సోదాలు

**న్యూఢిల్లీ,నవంబర్6( వెలుతురు):**

టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులపై ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు చేపట్టింది. వీరిద్దరూ అక్రమంగా 1బెట్ అనే ఆన్‌లైన్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ ను ఆమోదించారనే ఆరోపణల నేపథ్యంలో.. సంబంధిత మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా జరిపిన సోదాల్లో రూ. 11.14కోట్ల విలువైన ఆస్తులను ఈడీ తాత్కాలికంగా జప్తుచేసింది. ఈడీ జప్తు చేసిన ఆస్తుల్లో భారత మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ కు సంబంధించి రూ. 4.5 కోట్ల విలువైన స్థిరాస్థులు ఉండగా, మాజీ స్టార్ బ్యాట్స్‌మెన్ సురేశ్ రైనాకు చెందిన రూ. 6.64 కోట్ల విలువైన మ్యూచ్‌వల్ ఫండ్స్ పెట్టుబడులు ఉన్నట్టు సమాచారం. వీరిరువురూ 1బెట్, దాని అనుబంధ బ్రాండ్‌లతో ప్రత్యక్షంగా/పరోక్షంగా సంబంధమున్న విదేశీ సంస్థలతో ఉద్దేశపూర్వకంగా ఎండార్స్‌మెంట్ ఒప్పందం కుదుర్చుకున్నట్టు సంబంధిత అధికారులు ఆరోపించారు. ఈ ప్రమోషనల్ ఒప్పందాలే భారతీయ వినియోగదారులలో అక్రమ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ విస్తరణకు సాయపడి ఉండొచ్చని, ఫలితంగానే ఈడీ అధికారులు దర్యాప్తు చేపట్టినట్టు తెలుస్తోంది. అయితే.. ఈ ఘటనపై ఇప్పటివరకూ రైనా, ధావన్‌లెవరూ స్పందించలేదు.రైనా, ధావన్‌లతో పాటు మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప, నటులు సోనూసూద్, ఊర్వశి రౌతేలా, తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపీ మిమి చక్రవర్తి , బెంగాలీ నటుడు అంకుష్ హజ్రా వంటి పలువురు ప్రముఖులనూ ఈడీ ప్రశ్నించింది. బెట్టింగ్ ఎ÷-లాట్‌ఫామ్ దాని అనుబంధ సంస్థలతో వీరికి సంబంధమున్నట్టు వస్తున్న వార్తల నేపథ్యంలో వీరిని విచారించినట్టు తెలుస్తోంది. ఇక్కడి చట్టాల ఉల్లంఘనలకు పాల్పడుతోందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ దర్యాప్తులు చేపట్టింది. భారతదేశంలో బెట్టింగ్ వంటి వాటిపై నిషేధం ఉన్నప్పటికీ ఈ ప్లాట్‌ఫామ్ మాత్రం ఆన్‌లైన్ ప్రమోషన్లు, ప్రముఖుల ఆమోదంతో యువతను ఆకర్షిస్తోందని సమాచారం.

## ఎపిలో మెడికల్ విద్య ప్రైవేటీకరణ

అని ఆయన వ్యాఖ్యానించారు. జగన్ మాట్లాడుతూ.. మూడేళ్లలో మేము 17 మెడికల్ కాలేజీలు ప్రారంభించాం. ప్రతి జిల్లాలో గవర్నమెంట్ కాలేజీలు ఏర్పరిచాం. కానీ చంద్రబాబు ఒక్క మెడికల్ కాలేజీ కూడా తీసుకురాలేదు. ఇప్పుడు వాటిని ప్రైవేట్ వారికి అప్పగించాలనే ప్రయత్నం చేస్తున్నారు. సంవత్సరానికి వెయ్యి కోట్లు ఖర్చు చేసి అయినా ప్రజల ఆరోగ్య భవిష్యత్తును కాపాడాలని అన్నారు. చంద్రబాబు మంచి చేయకపోగా, చెడు చేస్తున్నారని విమర్శించిన ఆయన, విద్యార్థులు దీనిపై ప్రశ్నించాల్సిన బాధ్యత ఉందన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 12న ర్యాలీలు నిర్వహిస్తాం. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై డిసెంబర్‌లో ఆందోళనలు చేపడతాం. అంతవరకు చంద్రబాబుకు సమయం ఇస్తున్నామని జగన్ చెప్పారు. అంతేకాకుండా.. 'మా వైసీపీ ప్రభుత్వం పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేసింది. విద్యా దీవెన కింద రూ. 12,609 కోట్లు ఇచ్చాం. వసతి దీవెన కింద ప్రతి విద్యార్థికి రూ. 20 వేల చొప్పున అందించాం. పేద కుటుంబాలు అప్పుల పాలు కాకుండా చూశాం అని గుర్తుచేశారు. పేదలకు చదువు భారం కాకూడదు. కానీ ఈ ప్రభుత్వం అన్నింటినీ ధ్వంసం చేస్తోంది. పిల్లలు చదవకూడదనే ఉద్దేశంతో చంద్రబాబు పనిచేస్తున్నారు. రూ. 4,200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, రూ. 2,200 కోట్ల వసతి దీవెన పెండింగ్‌లో ఉంచారు. మా హయాంలో ప్రభుత్వ రంగంలోనే 6.3 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం. గ్రామ, వార్డు సచివాలయాల్లో 1.2 లక్షల మందికి ఉపాధి కల్పించాం, అని మాజీ సీఎం వైఎస్ జగన్ అన్నారు.

## సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన

దస్త్రాలు పూర్తి చేస్తే ప్రభావవంతంగా ఉంటుంది. డేటా లేక్‌లో అన్ని విభాగాల డేటా తెలుసుకోవచ్చు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా టెక్నాలజీని వినియోగించాలి. రూల్ ప్రకారం లేకపోవడం వల్ల 60-70 శాతం పనులు లిటిగేషన్లలోఉంటున్నాయి. ఏఐని వాడితే జీవోల ద్వారా లిటిగేషన్లు రాకుండా నివారించవచ్చన్నారు. శాఖలవారీగా లక్ష్యాలు, సాధించిన అభివృద్ధిపై దృష్టి పెట్టాలని మంత్రులు, ఉన్నాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. సచివాలయం లో డేటా-డ్రివెన్ గవర్నెన్స్ - పాలనలో టెక్నాలజీ - ఆర్టీజీఎస్‌తో సమన్వయంపై మంత్రులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాఖల వారీగా ఎవరు, ఎన్ని దస్త్రాలు ఎన్ని రోజుల్లో క్లియర్ చేస్తున్నారో తెలపాలన్నారు. ఇటీవల తుపానులో సాంకేతికతతో ప్రాణ, ఆస్తి నష్టం తగ్గించగలిగాం. డేటా ఆధారిత పాలన అత్యంత కీలకమైన అంశంగా మారింది. దీర్ఘ, మధ్య, స్వల్పకాలిక లక్ష్యాల మేరకు ప్రణాళికలు రూపొందించాలి. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలు రూపొందించాం. 2017 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాల మేరకు అందరూ పనిచేయాలి. టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ఎ÷-లాన్‌ను అమలు చేస్తాం. ప్రతి నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ పనిచేస్తుందని సీఎం చంద్రబాబు చెప్పారు. దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలని అన్నారు. అదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని.. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించామని వెల్లడించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే లక్ష్యం కావాలని సూచించారు. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్థంగా ఆ విభాగాన్ని వినియోగించుకుందామని అధికారులకు తెలిపారు. అంతా కలిసి కట్టుగా పనిచేసి ఇటీవల వచ్చిన తుఫానును టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలిగామని సీఎం అన్నారు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామన్నారు. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారిందని చెప్పుకొచ్చారు. క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించబోతున్నామని తెలిపారు. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా సమర్థంగా వనరుల్ని వినియోగించగలుగుతున్నామని అన్నారు. గత ప్రభుత్వ చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని సీఎం తెలిపారు. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరుతున్నామని అన్నారు. నెలవారీ, త్రైమాసిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలని సూచించారు. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రతీ నియోజకవర్గానికి ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ఎ÷-లాన్ అమలు చేస్తామన్నారు. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నామని.. దానికి అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి వెల్లడించారు.ప్రస్తుతం రియల్ టైమ్ గవర్నెన్స్ కాలం నడుస్తోందని.. సిటిజన్ డేటా అంతా క్రోడీకరించామని సీఎం తెలిపారు. అంగన్‌వాడీల స్థాయి నుంచే విద్యార్థుల డేటా అనుసంధానం కావాలని అధికారులకు సూచించారు. అవేర్ ద్వారా విస్తృతమైన డేటాను సమన్వయం చేసుకుని వేగంగా నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం ఒక్క చోటే క్రోడీకరించి నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఈ డేటా ద్వారా రియల్ టైమ్‌లోనే అనలటిక్స్ చేసి వాటి ద్వారా తక్షణ నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఉందని చెప్పుకొచ్చారు. ప్రిడిక్టివ్ అనలటిక్స్‌కు కూడా టెక్నాలజీ ద్వారా సాధ్యం అవుతోందన్నారు.

ప్రజల సంక్షేమం కోసం, పాలన కోసం భారీస్థాయిలో బ్జడెట్ వ్యయం చేస్తున్నామని.. నిధులు వ్యయం సమర్ధంగా జరగాలని సూచనలు చేశారు. ప్రస్తుతం ఇ-÷ల్స్ కూడా అందరికీ అందుబాటులో ఉన్నాయని.. ఎంత వేగంగా నిర్ణయం తీసుకుంటున్నారన్నదే ప్రశ్న అని అన్నారు. గతంలో ఒక్క చదువుకే కులం, స్థానికత, ఆదాయం ఇలా వేర్వేరు ధృవపత్రాలు 10 రోజులు ఆఫీసుల చుట్టూ తిరిగి తీసుకోవాల్సి వచ్చేదని గుర్తుచేశారు. ఈ పరిస్థితి అంతా మారిపోవాలని... కేంద్రం తీసుకొచ్చిన డీజీ లాకర్‌ను సమర్థంగా వినియోగించాలని ఆదేశించారు. అందరూ అన్ని శాఖలలోని సమాచారాన్ని తెలుసుకుని దానిని గుర్తించి పనిచేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. ఇటీవల జరిగిన బస్సు ప్రమాదాల వల్ల చాలా ప్రాణాలు పోయాయని అన్నారు. శ్రీకాకుళంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాటి ప్రమాదం జరిగిందని.. ఒక సంఘటన తర్వాత ఆయా తప్పులు దిద్దుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఎస్ఓపీ ఉన్నా దానిని ఎందుకు పాటించలేక పోతున్నాని ప్రశ్నించారు. పీపుల్స్ పాజిటివ్ పర్సెప్షన్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గత పాలకుల హయాంలో ఎక్సైజ్‌లో తీవ్రమైన అవకతవకలు జరిగాయని విమర్శించారు. వాటన్నింటినీ సరిచేస్తుంటే మళ్లీ ప్రభుత్వంపైనే బ్లేమ్ గేమ్ వేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నా యన్నారు. పారదర్శకత పాటించటంతో పాటు దానిని ప్రజలకు కూడా సరిగ్గా చెప్పుకోవాలని తెలిపారు. పోలీసు విభాగానికి సంబంధించిన వివరాలు కూడా డేటా లేక్‌కు అనుసంధానం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ సమీక్షలో మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీలు పాల్గొనగా... జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

వెలుతురు

## ఇరాన్ ఫిల్మ్ స్క్రీనింగ్ కార్యక్రమానికి హాజరుకావాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని ఆహ్వానించిన ఇరాన్ కాన్సులేట్ జనరల్



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 06:** ఈనెల 7,8,9 తేదీల్లో హైదరాబాద్ వేదికగా ఇరాన్ దేశానికి సంబంధించిన సినిమా ప్రదర్శన కార్యక్రమానికి రావాల్సిందిగా రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి నీ హైదరాబాద్ లోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ ప్రతినిధి మోహ్సెన్ మంత్రి అధికారిక నివాసంలో కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఇరానియన్ సినీ రంగానికి సంబంధించి పలు అంశాలతో పాటు,టెర్రరిజం పై రూపొందించిన "when the Moon was full" సినిమాపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. ప్రముఖ దర్శకులు,నటులు వస్తున్నారు సినిమాటోగ్రఫీ మంత్రిగా మీరు హాజరుకావాలని ఇరాన్ కాన్సులేట్ మోహ్సెన్ మంత్రిని ప్రత్యేకంగా ఆహ్వానించారు.

## తెలంగాణ వర్సిటీలో 45మంది ప్రొఫెసర్లకు షాక్

### ఆనాటి నియామకాలు చెల్లవంటూ హైకోర్టు తీర్పు

**హైదరాబాద్,నవంబర్6( వెలుతురు):** తెలంగాణ యూనివర్సిటీలో 2012 నాటి నియామకాలు చెల్లవని హైకోర్టు తన తుది తీర్పులో స్పష్టం చేసింది. 2012లో జారీ చేసిన నోటిఫికేషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ జరిపి.. ఈ తీర్పును వెలువరించింది. ఈ తాజా తీర్పు కారణంగా 45 మంది ప్రొఫెసర్లు.. తమ ఉద్యోగాలను కోల్పోయినట్లు అవుతుంది. అయితే కొత్త నోటిఫికేషన్లు జారీ చేసుకో వచ్చంటూ తెలంగాణ యూనివర్సిటీకి ఈ సందర్భంగా హైకోర్టు స్పష్టం చేసింది. 2012లో 91 పోస్టులకు తెలంగాణ యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. 2012లో విడుదలైన సదరు నోటిఫికేషన్‌లో చేర్చాల్సిన పోస్టులు చేర్చక పోవడం.. అలాగే చేర్చకూడని పోస్టులు చేర్చారంటూ పలువురు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. నేపథ్యంలో దాఖలపై పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు సుదీర్ఘ విచారణ చేపట్టింది. గురువారం తన తుది తీర్పును హైకోర్టు వెలువరించింది. మరోవైపు.. స్జబెక్టుల రోస్టర్ పాయింట్లు మారిపోయాయని ఈ సందర్భంగా హైకోర్టు దృష్టికి పిటిషనర్లు తీసుకు వెళ్లారు.

# జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే...

**- ఆందోళన బాట తప్పదు**

**- టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సమావేశం స్పష్టం**






**శంకర్ పల్లి వెలుతురు నవంబర్ 06:** గత ప్రభుత్వం మాదిరిగానే, ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన బాట తప్పదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) స్పష్టం చేసింది. గురువారం నాడు శంకర్ పల్లి మండలంలోని పొద్దటూరులో ప్రగతి రిసార్ట్స్ లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో, జర్నలిస్టుల ప్రధాన సమస్యలు, వాటి పరిష్కారంలో ప్రభుత్వం నుండి జరుగుతున్న జాప్యంపై కార్యవర్గం సుదీర్ఘంగా చర్చించింది. ప్రస్తుత ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి దాదాపు రెండేళ్లు కావస్తున్నా, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించక పోవడం విచారకరమని సమావేశం అభిప్రాయపడింది. గత ప్రభుత్వం ఇలాంటి వైఖరినే అనుసరిస్తే గల్లీ నుండి ఢిల్లీ దాక తమ సంఘం లెక్కలేనన్ని ఉద్యమాలు చేపట్టిన విషయాన్ని సమావేశం గుర్తుచేసింది. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇంటి స్థలాలు, ఆరోగ్య పథకం, అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను వీలైనంత తొందరలో పరిష్కరించాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ అంశంపై ఐజేయు జాతీయ అధ్యక్షులు, మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఇప్పటికే ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్చించినట్లు ఆయన స్పష్టం చేసారు. ఫిబ్రవరి మాసం మొదటి వారంలో విజయవాడలో జరగనున్న ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) జాతీయ ప్లీనరీని విజయవంతం చేసేందుకు సన్నాహాలు ప్రారంభమైనట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అయితే ఈ ప్లీనరీ సందర్భంలో జనవరి మాసంలో రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ కేంద్రాల్లో సదస్సులు నిర్వహించేందుకు సమావేశం నిర్ణయించింది. మహాసభలు పెండింగులో ఉన్న జిల్లాల్లో జనవరి మొదటి వారంలోపు వాటిని పూర్తి చేయాలని సమావేశం నిర్ణయించింది. యూనియన్ నియమించిన ఆయా సబ్ కమిటీల సమావేశాలను త్వరలో నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఇటీవల జరిగిన హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నికల్లో ఫ్రెండ్స్ ప్యానెల్ కు మద్దతు పలికి, ప్యానెల్ గెలుపు కోసం శ్రమించిన రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీతో పాటు ఇతర నాయకులను కార్యవర్గం అభినందించింది. అలాగే ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సమావేశం శుభాకాంక్షలు తెలిపింది. గత కార్యవర్గ సమావేశం తర్వాత యూనియన్ చేపట్టిన వివిధ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ నివేదిక సమర్పించారు. ఇటీవలి కాలంలో రాష్ట్రంలో అకాల మరణం చెందిన 16మంది జర్నలిస్టులకు సమావేశం నివాళి అర్పిస్తూ, సంతాప సూచికగా మౌనం పాటించింది. రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశానికి ఆథిత్యం ఇచ్చిన రంగారెడ్డి జిల్లా శాఖను సమావేశం కృతజ్ఞతలు తెలిపింది. ఈ సమావేశంలో ఐజేయు జాతీయ మాజీ అధ్యక్షులు, స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, ఎం.ఏ. మాజీద్, జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరి సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. సంపత్ కుమార్, గాడిపల్లి మధు గౌడ్, కార్యదర్శులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జి. మధు గౌడ్, కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ లతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 30 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# టోపీ పెట్టుకునే రోజు వస్తే తల నరుక్కుంటా



**నేను హిందువును టోపీ పెట్టి, దొంగ నమాజ్ చేసి ఇతర మతాలను కించపర్చను**

**మాగంటి గోపీనాథ్ చావుకు కేటీఆరే కారణం**

**గోపీనాథ్ తల్లి చెప్పిన మాట ఇది**

**రేవంత్ కు దమ్ముంటే గోపీనాథ్ చావుపై సమగ్ర విచారణ జరిపించాలి**

**కేటీఆర్ కు వావి వరసల్లేవు చిన్నా పెద్దా ముసలి ముతక అనే తేడా లేనే లేదు**

**సీఎం పదవి కోసం ఏమైనా చేసే రకం**

**కవిత మీ తండ్రి వద్దకు పోయి అప్పుడప్పుడు బాగోగులు చూసుకో**

**రాష్ట్రంలో ఏనుగులు తినేటోడు పోయి పీనుగలు పీక్క తినేటోడు వచ్చిండు**

**ఎంఐఎం నాయకులు చైన్ స్నాచర్స్ వాళ్లతో జాగ్రత్త**

**పొరపాటున కాంగ్రెసోళ్లు గెలిస్తే ఆడవాళ్ల మెడలో ఉన్న మంగళ సూత్రం కూడా గుంజుకుపోతారు జాగ్రత్త**

**కాళేశ్వరంలో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగితే రూ.9 వేల కోట్లపైనే సీబీఐ విచారణ ఎందుకు కోరినట్లు?**

**రూ.లక్ష కోట్ల అవినీతిపై సీబీఐ విచారణ కోరే దమ్ముందా?**

**లక్ష ఓట్ల కోసం ఒవైసీ సంకుతున్న కాంగ్రెస్**

**రావు వచ్చినా, రెడ్డి వచ్చినా మేం చెప్పినట్లు వినాల్సిందేనని ఒవైసీ చెప్పినా పౌరుషం లేని దద్దమ్మలు కాంగ్రెసోళ్లు**

**టోపీ పెట్టుకున్న రేవంత్ రెడ్డి ని చూస్తే సినిమా యాక్టర్ వేణుమాధవ్ గుర్తుకొచ్చిండు**

**అజహరుద్దీన్ చేత వక్రతుండ అని గణేష్ మంత్రం చదవించే దమ్ముందా?**

**ఒవైసీ సోదురులను భాగ్యలక్ష్మీ టెంపుల్ కు తీసుకుపోయి బొట్టు పెట్టించి అమ్మవారి పాట పాడించే దమ్ముందా?**

**జూబ్లిహిల్స్ హిందువులారా 70 శాతం ఓట్ల సత్తా ఏందో చూపించండి**

**కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 06:** "ఓట్ల కాంగ్రెసోళ్లు తురకోళ్ల లెక్క టోపీ పెట్టుకుని, నమాజ్ చేస్తూ డ్రామాలాడుతున్నరు. మళ్లా చెబుతున్నా.. నేను అట్లాంటి పని చేయను. ఎందుకంటే నేను హిందువును. ఇతర మతాలను గౌరవిస్తా తప్ప కించపర్చను. ఒకవేళ టోపీ పెట్టుకునే పరిస్థితే వస్తే నా తల నరుక్కుంటా. టోపీ మాత్రం పెట్టను" కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బోరబండలో నిర్వహించిన సభలో కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై సంజయ్ మాటల తూటాలు పేల్చారు. "కాంగ్రెసోళ్లను చూస్తుంటే అనుమానమొస్తుంది. వీళ్ల డీఎన్ఏను చెక్ చేయాల్సిందే..."అంటూ తనదైన శైలిలో సెటైర్లు వేశారు. దివంగత బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం వెనుక మాజీ మంత్రి కేటీఆర్ హస్తం ఉందంటూ సంచలన ఆరోపణలు చేశారు. "ఇది నా




మాట కాదు. గోపీనాథ్ తల్లి చెప్పిన మాటనే చెబుతున్నా. సీఎం రేవంత్ రెడ్డికి ఏ మాత్రం పౌరుషమున్నా గోపీనాథ్ మరణంపై సమగ్ర దర్యాప్తు చేయించాలి. కేటీఆర్ ను బొక్కలో వేసి థర్డ్ డిగ్రీ విచారణ చేయాలి. అప్పుడే వాస్తవాలు బయటపడతాయి" అని వ్యాఖ్యానించారు. వేలాది మంది హాజరైన ఈ సభలో బండి సంజయ్ ఇంకా ఏమన్నారంటే.

మేం మీటింగ్ పెట్టుకోండి. ఎవరికెందుకు నొప్పి? అనుమతి ఇచ్చి రద్దు చేస్తారా. మీ పర్మిషన్ సంకలో పెట్టుకోండి. పాతబస్తీలోనే సభ పెట్టి సత్తా చూపినం. ఈ బోరబండ మాది. బరాబర్ సభ పెడతం. కాషాయ జెండాను రెపరెపలాడిస్తాం. కాంగ్రెసోళ్లు తురకోళ్ల లెక్క టోపీ పెట్టుకున్నరు. నమాజ్ పేరుతో డ్రామాలాడుతున్నరు. నేను అట్లాంటి పని చేయను. ఎందుకంటే నేను హిందువును. ఇతర మతాలను గౌరవిస్తా తప్ప కించపర్చను. టోపీ పెట్టుకునే పరిస్థితే వస్తే తల నరుక్కుంటా. కాంగ్రెసోళ్లు అనుమానమొస్తుంది. వీళ్ల డీఎన్ఏను చెక్ చేయాల్సిందే.

బండి సంజయ్ ను ఆపడం మీ తరం కాదు ఇది మీ అయ్య జాగీరా? కేసీఆర్ గడీలు బద్దలు కొట్టి ఫాంహౌజ్ కొట్టింది మేం.

కేసీఆర్ పెద్ద మూరు?డు.. ఆయన కొడుకు ఇంకా మూరు?డు. ఈమధ్య జనతా గ్యారేజ్ డైలాగ్ కొడుతున్నడు. మూడేళ్ల తరువాత వాళ్ల అయ్య బయటకు వస్తడట. సీఎం అయితడు. జనం చస్తుంటే రాడు రైతులు అల్లాడుతుంటే రాడు. యాక్సిడెంట్స్ అయి జనం పోతుంటే రాడు ఇగ సీఎం ఎక్కడైతడు? అసలు కేటీఆర్ కు తండ్రి సీఎం కావాలనే ఆశ లేనేలేదు తండ్రిని పక్కకు తోసి ఎప్పుడెప్పుడు సీఎం కావాలని చూస్తున్నడు కేటీఆర్ కు వావి వరసల్లేవు. చిన్నా పెద్దా ముసలి ముతక అనే తేడా లేనే లేదు. హింస పెట్టిండు.. కల్వకుంట్ల కవిత.... అంతో ఇంతో తల్లిదండ్రులను అంతో ఇంతో మంచిగ చూసుకునేది ఆడపిల్లలే



మీ అన్న, మీ బావ, మీ బాబాయి కొడుకుతో జాగ్రత్త.... అప్పుడప్పుడు కేసీఆర్ దగ్గరకు వెళ్లి బాగోగులు చూసుకో

ప్రజలు అల్లాడుతుంటే ఓదార్చింది మేం రైతుల బాధను పంచుకుంది మేం.. ఈ రెండేళ్లలో కేసీఆర్, ఆయన కొడుకు ఎన్నడైనా వచ్చాడా? అందుకే జూబ్లిహిల్స్ ఎన్నికల్లో ప్రజలిచ్చే తీర్పు కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు కనువిప్పు కావాలి. మాగంటి గోపీనాథ్ చావుకు కారణం కేటీఆరేనని ఆమె తల్లే చెబుతోంది. అందుకే నేను డిమాండ్ చేస్తున్నా. గోపీనాత్ మరణంపై విచారణ జరపాలి. రేవంత్ రెడ్డి... నీకు రోషం, పౌరుషం ఉంటే విచారణ జరపాలి. ట్విట్టర్ టిల్లును లోపలేసి థర్డ్ డిగ్రీ చేసి విచారణ జరపాల్సిందే.

బోరబండలో కాంగ్రెస్ రెండేళ్లలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు చేశారా? రోడ్డు విస్తరణ చేయాలని ఇండ్లు కూల్చిన కాంగ్రెసోళ్లు... అక్కడ ఎంఐఎం షాపులు మాత్రం కూలగొట్టడం లేదు. విస్తరణ జరపడం లేదు. బీజేపీ అధికారంలోకి వస్తే బుల్డోజర్లు పెట్టి వాటిని కూల్చివేయిస్తా. ప్రజలంతా సమస్యలపై మాట్లాడాలని చెబుతుంటే.. బీఆర్ఎసోళ్లు మాత్రం ఖబరస్తాన్ కడతామని మాట్లాడుతున్నరంటే ఏమనాలి? కాళేశ్వరం పేరుతో రూ.లక్ష కోట్లు దోచుకున్నరు. ఫార్ములా ఈ రేసు పేరుతో దండుకున్నరు. వాళ్లను ఓడిస్తే పరిస్థితి మారిందా? ఏనుగులు తినేటోడు పోయి పీనుగలు పీక్క తినేటోడు వచ్చిండు

ప్రజలారా ఎంఐఎం నాయకులు చైన్ స్నాచర్స్ వాళ్లతో జాగ్రత్త. వాళ్లతో జత కొడుతున్న కాంగ్రెసోళ్లు గెలిస్తే ఆడవాళ్ల మెడలో ఉన్న మంగళ సూత్రం కూడా గుంజుకుపోతారు జాగ్రత్త. 6 గ్యారంటీలను అమలు చేస్తామని మాట ఇచ్చిన తప్పిన సీఎం రేవంత్ రెడ్డి. బీఆర్ఎస్ లక్ష కోట్ల అవినీతిపై సీబీఐ విచారణ జరిపిస్తానన్న రేవంత్ రెడ్డి .... రూ.9 వేల కోట్ల అవినీతిపైనే విచారణ జరపాలని సీబీఐకి లేఖ రాసిండు. ఎవరిని కాపాడేందుకు లక్ష కోట్ల అవినీతిపై విచారణ అడగడం లేదు?

కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే. దేశంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు కలిసి దోచుకున్న పార్టీలు ఏవైనా ఉన్నాయంటే అవి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలే. హైదరాబాద్ లో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతోందంటే అది మోదీ ప్రభుత్వం ఇస్తున్న నిధులేజ నేను సవాల్ చేస్తున్నా... హైదరాబాద్ అభివృద్ధిపై లెక్కా పత్రంతో చర్చించేందుకు మేం సిద్ధం. మేం అభివృద్ధి గురించి మాట్లాడుతుంటే వాళ్లు మతం గురించి మాట్లాడుతున్నరు. వాళ్లవి లక్ష ఓట్లు మాత్రమే... మరి మన ఓట్లు 3 లక్షలు ఓట్లు. కానీ వాళ్ల ఓట్ల కోసం ఒవైసీ సంకనాకుతున్నరు. రావు వచ్చినా, రెడ్డి వచ్చినా మేం చెప్పినట్లు వినాల్సిందేనని ఒవైసీ చెప్పినా పౌరుషం లేని దద్దమ్మలు కాంగ్రెసోళ్లు

ఒక వర్గం ఓట్ల కోసం టోపీ పెట్టుకున్న రేవంత్ రెడ్డి ని చూస్తే సినిమా యాక్టర్ వేణుమాధవ్ గుర్తుకొచ్చిండు. రేవంత్ టోపి పెట్టుకుంటే పక్కనే ఉన్న అజహరుద్దీన్ కూడా ఓట్ల బిచ్చగాళ్ల లెక్క చూసి నవ్వుతున్నడు. అజహరుద్దీన్ చేత వక్రతుండ అని గణేష్ మంత్రం చదవించే దమ్ముందా? నీకు దమ్ముంటే...ఒవైసీ సోదురులను భాగ్యలక్ష్మీ టెంపుల్ కు తీసుకుపోయి బొట్టు పెట్టించి అమ్మవారి పాట పాడించే దమ్ముందా? జూబ్లిహిల్స్ ఓటర్లరా... 30 శాతం ఓట్ల కోసం 70 శాతం ఓట్లను పక్కనపెట్టిన కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు బుద్ధి చెప్పండి.

హిందువులారా... మీరంతా ఓటు బ్యాంకుగా మారి మీ సత్తా చాటండి. ముస్లింల ఇండ్లకు పోయి మిక్సర్, గ్రైండర్, కుట్టు మిషన్లు ఇస్తూ దండం పెడుతున్నరు. హిందువులను మాత్రం పట్టించుకోవడం లేదు. రేవంత్ రెడ్డి 40 వేల బురఖాలను తెప్పించాడట. బురఖాలు వేయించి దొంగ ఓట్లు వేయించుకుని గెలవాలని చూస్తున్నడు. ఎన్నికల కమిషన్ ను కోరుతున్నా.... మీరు దొంగ ఓట్లపై నజర్ పెట్టండి. రాముడి వారుసులైన బీజేపీకి ఓటేయాలని జూబ్లిహిల్స్ ఓటర్లను కోరుతున్నా. 3 లక్షల మంది హిందూ ఓటర్లంతా ఒక్కటైతే ఎట్లా ఉంటదో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు రుచి చూపించండి



కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను చూస్తుంటే నా రక్తం మరుగుతోంది. చార్మినార్ పై కాషాయ జెండా ఎగరేసేదాకా పోరాడతా. పొరపాటున కాంగ్రెస్, బీఆర్ఎస్ గెలిస్తే హిందువుల బతుకులు బర్బాద్ కాక తప్పదు. నిజామాబాద్ లో కానిస్టేబుల్ ను చంపిన రియాజ్. డీసీపీ చైతన్యపై దాడి చేసింది అన్సారీ. గోరక్షకుడు సోనూసింగ్ పై కాల్పులు జరిపింది ఇబ్రహీం. వీళ్లంతా ఎవరో మీకు తెలుసు. ఇప్పుడే ఇట్లుంటే... పొరపాటున మళ్లీ కాంగ్రెస్ గెలిస్తే హిందువుల పరిస్థితి ఎట్లుంటదో ఆలోచించండి. కాంగ్రెస్ గెలిస్తే మీ బతుకులు పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లే

నవీన్ ఖాన్, సునీతా మేరీని గెలిపిస్తే మీ బస్తీలు ఖబరస్తాన్లు అవుతాయ్. బక్రీద్ వస్తే మీ గల్లీలన్నీ రక్తపుటేరులైతయ్. భారత్ ను ఇస్లాం దేశంగా మార్చాలని ఒవైసీ కుట్ర చేస్తుంటే... దేశాన్ని అగ్రరాజ్యంగా మార్చి వికసిత్ భారత్ గా మార్చాలని మోదీ కష్టపడుతున్నడు. హిందూ రాజ్యం కావాలా? రామ రాజ్యం కావాలా? ఆలోచించడి

జూబ్లిహిల్స్ లో నిన్న దాకా ఓకే (ఒవైసీ, కేసీఆర్) ట్యాక్స్ ఉండేది. ఇప్పుడు ఒరే (ఒవైసీ, రేవంత్) ట్యాక్స్ నడుస్తోంది. ఇక్కడ బడ్డీ కొట్లు, తోపుడు బండ్లు నడపాలన్నా ఒరే ట్యాక్స్ కట్టాల్సిందేనట. అందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్ లను బొంద పెట్టండి. బీజేపీని గెలిపించండి. సర్వేల పేరుతో జరిగే తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు...రేపు బంజారాహిల్స్ పెద్దమ్మ గుడిని దర్శించుకుంటా. మీరంతా అక్కడికి రావాలని కోరుతున్న. హిందువులారా. టైంపాస్ పాలిటిక్స్ వద్దు. మీ దమ్ము చూపించండి. ఓటుకు రూ.10వేలు, రూ.20 వేలు ఇచ్చేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రలోభాలు పెడతాయి. డబ్బులు తీసుకోండి. ఆ పార్టీల చెంప చెళ్లుమన్పించండి. రేపు మీనాక్షి నగర్(రహమత్ నగర్) వస్తున్నా. ఈ మత్తు ఆ మత్తు రహమత్తు నగర్ కాదు ఇకపై అది మీనాక్షి నగర్.



# సంపాదకీయం.. అమెరికాలో ట్రంప్ వ్యతిరేక పవనాలు !



ట్రంప్ అధ్యక్షుడు అయ్యాక ఏడాదిలోనే వపరీతమైన వ్యతిరేకతను మూటగట్టుకున్నారు. తమ దేశంలోనే గాకుండా ప్రపంచం యావత్తు ఇప్పుడు ట్రంప్ తీరుపై మండిపడుతోంది. పెద్దన్న పాత్రలో ప్రపంచానికి మేలు చేయడం, దేశీయంగా ఆదరణ పొందడంలో ట్రంప్ విఫలమ్యారు. అంతేకాదు ప్రతి ఒక్కరూ ట్రంప్ దిగిపోవాలనే కోరుకుంటున్నారు. ముఖ్యంగా స్థానికంగా అమెరికా ప్రజలు కూడా ట్రంప్ తీరుపై ఆగ్రహంతో రగిలిపోతున్నారు. అందుకు తాజాగా జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనం. ప్రపంచాన్ని పలు రకాలుగా బెదిరిస్తూ, వీరంగాలు వేస్తున్న డోనాల్డ్ ట్రంప్‌కు జోహ్రాన్ మమ్దానీ విజయం నైతికంగా పెద్ద ఎదురుదెబ్బ. అంతేగాకుండా రాజకీయంగా ఘాటైన హెచ్చరికగా కూడా చూడాలి. జాత్యహంకార హుంకరింపులను, వర్ణ వివక్షలను అధిగమించి ఆసియా, ఆఫ్రికా సంతతికి చెందిన అమెరికా పౌరులు ప్రతిష్ఠాత్మక స్థానిక ఎన్నికల్లో ఓటర్ల హృదయాలను చూరగొనడం అపూర్వమే గాకుండా, అద్వితీయంగానూ గుర్తించాలి. న్యూయార్క్, వర్జీనియా, న్యూజెర్సీల్లో డెమాక్రట్లు గెలవడం ట్రంప్ చాపకింద నీరు చేరించదనే చెప్పలి. వివిధ కీలక పదవులను గెలుచుకొని వీరుచరిత్రను సృష్టించడం కన్నా ట్రంప్‌కు సవాల్ విసిరారని చెప్పాలి. న్యూయార్క్ మహానగర మేయర్ పదవికి హోరాహోరీగా జరిగిన పోరులో జోహ్రాన్ మమ్దానీ అద్వితీయ విజయం సాధించారు. వర్జీనియా లెప్టినెంట్ గవర్నర్ పదవికి గజాలా హాష్మీ ఎన్నికయ్యారు. సిన్ సినాటీ మేయర్ పదవికి ఆఫ్తాబ్ పురేవాల్ రెండోసారి ఎన్నికై రికార్డు సాధించారు. అందులోనూ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సవతి తమ్ముడు కోరీ బౌమాన్‌ను ఆయన చిత్తుగా ఓడించడం మరో విశేషం. వీరందరూ డెమొక్రాట్ అభ్యర్థులు కావడం ఇంకో విశేషం. అమెరికా స్థానిక ఎన్నికల్లో డెమాక్రట్ల విజయం ట్రంప్ పాలనాతీరుపై ప్రజల్లో పెల్లుబుకుతున్న ఆగ్రహానికి నిదర్శనగంఅ చూడాలి. ఈ విజయ పరంపరలో న్యూయార్క్ ప్రత్యేకంగా నిలిచింది. ప్రపంచ మహా నగరాల్లో అగ్రస్థానంలో నిలిచే న్యూయార్క్ మేయర్ పదవిని పిన్నవయస్కుడైన ముమ్దానీ చేజిక్కించుకోవడం ఓ చరిత్ర అయితే..అతను ట్రంప్‌కు సవాల్ విసరడం మరో చరిత్రగా గుర్తించాలి. దేశాధ్యక్షుడయిన ట్రంప్ వ్యతిరేక ప్రచారం చేసినా అతడు ధిక్కరించి నిలిచాడు. మాజీ గవర్నర్ ఆండ్రూ కూమో, రిపబ్లికన్ కర్టిస్ స్లీవాలను మట్టి కరిపించారు. బహుళజాతులతో కూడిన సుమారు 90 లక్షల జనాభా, 254 బిలియన్ డాలర్ల భారీ బడ్జెట్‌తో కూడిన న్యూయార్క్ నగర మేయర్ పదవి అమెరికా రాజకీయాల్లో కీలక స్థానం ఆక్రమిస్తుంది. ఆ నగర మేయర్లు దేశ రాజకీయాలను ప్రభావితం చేసే స్థాయిలో ఉంటారు. అలాంటి కీలక పదవిని దక్కించుకునేందుకు మమ్దానీ విలక్షణ పోరాటాన్ని వీరోచితంగా నడిపారు. డెమొక్రాటిక్ సోషలిజం తన సిద్దాతం అని బాహాటంగా చాటుకున్న మమ్దానీ దేశానికి కుబేరులు అవసరం లేదని ఢంకా బజాయించి మరీ చెప్పడం విశేషం. దాంతో సంపన్నులు వందల వేల కోట్ల డబ్బు గుమ్మరించి అతడిని ఓడించాలని చూశారు. కొందరు కార్పొరేట్లు నామమాత్రంగా మద్దతు తెలిపినా ఎన్నికల నిధులు మాత్రం విదల్చకపోవడం గమనార్హం. పేదల కొద్దిపాటి చందాలతో పోటీచేసి పెద్దలకు చుక్కలు చూపించారు మమ్దానీ. మేక్ అమెరికా గ్రేట్ అగైన్ వంటి జాతీయవాద నినాదాలతో రెండోసారి అధ్యక్ష పదవి చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ న్యూయార్క్‌లో మమ్దానీని ఓడించేందుకు గట్టిగా కృషిచేశారు. వివక్షాపూరిత ప్రచారాన్ని మమ్దానీ ప్రజా సంక్షేమ నినాదాలతో ఢీకొట్టారు. అమెరికా గొప్పదేశం కావాలంటే సామాన్యుల సమస్యలు నెరవేరడం తక్షణ అవసరమని సంక్షేమ హామీలతో సవాల్ విసిరారు. అణ్వస్త్రాల కన్నా ప్రజలకు అన్నవస్త్రాలు ముఖ్యమని చాటిచెప్పారు. కూడూ, గూడూ, గుడ్డా కావాలని దేశ నాయకత్వానికి గడ్డిపెట్టారు. శుష్క జాతీయవాద నినాదాలను ప్రజావాణితో ఎదుర్కొన్నారు. సంపన్న అమెరికాకు మరోసారి పేదల బాగోగులను గుర్తుచేసి గుణపాఠం చెప్పారు. ట్రంప్ విధానాలకు ఈ విజయ పరంపర చెంపపెట్టు లాంటిది. రిపబ్లికన్ ఉడుం పట్టులో బిగుసుకుపోయిన అమెరికాలో మారుతున్న ఆలోచనా ధోరణికి ఈ విజయాలు అద్దం పట్టాయి. ముఖ్యంగా అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న వలస వ్యతిరేక విధానాలపై నిరసనగా కూడా ఈ విజయాలను చూడాల్సి ఉంటుంది. ట్రంప్ రెండోసారి అధజకారం చేపట్టాక జరిగిన ఈ అతిపెద్ద ఎన్నికల ఫలితాలు డెమెక్రాట్లకు మంచి ఉత్సాహాన్ని ఇచ్చాయి. న్యూయార్క్‌ను మమ్దానీ గెలుచుకోవడంతో పాటు, న్యూజెర్సీ, వర్జీనియా గవర్నర్లుగా డెమోక్రటిక్ పార్టీకి చెందినవారే గెలవడం విశేషం. ట్రంప్ పార్టీ, ఆయన బృందం, మతవాదులూ మితవాదులు కలసికట్టుగా ముస్లిం వ్యతిరేకతను ఎంతగా రేపినప్పటికీ మమ్దానీ, హాష్మీల విజయం ఆపలేకపోయారు. డెమొక్రాటిక్ పార్టీ తరఫున నగర మేయర్ అభ్యర్థిత్వానికి పోటీపడిన పదకొండుమందిని వెనక్కునెట్టి మమ్దానీ ఎన్నికకావడం మిగతా ప్రపంచాన్ని ఆకర్షించింది, ట్రంప్‌ను భయపెట్టింది. అతని విజయం ఖాయమని అర్థం అవుతున్నకొద్దీ ట్రంప్ దాడిహెచ్చింది, దూకుడు పెరిగింది. ఓటర్లకు మమ్దానీ మత, సైద్ధాంతిక మూలాలను ట్రంప్ పదేపదే గుర్తుచేస్తూ, ఈ కమ్యూనిస్టు ఏలుబడిలో నగరం నాశనమైపోతుందని హెచ్చరించారు. వెయ్యేళ్ళ విఫలకమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరణలోకితెచ్చి ఆర్థికంగా, సామాజికంగా నగరాన్ని భ్రష్టు పట్టిస్తాదన్నారు. మమ్దానీని ఎన్నుకుంటే నిధులివ్వకుండా నగరాన్ని నిలువునా మాడ్చేస్తానని కూడా పౌరులను ట్రంప్ బెదిరించారు. మమ్దానీ కనుక గెలిస్తే తమ పెట్టుబడిదారీ సమాజం మీద ఆ ప్రభావం అధికంగా ఉంటుందని ట్రంప్ భయం. పునాదిలోనే దానిని చిదిమేయడానికి తన పార్టీని ఈ ఎన్నికల్లో పోటీచేయనివ్వకుండా, డెమోక్రాటిక్ పార్టీ తిరుగుబాటు అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆండ్రూ కుమోకు మద్దతు ప్రకటించారు. డెమోక్రాటిక్ పార్టీ భవిష్యత్తును నిర్ణయించేది దాని నాయకత్వం కాదు, కార్మికవర్గమేనని బెర్నీశాండర్స్ మరోమారు గుర్తుచేస్తున్నారు. తన విజయాన్ని కారు చీకటిలో కాంతిరేఖగా మమ్దానీ అభివర్ణించడం సముచితం. రెండుపార్టీల మధ్యా పెద్ద తేడాలేకుండా ఘనీభవించిపోయిన అమెరికాలో సామాన్యుల సంక్షేమానికీ, శ్రేయస్సుకూ హామీపడుతున్న ఎజెండాతో కొత్త రాజకీయానికి మమ్దానీ తెరదీశారని చెప్పవచ్చు. వలసదారులను తరిమేస్తున్న రాజ్యంలో ఓ వలసదారుల సంతానం విజయం సాధించి ట్రంప్‌కు సవాల్ విసరడం సామాన్య విషయం కాదు.

# స్వాతంత్ర్యం వచ్చినా శ్రామికుని స్వేచ్ఛ రాలేదా?

*వలస పాలన కాలంలో భారత కార్మిక వర్గం అనుభవించిన అతి దారుణమైన అన్యాయాలు, తగ్గిపోని సమస్యలు, సర్వసామాన్య జీవన పరిస్థితుల్లో పనిచేసిన కార్మికుల నిరసన, ఆ సమయపు ఉద్యమాలు ఎలా ఏర్పడ్డాయో విశదీకరించడం ద్వారా ఈ వ్యాసాన్ని ఆరంభిస్తాను. బ్రిటిష్ యాజమాన్యాల క్రింద పేదలు, పనివారులు, మజూరులు ఎంతో వేధింపులకు గురయ్యారు. ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు, కనుమరుగైన కనీస వేతనాలు, దురదృష్టకరమైన పని గంటలు, అసంగతమైన పనిముట్లు, ప్రమాదకరమైన పని బొమ్మలతో కూడిన వాతావరణం ఇవన్నీ కార్మికులను వ్యక్తిగతంగా మరియు సామూహికంగా ప్రేరేపించి పోరాటానికి దారితీసిన అంశాలు. ఆ పోరాటం ఒక జనజీవనానికి సంబంధించినది మాత్రమే కాదుబీ అది మౌలిక హక్కుల, గౌరవంతో జీవించాల్సిన హక్కుల కోసం జరిగిన పోరాటమో కూడా అవుతుంది. కార్మికుల దీర్ఘకాలపు పోరుతో కొద్దిగా తీరుగా, పని సంఖ్య, వేతన పరిరక్షణ, సంఘాలు ఏర్పాటు చేసుకునే స్వేచ్ఛ వంటి హక్కులు ప్రక్రియలో చోటు చేసుకున్నాయి. స్వతంత్ర భారత్ స్థాపన తరువాత కూడా కార్మిక హక్కుల పరిరక్షణకు రాజ్యాంగం పునాది వేసినప్పటి నుంచి, రాజ్యాంగంలోని మౌలిక హక్కులు మరియు శ్రమ ఉపన్యాసానికి చెందిన చట్టాలు సమగ్రంగా కార్మికులను రక్షిస్తూ ఉండేవి. అయితే కాలక్రమేణా ఆ రక్షణా గొడుగు బేజారవుతున్నట్లు అనిపించడం గ్లోబల్ మరియు దేశీయ రాజకీయ ఆర్థిక అబివృద్ధుల దిట్టత కారణంగానే ఆవశ్యకతకోసం సాపేక్ష పునర్విచారణకు గురైంది.*



మన్నారం నాగరాజు

సామాజిక రాజకీయ విశ్లేషకులు.

స్వాతంత్ర్యత తర్వాత దశాబ్దాల పాటు కార్మిక హక్కుల కోసం జరిగిన ఉద్యమాలు, సామాజిక ఆశయాలు, శ్రామిక చట్టాల రూపకల్పన ఇవన్నీ ఒక సమాజాన్ని సమతౌల్యంగా నడిపించేవి. కానీ గ్లోబలైజేషన్, లైబరలైజేషన్, ప్రైవేటైజేషన్ వంటి ఆర్థిక విధానాలు దేశ వ్యాప్తంగా ఐకమత్యంతో అమలవ్వగా, పెట్టుబడిదారుల ప్రయోజనాల పరిరక్షణ అనే పేరుతో కొంతమేర కార్మికుల హక్కులపై సముచితమైన పునర్విలేకన జరుగుతూ కనిపిస్తోంది. 2014 తరువాత కేంద్రంలో మారిన పాలన విధానాలు, మార్కెట్-ఫ్రెండ్లీ విధానాలపై మరింత శ్రద్ధ పెట్టడం ద్వారా కార్పొరేట్ రంగానికి అనుకూలమైన పరిపాలనా నిర్ణయాలు తీసుకోవడంలో వేగం పెరగడం వాస్తవం. అయితే ఈ మార్పులు ఏదైనా ప్రజాబలాన్ని కత్తిరించకూడదుబీ పని చేసే వారిని జీవనాధార పరిస్థితుల నుంచి విసర్జించడం సమాజానికి దీర్ఘకాలికంగా హానికరమే అవుతుంది.

ఇప్పుడు మనం ప్రత్యక్షంగా, స్పష్టంగా చూస్తే, ఇటీవల తీసుకువచ్చిన లేబర్ కోడ్లు, కార్మిక చట్టాల సమ్మేళనం అన్నీ ఒకే స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. 29 పాత కార్మిక చట్టాలను ఒకే సారి సమీకరించి నాలుగు కొత్త కోడ్లుగా మార్చడం వలన కార్మికుల పై గతంలో ఉన్న పరిరక్షణా పటిష్టతలు తొలగబడ్డాయని అనేక కార్మిక నాయకులు, నిపుణులు, శ్రామిక చట్టాల శాస్త్రజ్ఞులు తెలిపారు. కోడ్లలోని ప్రయోజనాలు, నియంత్రణల పరిమితులు, సంఘాల స్ట్రేషన్ ప్రక్రియలు - ఇవి పెట్టుబడిదారులకు సరళంగా పన svolగా మారేలా అమలు చేయబడ్డాయని వారిది అభిప్రాయం. ముఖ్యంగా కనీస వేతనం, పని గంటల నియంత్రణ, ఉద్యోగ భద్రత, సమ్మె హక్కు వంటి అంశాలు పునర్నిర్మాణానికి లోనయ్యాయి. కనీస వేతనం ఎలా నిర్ణయించబడాలి అన్నది ఆర్థిక వాస్తవాల మీద మాత్రమే ఆధారపడకుండానే, ప్రతి కార్మికుడి కుటుంబ జీవన వ్యయం, వ్యవసాయ పరిధులు, సామాజిక సేవల అవసరాలు వంటి మానవీయ అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. అదే సమయంలో పని గంటల విషయంలో 8 గంటల నిబంధనను పడిపోవు ఉన్నత స్థాయికి లీగల్ కనీసంగా గుర్తించడం అవసరంబీ పని గంటలు పెరిగితే సామాజిక ఆరోగ్యం, కుటుంబ జీవితం, మరియు సమూల జీవన నాణ్యత దెబ్బతింటుంది.

లేబర్ కోడ్ల ద్వారా వచ్చిన పాలనలోని మరొక పెద్ద సమస్య సంప్రదాయంగా ఉద్యోగ భద్రతను కలిగించే నిబంధనలను మ్యాచ్ చేయకుండా టెంపరరీ కాంట్రాక్ట్, ఫిక్స్ టర్మ్ చట్టాలు, అపరిమిత ఎన్టివార్య క్యాటగిరీలు మొదలయినవి మందలించడం. ఉద్యోగుల వెళ్లి రావడంలో నిర్దిష్టత లేకపోవడంతో వారు క్రెడిట్, హౌసింగ్, బేటర్ మెడికల్ సేవలకు అర్హత కోల్పోతున్నారు. ఫ్రీలాన్సింగ్ వంటి ఆధునిక రూపాల్లో కూడా శ్రామిక హక్కుల పరిరక్షణ పట్ల రాష్ట్రం ఆధ్వర్యం అవసరం. పెద్ద కంపెనీలు తమ ఆపరేషన్లను తక్కువ ఖర్చుతో కొనసాగించడానికి పనివారిని “కాంట్రాక్టర్” లేదా “సర్వీస్ ప్రొవైడర్”గా గుర్తించి, ప్రవేశన హక్కులంపైన నుంచి పిఎఫ్, ఇఎస్ఐ, గ్రాట్యుటీ వంటి మూల హక్కులను తప్పించుకునే ప్రయత్నం చేస్తుండటం సామాన్యమైన వాస్తవం. ఇది స్థిరంగా కొనసాగితే దేశంలో సామాజిక అసమానత మరింత పెరుగుతుంది. పెన్షన్ల వ్యవస్థలో జరిగిన మార్పులు కూడా దారుణశాలిలోంచి ఒకటి. పాత పద్ధతి అయిన Old Pension Scheme (OPS) ను 2004-2014 మధ్య కాలంలో రద్దు చేసి National Pension System (NPS) ప్రవేశపెట్టడం ఒక కీలక నిర్ణయం. దీనికి సంబంధించిన వాదనలు, సరైన ఆర్థిక కారణాలపై కేంద్ర ఆర్థిక విధాన నిర్వహణలు చూపించినప్పటికీ, పైగా ప్రస్తుతం వచ్చిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (%ఖూా%) వంటి కొత్త నియమావళులు ప్రభుత్వం తీసుకొచ్చినప్పుడు ఉద్యోగి జీవిత భద్రతపై దీని ప్రభావం బారమవుతుంది. పెన్షన్ లెక్కింపు లోకి పెట్టే కోతలు, జాయింట్ డిక్లరేషన్లను తిరస్కరించడం వంటి చర్యలు ఎన్నో కుటుంబాల భవిష్యత్తుని అనిశ్చితిలోకి నెట్టాయి. ఉద్యోగులు తమ ఆర్గనైజ్డ్ సేవాకాలంలో పొందవలసిన హక్కుల మీద ఉండే నమ్మకాన్ని కోల్పోతున్నారు. దీని మూలం కేవలం ఆర్థిక ప్రయోజనాలు మాత్రమే కాదుబీ అది సామాజిక న్యాయసిద్ధాంతాల విరుద్ధకార్యనే భావిస్తారు కార్మిక నేతలు.

కార్మిక సంఘాలపై ప్రభుత్వం తీసుకున్న నియంత్రణ చర్యలు కూడా గమనార్హమైనవి. సంఘాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను కఠినతర చేసి, 45 రోజుల నుంచి ఎక్కువ కాలం పట్టాల్సిన వ్యవధులను కొన్ని సందర్భాల్లో ఏడాది వరకు పెంచడం, కార్యాచరణ స్థలాల్లో మీటింగ్ లు, ప్రచారాల పై పరిమితులు, ప్రదర్శనలు నిర్వహించే స్వేచ్ఛపై నిషేధాలు ు ఇవన్నీ ప్రజాస్వామ్య ధోరణికి హానికరంగా ఉంటాయి. సంఘాలు, సమ్మెలు ప్రజాస్వామ్యానికి అవసరమైన సంకేతాలుగా ఉంటాయిబీ సార్వజనిక పాలనలో సామరస్యాన్ని ఏర్పరచటానికి, ఉద్యోగుల అసంతృప్తులకు మార్గదర్శకత ఇవ్వటానికి వీరి పాత్ర అపారమైనది. ఆ పాత్రను హత్తుకోవడం ద్వారా అధికారం ప్రజల భావోద్వేగం పై మౌనంగా ఉండటం దారుణం. ఎప్పుడైతే ప్రభుత్వం కార్మిక సంఘాల స్వేచ్ఛను స్వల్పించే ప్రయత్నం చేస్తుందో అప్పుడే ప్రజాస్వామ్యం సంక్షిప్తమవుతుంది.

ఇక అసంఘటిత, అనర్థభాగ్య వర్గాల పరిస్థితిని ప్రత్యేకంగా విచారించడం అవసరం. బిల్డింగ్ పనులు చేసే కార్మికులు, డ్రైవర్లు, రిసెప్షన్, షాపింగ్ మాల్ ఉద్యోగులు మొదలైన వారు ఎక్కువగా అసంఘటిత నాయకత్వం లేకుండా ఉంటారు. వారి పనితిపై చేసే పర్యవేక్షణ అస్పష్టంగా ఉండటంతో పిఎఫ్, ఇఎస్ఐ, బోనస్, వెయికేషన్ హక్కుల వంటి ఫండమెంటల్ సౌకర్యాలు అందంగా ఉండట్లేదు. అతి ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల పరిజ్ఞానం, డ్రైవర్లు పై మోయిన బరువు, కొత్త మోటార్ వాహన చట్టాలలో ఉన్న సెక్షన్లు ు ఇవి డ్రైవర్ల జీవితం, ఉత్పాదకతకు ప్రతికూలంగా ఉంటే సరే, వివేక శూన్యంగా ఉండకూడదు. న్యాయసహిత నిబంధనలు సుషుమారుగా అమలు కావాలంటే, అది కఠినమైన శిక్ష విధించడం మాత్రమే కాదు, ప్రమాదాల ఆవరణలో సంయమనం, సురక్షిత రోడ్డు మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం పెట్టుబడులు పెంచడం కూడా అవసరం.

ఇక మరొకవైపు, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ రంగానికి ఇచ్చే సౌకర్యాలు సైతం ప్రశ్నార్థకంగా ఉన్నాయి. కొంతమేరలో కంపెన్సేషన్, పన్ను మాఫీలు, బ్యాంకుల నాప్‌లు (NPAs) పై నిర్ణయాలు పెద్ద పరిశ్రమలకు సహాయపడుతున్నాయి. కానీ ఈ ఆధారంలో సామాజిక సంక్షేమ పథకాలపై కట్టుబాట్లు పడినప్పుడు సామాజిక అసమానత వృద్ధి చెందుతుంది. విద్య, ఆరోగ్య, గ్రామీణ ఉపాధి గ్యారంటీ వంటి పథకాలకు నిధులు తగ్గించడం సామాజిక కోణంలో తీవ్రమైన దురదృష్టం. ఒక సమాజం అభివృద్ధి చెందాలంటే, ఆర్థిక వృద్ధి సమానంగా పంచుకోవాలని సంకల్పించడం తప్పనిసరి. పని చేసే వారిని మరింత ఆదుకోవడం ద్వారా వారి వినిమయ శక్తి పెరుగుతుందిబీ దీని ద్వారా దేశీయ వినియోగానికి ఉత్తేజన కనిపిస్తుందిబీ దీని దారితో ఆర్థిక వ్యవస్థ కూడా స్థిరంగా కొనోవచ్చు.





కార్మిక సంఘాల సమైక్య చర్యలు కీలక సందర్భాల్లో ప్రకటించిన సమ్మెలు, ఉద్యమాలు సామాజిక నిరసనకు ప్రధాన వేదికలు. ఇటీవల మే 20న జరిగే సమయంలో కార్మిక సంఘాల మేనిఫెస్టో ప్రకారం దేశవ్యాప్తంగా సమ్మె వాడి దాన్ని జరిపేలా పిలుపునిచ్చారు. అయితే ఆ సమయంలో జమ్ము-కశ్మీర్ పహల్గామ్ లో జరిగిన ఉగ్రమ సంఘటన కారణంగా దేశీయ భద్రతా పరిస్థితులు మెలుగపడి ఉండటం, అంతర్జాతీయ ఉద్రిక్తతలు పెరిగే అవకాశంతో, ఆ సమ్మెలు కొన్ని కారణాల వలన వాయిదా వేయబడడం కూడా జరిగి0ది. ఇలాంటి సంఘటనలు ప్రభుత్వాలకు దేశ భద్రతా ఆవశ్యకతను ఆధారం చేసుకుని ఇతర సామాజిక ఉద్యమాలను సడలింపజేసే అవకాశం ఇస్తాయి. అయినప్పటికీ, సమ్మెలు వాయిదా పడినా కూడా కార్మికుల అసంతృప్తి, వారి హక్కులపై ప్రశ్నలు ఒక పక్క ఉత్పత్తి అవుతూనే ఉంటాయి. అదేవిధంగా, సమస్యల పరిష్కారానికి బహుళ పార్టీ రాజకీయాల పట్ల నిరసన చూపడం వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక కొత్త తరంగం ఏర్పడుతుంది.

రాష్ట్ర ప్రభుత్వాల అపరిచర్య గురించి చెప్పినట్లు, కొన్ని రాష్ట్రాలలో ఉద్యోగుల డిమాండ్లు, పింఛను సంబంధ సమస్యలు పదేళ్ల పొడవుగా పరిష్కారమవకుండానే మిగిలిపోవడం సామాజిక ఆగ్రహానికి కారణమవుతుంది. తెలంగాణ వంటి రాష్ట్రాల్లో 2024 అక్టోబర్ నెలలో ఉద్యోగులతో సంబంధించి నిమ్మకాల సమస్యలు నిలిచిపోయిన సందర్భాలు ప్రజల మతిమరుపుకు దారితీస్తాయి. ప్రభుత్వం తమ బాధ్యతలపై సక్రియంగా వ్యవహరించకపోతే ప్రజాస్వామ్యంలోని నమ్మక నియమాలు భగ్నమవుతాయి. ఉద్యోగ సంఘాల నిరసనలు, ధర్నాలు, ఉద్యమాలు ఇవి నిరసనకంటే భవిష్యత్ పాలనను చక్కగా తీర్చిదిద్దడం కోసం ఉండాలి. కార్మికుల సంక్షేమానికి కొన్ని సూచనలు అవసరం. మొదటగా, కనీస వేతనం యొక్క సూత్రాలను పునఃస్థాపించాలిబీ అది జీవన వ్యయాన్ని పర్యవేక్షించి, జిల్లాగతంగా వేర్వేరు ఖర్చుల్ని బట్టి పునర్నిర్ణయించబడాలి. అలాగే పని గంటల పరిమితిని చట్టపరంగా నిర్దిష్టగానే ఉంచి, ఒవర్‌టైమ్ కు సంబంధించిన పారదర్శక నియమాలు అమలు చేయాలి. సంఘాల నమోదు ప్రక్రియను సులభతరం చేసి, చిన్న సంఘాలనూ రక్షించాలని చర్యలు తీసుకోవాలి. అనవసర పరిమితులు లేకుండా ప్రతిపక్ష వాదనలకు లేదా హక్కుల వినియోగానికి అవకాశం ఇవ్వాలి. అసంఘటిత వర్గాల కోసం ప్రత్యేక సంక్షేమ యాజమాన్యాలను ఏర్పాటు చేసి, వారికి గుర్తింపు, బీమా, పిఎఫ్ లాంటి ప్రాథమిక సదుపాయాలు అందజేయాలి. బిల్డింగ్ కార్మికులకు, ట్రాన్స్ పోర్టు సరదారులకు ప్రత్యేక సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేసి, ప్రమాద బీమా విధానాలను మరింత సమర్థంగా అమలు చేయాలి. డ్రైవర్లకు సంబంధించిన నూతన నియమాల్లో పరిమాణంలో నిజమేనా అన్నది పరిశీలించాలిబీ సాంకేతికంగా ట్రైనింగ్, రోడ్ సురక్ష్య ఇన్‌వెస్ట్మెంట్లు పెంచి ఆటోమేషన్ ద్వారా ప్రమాదాలను తగ్గించే చర్యలు చేపట్టాలిబీ కఠిన శిక్షల మధ్యన సమతుల్యత ఉండాలి.

పెన్షన్ వ్యవస్థను పునరాలోచించి పురాతన OPS విధానాలుగా భాగంగా ఉండే పక్షాలను, సహకారాలను బట్టి కనీస భద్రతను కల్పించే విధంగా రూపకల్పన చేయాలి. అదనంగా, పన్ను మాఫీలు, కార్పొరేట్ ప్రోత్సాహాలను సమాజ సంక్షేమ కొత్తాచరణలతో సమతుల్యం చేయాల్సిన అవసరం ఉంది. సంస్థలు ప్రభుత్వాభివృద్ధికి సహకరించే విధంగా, ఒక పక్షం అయిన కార్మికులకు కూడా సమానమైన పోషణ ఇచ్చే విధానాన్ని ఆదాయపూర్వక మోడల్స్ ద్వారా రూపొందించాలి.

చివరిగా, ప్రజాస్వామ్య రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన హక్కుల పరిరక్షణకు ప్రతివారి పాత్ర కీలకం. రాజకీయ నాయకులు, ప్రజా మేధావులు, సామాజిక సంస్థలు, కార్మిక సంఘాలు బలవంతంగా కలసి సమస్యలను పరిష్కరించుకోవాలి. ప్రభుత్వ విధానాలను విమర్శించడం మాత్రమే సరిపోదుబీ ప్రత్యామ్నాయ సిద్ధాంతాలు, సంక్షేమ పరమైన విధానాలు, ఎంపిక చేసిన సూచనలు అందజేసి అవి అమలుపరచేలా పర్యావేక్షణను కూడా చేయాలి. సమాజం యొక్క అభివృద్ధి, శాంతి, సామాజిక సమతుల్యతకు కార్మికుల హక్కుల రక్షణ అనేది జీవనాధారంగా పని చేయాలి. ఒక్కొక్కరి హక్కు రక్షించుకోవడమే సంయుక్త సమాజ పునర్నిర్మాణానికి మూలాధారం.

# ఎర్రగడ్డ డివిజన్ ప్రేమ్ నగర్ లో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ప్రచారం...




**కూకట్ పల్లి నవంబర్ 6 వెలుతురు:**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ విజయం సాధించాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నేతృత్వంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ లతో కలిసి వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ఎర్రగడ్డ డివిజన్ ప్రేమ్ నగర్, బూత్ నెంబర్ 379, 380 ప్రేమ్ నగర్ లో ప్రజలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి పాదయాత్ర ద్వారా డమ్మీ బ్యాలెట్ ని చూపిస్తూ నంబర్ 3 మీద వోట్ వేసి బిఆర్ఎస్ అభ్యర్థిని మాగంటి సునీత గోపీనాథ్ ని అఖండమైన మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వేముల ఆంజనేయులు, రవీందర్రావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో స్వచ్ఛంద సంస్థల సేవలు ప్రశంసనీయం



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 06:**
శాంతి భద్రతల పరిరక్షణలో స్వచ్ఛంద సేవా సంస్థల సేవలు ప్రశంసనీయమని సుల్తాన్ బజార్ ఎస్.హెచ్.ఓ. నరసింహ అన్నారు. బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. ఆర్. లక్ష్మణ్ రావు, సమాజ సేవకులు రవియాదవ్ లో గురువారం ఇన్స్ పెక్టర్ నరసింహను కలిసి ఘనంగా సత్కరించారు. పండుగలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా కృషి చేస్తున్న ఇన్స్ పెక్టర్ కు సమాజిక సేవా కార్యక్రమాల్లో బజరంగ్ సేన అండగా ఉంటుందని ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు తెలిపారు.

# శివాలయంలో కార్తీకమాస దీపోత్సవం





**హైదరాబాద్, వెలుతురు నవంబర్ 06:**
ఆర్య వైశ్య సంఘం అండ్ మహిళా విభాగం ఇసామియా బజార్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ ఓంకారేశ్వర ఆలయం (ఓల్డ్ శివాలయం)లో కార్తీక మాస దీపోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఆలయంలో 108 దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పాల్గొని దీపాలు వెలిగించడంతో పాటు రంగోళి డిజైన్స్, ప్రత్యేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కన్వీనర్ బెజుగం శ్రీధర్, సంఘం అధ్యక్షుడు కల్వకుంట్ల శ్రీనివాస్ గుప్తా, గాదె మహేష్, కొక్కండ నిఖిలేశ్వర్, కొమిరిశెట్టి అనిల్ కుమార్, విప్పల అనిల్ కుమార్, మహిళా అధ్యక్షురాలు బెజుగం భ్రమరాంభ, గుండా నగిత, విప్పాల సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో రిజర్వేషన్ల సాధన కోసం మౌన దీక్ష

**- కేంద్ర ప్రభుత్వం వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి.**
**- బీసీ నేత లింగంగౌడ్ డిమాండ్**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 06:**
బీసీలకు విద్యా,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడానికి, తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు నేడు హైద్రాబాద్ లో ఆలీ కేఫ్ చౌరస్తాలోని పూలే విగ్రహం వద్ద మౌన దీక్షలో పాల్గొన్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీల పట్ల అన్ని రాజకీయ పార్టీల వైఖరి సరిగా లేదన్నారు. ఎనిమిది శాతం ఉన్న అగ్రవర్ణాల వారికి రాత్రికి రాత్రి 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించిన కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల నిర్లక్ష్య వైఖరి సరికాదన్నారు. ప్రధానమంత్రి బీసీ అయి ఉండి కూడా బీసీలకు న్యాయం జరగడం లేదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే అంతవరకు ఆ పోరాటం మాగదన్నారు ఈ కార్యక్రమంలో కుల్కచర్ల శ్రీనివాస్ తాటికొండ విక్రమ్ గౌడ్ ఇంద్రం రజక బూర శ్రీనివాస్ గోదా రవీందర్ సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేయాల్సిందే

**- పార్టీలకతీతంగా బీసీలు ఉద్యమించాలి**
**- బీసీ రిజర్వేషన్లను పెంచే బాధ్యత కాంగ్రెస్, బిజెపిదే**
**- అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటు చేసి ప్రధాని వద్దకు తీసుకెళ్లాలి**
**- వేల మందితో వచ్చే నెల మొదటి వారంలో పార్లమెంటును ముట్టడిస్తాం**
**- బీసీల మౌన దీక్షలో మాజీ పార్లమెంట్ సభ్యులు వి హనుమంతరావు తో కలిసి పాల్గొన్న కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహ అధ్యక్షులు**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 06:**
బీసీ రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ "బీసీ జేఏసీ" రాష్ట్రవ్యాప్తంగా పిలుపులో భాగంగా గురువారం రోజున రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని అంబర్పేట్ ఆలీ కేఫ్ చౌరస్తాలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం ముందు కూర్చుని మౌన దీక్షను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఓబీసీ పార్లమెంటరీ కమిటీ మాజీ చైర్మన్ వి హనుమంతరావు గారు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన సందర్భంగా స్థానిక సంస్థలు ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 9వ జీవో తీసుకురావడం జరిగిందని, కానీ కొంతమంది కోర్టుకుపోవడం కోర్టులో న్యాయపరంగా నిలవకపోవడం వల్ల బీసీ రిజర్వేషన్లకు శాశ్వతంగా బీసీలకు దక్కాలంటే రాజ్యాంగ సవరణ చేసి, తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి బీసీలకు 42% రాజకీయ రిజర్వేషన్లు కల్పించే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్ల కోసం అన్ని రాజకీయ పార్టీలు పార్లమెంటును వేదికగా చేసుకొని కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయాలని, ఈ దేశంలో మెజార్టీ ప్రజలైన బీసీలకు న్యాయం చేయాలని వారు కోరారు, ఈ సందర్భంగా బీసీ సంఘాల నేతలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటు ఢిల్లీ తీసుకెళ్లి ప్రధాని పై ఒత్తిడి తేవాలని వారు కోరారు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు బీసీల రిజర్వేషన్లపై తాత్సారం చేయకూడదని ఒకవేళ ఇదే విధంగా నిర్లక్ష్యం వహిస్తే బీసీల డిమాండ్ పై చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని తీసుకుంటామని వచ్చే నెల మొదటి వారంలో పార్లమెంటు ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కోఆర్డినేటర్ గుజ్జ కృష్ణ, జేఏసీ కోఆర్డినేటర్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కుర్మ, బీసీ కుల సంఘాల కోకన్వీనర్ శేఖర్ సగర, బీసీ జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు కేపీ మురళీకృష్ణ, వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పిట్ల శ్రీధర్, గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు దిటి మల్లయ్య, సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్, ఎంబీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వీరస్వామి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందగోపాల్, సదానందం, బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ అధ్యక్షులు మాదేశి రాజేందర్, ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ నాయక్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తారకేశ్వరి, సంధ్యారాణి విజయలక్ష్మి, ఇంద్రం రజక, పాలకూరి కిరణ్ గౌడ్, చింతకింది స్వామి గౌడ్, లక్ష గౌడ్, వెంకటేష్ గౌడ్, గోవింద్, రవి, సత్య గౌడ్, ఉదయనేత, తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ను గెలిపించాలని ఓయు బిసి సంఘాల నాయకుల ప్రచారం

**- పార్టీలకతీతంగా బీసీ బిడ్డ నవీన్ యాదవ్ ను గెలిపించుకుందాం.**
**- ఓయూ బీసీ జేఏసీ నేత లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 06:**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరుతూ ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన బీసీ నాయకులు రహమత్ నగర్ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలో తిరిగి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఓయూ బీసీ జేఏసీ నేత బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఓటర్లను కలుస్తూ స్థానికంగా ఉండే మన ఆత్మీయుడు మనకు ఏ కష్టం వచ్చినా ముందుండి నిలబడే వ్యక్తి పార్టీలకు అతీతంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పేద వర్గాల విద్యార్థులను చదివిస్తూ నిత్యం ప్రజల సంక్షేమం కోసం ప్రజాక్షేత్రంలో ఉండే వ్యక్తిని గెలిపించుకుంటే మన జూబ్లీహిల్స్ త్వరగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సి బిడ్డ నవీన్ యాదవ్ ను గెలిపించుకొని బీసీల ఆత్మగౌరవాన్నీ చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ బీసీ జేఏసీ నాయకులు బుర శ్రీనివాస్ గోదా రవీందర్ తాళ్లపల్లి విజయ్ దావీద్ రమేష్ కిరణ్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు ఆరోగ్య సేవలు క్రమం తప్పకుండా అందించాలి

**- డా: వెంకటి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, హైదరాబాద్ జిల్లా**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 06:**
జిల్లాలో గర్భిణీ స్త్రీలను గర్భవతి కాగానే వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలి. గర్భిణీలకు ఆరోగ్య సేవలు, క్రమం తప్పకుండా అందించాలని, పరీక్షలు కూడా విధిగా చేయించాలని.హై రిస్క్ గర్భవతులను గుర్తించి, నిరంతరం పరీక్షలు, ఆరోగ్య సేవలు అందించి ఫాలోఅప్ చేయాలని కోరారు. పిల్లలకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి వ్యాధుల బారిన పడకుండా 100% పిల్లలకు సంపూర్ణ వ్యాధి నిరోధక టీకాలు ఇప్పియ్యాలని ఈ సమావేశంలో చెప్పారు. జీవనశైలి వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ వహించి గృహ సందర్శన చేసి రోగులకు మందులు, సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు గృహ సందర్శన చేసి గర్భిణీ స్త్రీలు, పిల్లలు, బిపి, మధుమేహము, ఇతర వ్యాధులను సకాలంలో గుర్తించి సకాలంలో చికిత్స అందించాలని కోరారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, PC&pndt యాక్టును సమర్థవంతంగా నిర్వహించడానికి జిల్లాలో UPHC వారిగా రిజిస్టర్, రిజిస్టర్ కానీ హెల్త్ ఫెసిలిటీలను గుర్తించి వారికి నోటీసు ఇవ్వాలని తదనంతరం రిజిస్ట్రేషన్ చేసుకో విధంగా చర్యలు తీసుకోవాలని సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్స్ ను, మెడికల్ ఆఫీసర్స్ ను కోరారు. జిల్లాలో ఏఎ స్కానింగ్ సెంటర్లో ఎన్ని మిషన్స్ ఉన్నవి స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసి నివేదిక ఇవ్వాలని కోరారు. టీబి కార్యక్రమం పై UPHC, బస్తీ దవాఖన, అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆస్పత్రిలో స్పుటం పరీక్షలు టార్గెట్స్ పెట్టి టీబి నిర్ధారణ చేసి మందులు, చికిత్స క్రమం తప్పకుండా తీసుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. డయాగ్నొస్టిక్ సర్వీసెస్, ఓపి సర్వీసెస్ను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో Dr శ్రీధర్ , జిల్లా immunization అధికారి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా : శ్రీకళా , డాక్టర్ ఆశ్రితా రెడ్డి, జిల్లా మీడియా అధికారి జక్కుల రాములు, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్, మరియు లాలాపేట్ క్లస్టర్ సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ జయశ్రీ, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ విజయం మహిళా శక్తి ప్రతిఫలంగా నిలవాలి..

**- అరుణ గారపాటి ని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి జూపల్లి కృష్ణారావు..**

**కూకట్ పల్లి నవంబర్ 6 వెలుతురు:**
టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆధ్వర్యంలో బీజేపీ ఎర్రగడ్డ డివిజన్ కార్యదర్శి అరుణ గారపాటి, వారి మిత్ర బృందం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమెకు రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక, పురావస్తుశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సునీత, సుజాత, కుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేస్తోంది. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళా సాధికారత దిశగా పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం అందుకే ప్రతి మహిళ కాంగ్రెస్ పార్టీ వెనుక నిలబడాలి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు స్వయం సమృద్ధి కలిగించే పథకాలను అమలు చేస్తోంది అని పేర్కొన్నారు.




# టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన.. సత్యం శ్రీరంగం.



**కూకట్ పల్లి నవంబర్ 6 వెలుతురు:**
కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఎన్ కే ఎన్ ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ వాసుల ఆత్మీయ సమావేశానికి హాజరైన టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక, పురావస్తుశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లను టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మర్యాద పూర్వకంగా కలిశారు.

# మాధవంజి హాస్పిటల్‌లో అరుదైన సాధారణ ప్రసవం విజయవంతం



**తుక్కుగూడ వెలుతురు నవంబర్ 06:**
భగవతిపురం మాధవంజి హాస్పిటల్‌లో అరుదైన శస్త్రచికిత్స ఒకటి విజయవంతంగా పూర్తయింది. ప్రసిద్ధ గైనకాలజిస్ట్ డా. హిమ బిందు, తుక్కుగూడకు చెందిన శ్రీమతి [పేరు] కి సాధారణ ప్రసవం ద్వారా శిశువుకు జన్మనిచ్చారు. ఈ రోగిణి ముందు ప్రసవం సిజేరియన్ (C-Section) విధానంలో జరిగినప్పటికీ, ఈసారి డా. హిమ బిందు అత్యద్భుత నైపుణ్యంతో సాధారణ ప్రసవం జరిపారు. సాధారణంగా ఒకసారి సిజేరియన్ ద్వారా ప్రసవం జరిగితే, తర్వాతి ప్రసవాలు కూడా అదే విధంగా చేయాల్సి వస్తుందని వైద్యులు సూచిస్తారు. అయితే డా. హిమ బిందు సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలను ప్రోత్సహించే వైద్యురాలు. మాధవంజి హాస్పిటల్‌లో ఆమె ఆధ్వర్యంలో ఇప్పటికే తొమ్మిది ప్రసవాలు సిజేరియన్ అవసరం లేకుండానే విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ తాజా ఘటన డా. హిమ బిందు వైద్య నైపుణ్యం, శ్రద్ధ, మరియు రోగుల పట్ల ఉన్న అనురాగానికి నిదర్శనం. మాధవంజి హాస్పిటల్‌లో ఇలాంటి అరుదైన సాధారణ ప్రసవాలు తరచూ జరుగుతుండడం గర్వకారణం.

# ద్రోణి ప్రభావంతో ఎపిలో నేడు వర్షాలు

**అమరావతి,నవంబర్6( వెలుతురు):**
ద్రోణి ప్రభావంతో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కోనసీమ, పశ్చిమ గోదావరి, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

# జహీరాబాద్‌లో యువతి అదృశ్యం

## - భర్త ఫిర్యాదుతో కేసు నమోదు

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 06:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని రామ్‌నగర్‌లో యువతి అదృశ్యమైన సంఘటన కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని రామ్‌నగర్‌కు చెందిన జీలనుద్దీన్ (29), వృత్తి: కూలి, తన భార్య మహాభీష్ (19) వృత్తి: ఇంటి పని, నవంబర్ 5వ తేదీ ఉదయం 11.30 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని జహీరాబాద్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన భార్యను బంధువులు, స్నేహితులు, పరిచయుల వద్ద వెతికినా ఎక్కడా ఆచూకీ లభించకపోవడంతో ఆందోళన చెందిన జీలనుద్దీన్ ఈ విషయం పోలీసులకు తెలియజేశాడు. ఫిర్యాదు స్వీకరించిన జహీరాబాద్ టౌన్ ఎస్ఐ కె.వినయ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు ప్రజలను, అదృశ్యమైన మహిళ గురించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే జహీరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌కి తెలియజేయాలని కోరారు.

# జహీరాబాద్‌లో యువకుడు అదృశ్యం... భార్య ఫిర్యాదుతో కేసు నమోదు

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 06:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని మేస్త్రికాలనీలో నివసిస్తున్న బుర్దిపూర్ దిలీప్ (25), వృత్తి: యస్‌వి మాల్ ఉద్యోగి, మూడు రోజులుగా కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. దిలీప్ భార్య బుర్దిపూర్ ఎస్తేర్ రాణి తెలిపిన వివరాల ప్రకారం, నవంబర్ 3వ తేదీ ఉదయం సుమారు 6.30 గంటలకు భర్త ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదని పేర్కొన్నారు. బంధువులు, స్నేహితులు, పరిచయుల వద్ద వెతికినా ఎక్కడా ఆచూకీ లభించకపోవడంతో జహీరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు ఆధారంగా ఎస్ఐ కె. వినయ్‌కుమార్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు ప్రజలను దిలీప్ గురించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే తెలియజేయాలని కోరారు.

# జహీరాబాద్ కోర్టులో స్పెషల్ లోక్ అదాలత్ ఏర్పాట్లపై సమీక్షా సమావేశం




**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 06:**

నవంబర్ 15న జరగనున్న స్పెషల్ లోక్ అదాలత్‌ను పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ కోర్టు ఆవరణలో న్యాయవాదులు, పోలీసు ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీనియర్ సివిల్ జడ్జి మరియు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవితా దేవి అధ్యక్షత వహించారు. సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మొహమ్మద్ అబ్దుల్ ఖలీల్, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రాజగిరి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ రాజీ మార్గం ద్వారా పరిష్కరించదగిన కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే న్యాయవాదులు, పోలీసు ఉన్నతాధికారులు కక్షిదారులు, బాధితులకు లోక్ అదాలత్ ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు రాజీ చేసుకోవడం వల్ల సమయం, డబ్బు ఆదా అవుతుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తులు పిలుపునిచ్చారు. లోక్ అదాలత్ పై వివరాలు తెలుసుకోవాలనుకునే వారు స్థానిక పోలీసు అధికారులు, న్యాయవాదులు లేదా మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయాన్ని సంప్రదించాలని న్యాయమూర్తులు సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపాల్, వైస్ ప్రెసిడెంట్ మానెన్న, న్యాయవాదులు, పోలీసు ఉన్నతాధికారులు, కోర్టు కానిస్టేబుళ్లు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి.

## - ఎక్సైజ్ శాఖ అధ్వర్యంలో అవగాహన సదస్సు



**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 06:**

విద్యార్థి దశ నుంచే చెడు వ్యసనాలకు, అలవాట్లకు దూరంగా ఉండాలనీ అన్నారు. మాదక ద్రవ్యాల దూరంగా ఉండాలని గురువారం నాడు రామన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జరీనా అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా రామన్నపేట ఎక్సైజ్ ఎస్ఐ శంకర్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ చెడు వ్యసనాలకు అలవాటు పడి ఆరోగ్యం పాడు చేసుకోవద్దని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత కలిగి ఉండాలని అన్నారు. ఇప్పుడు ఉన్న సమాజం మార్పు రావాలంటే ప్రతి ఒక్కరూ తమ వంతుగా వారు మారి పక్క వారిని మార్చే విధంగా ఉండాలని తెలిపారు. చెడు అలవాట్ల వల్ల కుటుంబాలు రొడ్డుపాలు చేయవద్దని, తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టుకునే ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రహీమున్నిస, సిబ్బంది హెడ్ రావుజీ, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రానగర్ లో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి

## - కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 06:**

గురువారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ లో నీ చంద్రానగర్ లో తాగునీటి సమస్యను స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడం జరిగింది దీనికి స్పందిస్తూ కార్పొంటర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ చలమండలి అధికారులు శ్రీధర్ రెడ్డి మరియు కృష్ణ తో కలిసి ఆ బస్తీలో పర్యటించి సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు పవన్ మరియు ఇతర బస్తివాసులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ వెంకటేశ్వర ఆలయంలో చోరీ





**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 06:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని మహీంద్రా కాలనిలో గల శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో చోరీ జరిగింది. అర్ధరాత్రి దుండగులు ఆలయంలో ప్రవేశించి బంగారం, వెండితో పాటు హుండీలలో భక్తులు సమర్పించిన నగదును దొంగలించారు. అక్కడి నుండి పరారు కావాలనుకున్న దుండగులు బీట్ నిర్వహిస్తున్న పోలీసులను గమనించి నగదు, నగలు వదిలి పారిపోయారు. గురువారం పోలీసులు ఆలయాన్ని సందర్శించారు. క్లూస్ టీమ్ రంగప్రవేశం చేసింది. ఆలయ అధ్యక్షులు నర్సింహా రెడ్డి మాట్లాడుతూ దుండగులు దోచుకున్న నగదు, సొమ్మును పోలీసులను చూసి వదిలి పారిపోయారని, ఎలాంటి నష్టం జరగలేదని చెప్పారు. ఇక ముందు ఇలా జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు జహీరాబాద్ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

# యూసుఫ్ గూడలో పాల్వాయి స్రవంతి ఇంటింటి ప్రచారం





**మునుగోడు, నవంబర్ 6 (వెలుతురు):**

కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ను గెలిపించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గురువారం జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా యూసఫ్ గూడ డివిజన్ లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి ఆమె విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఓవైపు బిఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను వివరిస్తూనే.. మరోవైపు కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టారు. ఈ ప్రచారంలో మునుగోడు బిఆర్ఎస్ నాయకులు మారగోని అంజయ్య గౌడ్,ఎలగలగూడెం మాజీ ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి, పాల్వాయి వెంకట్ రెడ్డి, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం, జీవోల ప్రకారం గీతపనివారల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - గీతపనివారల జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ ప్రభుత్వానికి డిమాండ్ చేసారు.




**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 06:**

గీత పనివారల కు చెల్లించాల్సిన 13 కోట్ల ఎక్స్ గ్రేషియో బకాయిలను వెంటనే విడుదల చేయాలని రామన్నపేట మండల కేంద్రంలోని యంఆర్ఓ ఆఫీసు ముందు రామన్నపేట గీత పని వారలసంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి గీత పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ, గీత వృత్తిలో చనిపోయిన కుటుంబాలకు ఎక్స్గ్రేషన్ 5 లక్షల నుండి 10 లక్షల వరకు ఇవ్వాలని, తాత్కాలికంగా గాయపడిన వారికి రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని, మెడికల్ బోర్డు విధానం రద్దు చేయాలని, ప్రభుత్వ సివిల్ సర్జన్ పర్యవేక్షణలో సర్టిఫికెట్లు అందజేయాలని, ప్రతి సొసైటీకి టిఎఫ్టిలకు గ్రామాల పునాదిగా వనం పెంపకాలకు 560 జీవో ప్రకారం ఐదు నుండి పది ఎకరాల ప్రభుత్వ భూమిని ఇవ్వాలని, ప్రమాదవశాత్తు గీత పనివారలు చనిపోయినట్లయితే అతని భార్యకు వెంటనే పెన్షన్ ఇవ్వాలని, 50 ఏండ్లు నిండిన గీత వృత్తిదారులు ఫించను వెంటనే మంజూరు చేయాలని, గీతపనివారల కుటుంబాలకు ప్రభుత్వ పథకాలను వృత్తి పునాదిగా వర్తింపజేసి విద్యా వైద్య గృహ వసతి, విదేశీ విద్యను అభ్యసించుటకు కావలసిన ఆర్థిక సహకారం అందించాలని బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలు చేయాలని బడుగు బలహీన వర్గాల కోసం జీవితం అంకితం చేసిన ప్రఖ్యాత స్వాతంత్ర సమరయోధుడు మూడుసార్లు యంఎల్ఏ గా, రెండుసార్లు పార్లమెంటు సభ్యులుగా ఉండి దివంగతులైన శ్రీ కీర్తిశేషులు బొమ్మగాని ధర్మ బిక్షం జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని, ట్యాంకు బండిపై హైదరాబాదు నగరంలో కంచు విగ్రహం ఏర్పాటు చేయాలని, జయంతి వర్ధంతులను ప్రభుత్వం నిర్వహించాలని, భువనగిరి మండలం నందన గ్రామంలో నీరా పరిశ్రమను వెంటనే ఏర్పాటు చేయాలని. ప్రతి మండలంలో నీరా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఎర్ర రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ యంఆర్ఓ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గీత పనివారలసంఘం మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య, గీతపనివారల సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, కొమ్మాయిగూడెం గీతపనివారల నాయకులు బాలగోని నర్సింహ్మా, బత్తుల సత్తయ్య, చెరుకు శివరాజ్, నోముల వెంకటేశ్, కూనూరు నర్సింహ్మా, పల్లె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీలో కాడావెరిక్ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహణ

## - శరీర దాతల దానం వల్ల వైద్య విద్యార్థులకు ముఖ్యపాత్ర - డాక్టర్ శ్రీహరి రావు

**కొత్తగూడెం వెలుతురు న్యూస్ నవంబర్ 06:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ తమ నూతన వైద్య విద్యార్థుల కోసం కాడావెరిక్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది ఈ కార్యక్రమం ప్రతి వైద్య విద్యార్థి విద్యా ప్రయాణంలో ఒక విశిష్టమైన మైలురాయిగా నిలుస్తుంది అని మానవ దేహం పట్ల గౌరవం బాధ్యత వైద్య నైతికత పట్ల అవగాహనను పెంపొందించడంలో ఈ కార్యక్రమం ముఖ్య పాత్ర పోషిస్తుంది అని ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీహరిరావు అన్నారు వైద్య విద్యా ప్రక్రియలో మానవ దేహం చేసిన అపారమైన సహకారాన్ని గుర్తుచేస్తూ ఈ కార్యక్రమం భవిష్యత్ వైద్య నిపుణుల్లో మానవతా విలువలను నాటే ప్రేరణగా నిలిచింది ఈ సందర్భంగా విద్యార్థులు సమిష్టిగా కాడావెరిక్ ప్రమాణం స్వీకరించి శరీరదాతల దేహాలను అత్యున్నత గౌరవం గాంభీర్యం సమగ్రతతో చూడాలని ప్రతిజ్ఞ చేశారు శరీరదాతల నిస్వార్థ సేవలకు గౌరవ సూచకంగా నివాళులు అర్పించారు ఉప ప్రిన్సిపల్ మాట్లాడుతూ శరీర దానం యొక్క పరమార్థం మానవతా ప్రాధాన్యతను ప్రత్యేకంగా వివరించారు శరీర దానం మానవత్వానికి చిహ్నమని దాతలు సమాజానికి అందిస్తున్న ఈ నిబద్ధత వైద్య విద్యా అభివృద్ధికి మూలస్తంభమని పేర్కొన్నారు కళాశాల వైద్య విద్యా పరిశోధనలకు తమ అమూల్య దేహదానం ద్వారా సహకరించిన దాతల కుటుంబాలకు కళాశాల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది ప్రజల్లో మానవతా సేవ పట్ల చైతన్యాన్ని పెంపొందించి దేహదానం అనే మహోన్నత కర్మకు ప్రేరేపించడంలో సంస్థ అంకితభావంతో ఉందని ఉప ప్రిన్సిపల్ తెలిపారు అదేవిధంగా మా కళాశాలకు శరీర దానం కార్యక్రమంలో నిరంతర మద్దతు అందించిన ఝాన్సిరాణి కంటి శరీర దానం ట్రస్ట్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు వారి అవగాహన కార్యక్రమాల ద్వారా కళాశాలకు శరీర దానాలు పెరిగి వైద్య విద్యార్థులకు అనుభవాధారిత విద్యకు దోహదం అవుతున్నాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి అనాటమీ డాక్టర్ ప్రసన్న వైద్య కళాశాల ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు



# వైభవంగా కొనసాగుతున్న ప్రతిష్ఠాపన కార్యక్రమాలు





**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 06 :**

నారాయణఖేడ్ పట్టణంలోని బైపాస్ లోని శివనగర్ కాలనీలో శ్రీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. కార్యక్రమంలో భాగంగా గురువారం భాగంగా జలాధివాసం, నేత్రోన్మిలనం పురోహితులు మలమంచి మోహన్ జోషి,పురోహిత ఆధ్వర్యంలో భక్త మహాశయుల సమక్షంలో అంగరంగ వైభవంగా రెండవ రోజు కార్యక్రమాలు కొనసాగాయి. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి, పద్మశాలి సంఘ అధ్యక్షులు గున్నాల నర్సింలు,సంఘం సభ్యులు, విశాలాక్షి సమేత విశ్వేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటేశ్వర సాగర్, కార్యదర్శి వెంకట్రావు, కిషోర్, భూదాత గంగాధర్ స్వామి, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్



**మునుగోడు, నవంబర్ 6 (వెలుతురు):**

నిరుపేద కుటుంబాలకు ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని ఫౌండేషన్ సభ్యులు అన్నారు.గురువారం మండల పరిధిలోని కల్వకుంట్ల గ్రామంలో ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ భాస్కర్ సహకారంతో గ్రామంలోని 15 నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరికి 10 కేజీల బియ్యాన్ని గ్రామ పౌండేషన్ సభ్యులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని నిరుపేద విద్యార్థులు, పేదలకు సహాయ సహకారాలు అందించి వారిని ఉన్నత స్థాయికి తీసుకురావడమే ఫౌండేషన్ యొక్క లక్ష్యమని అన్నారు. రానున్న రోజుల్లో ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వరికుప్పల ముత్యాలు,గ్రామ యువకులు కట్ట లింగస్వామి,కట్ట ఆంజనేయులు, బొందు సుందరయ్య,పగిళ్ల యాదయ్య,కట్ట వెంకన్న, కుక్కల మహేష్,బొందు శివ,జిల్లపల్లి శివ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి



**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 06**

పిర్యాది అయిన తుమ్మలగూడెం గ్రామానికి చెందినా గోర్ల సాలమ్మ భర్త అయిన గోర్లా మల్లయ్య వయస్సు: 75 సం// రాలు, గొర్లు కాసుకుంటూ ఉండేవాడు. తేది 05.11.2025 న ఉదయం పశువులను మేపడానికి వ్యవసాయ బావికి వెళ్లాడు, సాయంత్రం వరకు ఇంటికి రాలేదు. ఆమె మనవళ్లు మరియు గ్రామస్తులు భర్త కోసం వెతికారు. అతని జాడ తెలియలేదు. ఈరోజు 06.11.2025న ఉదయం 06:00 గంటలకు గర్దాసు శ్రీను వ్యవసాయ బావి వద్ద ఆమె భర్త మరియు గేదె చనిపోయి కనిపించాయి. మరియు వారు మరణం గురించి విచారించగాబీ వారు విద్యుత్ షాక్ తో మరణించారు. అని తెలిసింది. పశువులను మేపుతూ ఆమె భర్త విద్యుత్ షాక్ తో ప్రమాదవశాత్తు మరణించాడు. అని పిర్యాదు రాగా రామన్నపేట ఏరియా హాస్పిటల్ పోస్ట్ మార్టం నిర్వహించి డెడ్ బాడీ నీ వారి బంధువులకు అప్పగించడం జరిగింది. ఈ విషయంలో దర్యాప్తు చేస్తున్నాము.

# భూ వివాదంలో డమ్మీ తుపాకితో కాల్పులు

## - విచారణ చేపట్టిన పోలీసులు

**మెదక్,నవంబర్6( వెలుతురు):**

ఇద్దరి మధ్య నెలకొన్న భూవివాదం.. ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసింది. పంట కోసేందుకు సిద్ధమైన రైతును అడ్డుకునేందుకు ప్రత్యర్థి డమ్మీ తుపాకీతో బెదిరింపులకు గురి చేశాడు. ఈ ఘటన మెదక్ జిల్లా పరిధిలోని హవేలిఘన్‌పూర్ గ్రామ పరిధిలో గురువారం ఉదయం చోటు చేసుకుంది. ఎల్లం అనే రైతు తన వరి పంటను కోసేందుకు సిద్ధమయ్యాడు. అయితే హైదరాబాద్‌కు చెందిన హరినాథ్ అనే వ్యక్తి తన అనుచరులతో ఆ పొలం వద్దకు చేరుకున్నాడు. పంట కోసేందుకు వీల్లేదని, ఈ భూమి తనదని డమ్మీ తుపాకీతో ఎల్లంను బెదిరించాడు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన ఎల్లం పోలీసులకు సమాచారం అందించాడు. పొలం వద్దకు చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. హరినాథ్ వద్ద ఉన్న డమ్మీ తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ భూవివాదం కోర్టులో ఉందని, వరి పంటను కోసేందుకు ఎల్లం కోర్టు నుంచి స్టే ఆర్డర్ తెచ్చుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## టీజీఐఐసిఐటీ భూసేకరణకు రైతులతో సమావేశం నిర్వహించిన ఆర్ డి ఓ జగదీశ్వర్ రెడ్డి



**కందుకూరు వెలుతురు నవంబర్ 06:** గురువారం రోజున టీ జీ ఐ ఐ సి ఐ టీ భూసేకరణకు సంబంధించి నాగిరెడ్డి పల్లి గ్రామ రైతులతో సమావేశం నిర్వహించడం జరిగింది ఇందులో భూ నష్టపరిహారం గురించి రైతులకు వివరించడం జరిగింది ఎకరాకు Rs.ఒక కోటి పది లక్షల భూ నష్ట



పరిహారం చొప్పున మరియు ఎకరాకు ఒక గుంట ప్లాట్ ఏ 121 గజాలు నిర్ణయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ జగదీశ్వర్ రెడ్డి,టీ జీ ఐ ఐ సి మేనేజర్ గణేష్, మహేశ్వరం తహసీల్దార్ చిన అప్పలనాయుడు, ఆర్ ఐ స్వర్ణ కుమారి , ఆర్డీఓ కార్యాలయం డి టి రాజు తదితరులు పాల్గొన్నారు.ం

## దేవతలగుట్ట ప్రాంతంలోని కాలనీలలో సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి





**బాలాపూర్ వెలుతురు నవంబర్ 06:**
మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బాలాపూర్ పరిధిలోని 18వ డివిజన్ లో గల దేవతలగుట్ట ప్రాంతంలో మరియు పరిసర కాలనీలలో సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఈ కార్యక్రమంలో బాలాపూర్ సిఐ సుధాకర్, ఎస్సై సుధాకర్, ఏఐసీసీ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, బడంగ్ పేట్ మైనార్టీ చైర్మన్ అఫ్జల్ కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

## విషాహారంత తిని 140 గొర్రెలు మృత్యవాత

**నల్లగొండ,నవంబర్6( వెలుతురు):**
నల్లగొండ జిల్లా వేములపల్లిలో దారుణం జరిగింది. మేత మేస్తూ అకస్మాత్తుగా సుమారు 140 గొర్రెలు మృతి చెందాయి. పొలంలో గొర్రెలు ఎక్కడిక్కడ ఉన్నచోటనే మృత్యువాత పడ్డాయి. చనిపోయిన గొర్రెలు సూర్యాపేట జిల్లా పెనుపాడు మండలం అనంతారం, అన్నారం, దోసపాడు గొర్రెల కాపరులకు చెందినవి. గురువారం ఉదయం పొలంలో మేత మేస్తుండగా..గొర్రెలన్నీ ఒక్కసారిగా ఉన్నచోటనే చనిపోయాయి. ఈ ఘటనలో గొర్రెల కాపరులు ఆందోళన చెందారు..ఒక్కొక్కటిగా చూస్తుండగానే 140 గొర్రెలు చనిపోవడంతో లబోదిబోమంటున్నారు. ఘటనా స్థలానికి వచ్చిన పశుసంవర్ధక శాఖ అధికారులు మృతి చెందిన గొర్రెలను పరిశీలించారు. విష ఆహారం తినడం వల్లనే గొర్రెలు మరణించినట్టు భావిస్తున్నారు అధికారులు. మరణించిన గొర్రెలకు పోస్టుమార్టం నిర్వహించనున్నారు అధికారులు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

### - మూడ్రోజుల పాటు మందు బంద్

హైదరాబాద్,నవంబర్6( **వెలుతురు**):
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో సైబరాబాద్‌లో మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు క్లోజ్ కానున్నాయి. నవంబర్ 9 సాయంత్రం 6 గంటల నుంచి నవంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు వైన్ షాపులు, బార్లు మూసివేయనున్నారు. అలాగే ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజు నవంబర్ 14న ఉదయం 6 గంటల నుంచి లెక్కింపు పూర్తయ్యే వరకు, అవసరమైతే రిపోల్ రోజు కూడా వైన్ షాప్స్ బంద్ కానున్నాయి. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మోహంతీ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ఎక్సైజ్ చట్టం 1968లోని సెక్షన్ 20 ప్రకారం అవినాష్ మోహంతీ ఆదేశాలు జారీ చేశారు. ఉత్తర్వుల ప్రకారం.. సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రాంతాల్లో ఉన్న అన్ని వైన్ షాపులు, టాడీ దుకాణాలు సహా రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లు, స్టార్ హోటల్స్, రిజిస్టర్డ్ క్లబ్‌లలోని బార్లు మూసివేయనున్నారు. ఈ ఆదేశాలు 9 సాయంత్రం 6 గంటల నుండి నవంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు అమల్లో ఉంటాయి. ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజు, అవసరమైతే రిపోల్ రోజు కూడా ఆంక్షలు కొనసాగుతాయి. ఈ ఆదేశాలు ప్రజాప్రతినిధుల చట్టం 1951 లోని సెక్షన్ 135-ప్రకారం జారీ చేయబడ్డాయని కమిషనర్ అవినాష్ మోహంతీ తెలిపారు.

## తెలంగాణ కల్చర్ పుణ్యం కెటిఆర్‌దే: తుమ్మల

**హైదరాబాద్,నవంబర్6( వెలుతురు):**
సీఎం రేవంత్ రెడ్డి పెట్టే ఇబ్బందుల కారణంగానే పారిశ్రామిక వేత్తలు తెలంగాణ వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు తెలంగాణలో డ్రగ్, గన్ కల్చర్ తెచ్చిందే కేటీఆర్ అని ఆరోపించారు. పారిశ్రామిక వేత్తలు తెలంగాణ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని కేటీఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గురువారం (నవంబర్ 6) జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న మంత్రి తుమ్మల మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో ఓట్ల కోసం ఇచ్చిన వాగ్దానాలు, లక్షలాది కోట్ల బాకీల సంగతి ఏంటని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత ఇబ్బంది కరంగా ఉన్నప్పటికీ గడిచిన 20 నెలలుగా సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కు లేదన్న తుమ్మల.. పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు రోజుకొకరు తెలంగాణకు వస్తున్నట్లు చెప్పారు.

# మోడల్ అంగన్‌వాడీ రూపకల్పనలో భాగస్వామ్యం అవ్వండి

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పిలుపు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వెలుతురు న్యూస్ నవంబర్ 06:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆధునికంగా సురక్షితంగా పిల్లల స్నేహపూర్వక వాతావరణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మోడల్ అంగన్‌వాడీ డిజైన్ ఛాలెంజ్ కార్యక్రమాన్ని ప్రారంభించామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు జిల్లాలో ఉన్న ప్రస్తుత అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించినప్పుడు సౌకర్యాలు భద్రత సౌందర్యం పర్యావరణ స్థిరత్వం వంటి అంశాలలో మెరుగుదలగు విస్తృత అవకాశాలు ఉన్నట్లు గుర్తించామని ఆయన పేర్కొన్నారు ఈ నేపథ్యంలో ప్రారంభ బాల్య సంరక్షణ విద్య కోసం అంగన్‌వాడీలను ఆదర్శ ప్రదేశాలుగా అభివృద్ధి చేయడమే ఈ డిజైన్ ఛాలెంజ్ ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ వివరించారు డిజైన్ రూపకల్పనకు మొత్తం వ్యయం రూ12 లక్షల నుండి రూ20 లక్షల మధ్య కన్సల్టెన్సీ ఫీజులతో సహా ఉండాలని సూచించారు బిల్ట్‌అప్ ఏరియా సుమారు 600 చదరపు అడుగులు ఉండి ఆట స్థలం అధ్యయన ప్రాంతం వంటగది నిల్వ గది టాయిలెట్ వంటి అన్ని అవసరమైన సదుపాయాలు కలిగి ఉండాలని చెప్పారు అలాగే ఈ డిజైన్ 30నుండి 40 మంది పిల్లలు 10 మంది పెద్దలు సౌకర్యవంతంగా ఉపయోగించగల విధంగా




ఉండాలని సూచించారు డిజైన్ సమర్పించే ఆర్కిటెక్టుల కన్సల్టెంట్లు ప్రాజెక్ట్ రూపకల్పనతో పాటు అమలు దశలో సాంకేతిక సహకారం అందించగల సామర్థ్యం కలిగి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు ఎంపికైన ఉత్తమ డిజైన్ జిల్లాలోని ఇతర అంగన్‌వాడీ కేంద్రాలకు నమూనా ప్రాజెక్టుగా ఉపయోగించబడుతుందని తెలిపారు డిజైన్ ప్రతిపాదనలను 2025 నవంబర్ 12 సాయంత్రం 5 గంటలలోగా సమర్పించవలసి ఉంటుందని చెప్పారు ఆసక్తి గల ఆర్కిటెక్టులు తమ ప్రతిపాదనలు collector-bdd@telangana.gov.in అనే ఇమెయిల్‌కి పంపవచ్చని తెలిపారు సమర్పించిన ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత శాఖల సాంకేతిక నిపుణులతో కూడిన కమిటీ పరిశీలించనుంది మూల్యాంకన సమయంలో కార్యాచరణ ఆవిష్కరణ స్థానిక పదార్థాల వినియోగం ఖర్చు సమర్థత స్థిరత్వం మరియు ప్రతిరూపణ సాధ్యత వంటి అంశాలు పరిగణనలోకి తీసుకోబడతాయని ఆయన పేర్కొన్నారు కమిటీ తీసుకునే నిర్ణయం తుది నిర్ణయంగా పరిగణించబడుతుంది జిల్లాలోని చిన్నారుల అభివృద్ధి భద్రత సృజనాత్మక వాతావరణం విద్యా నాణ్యత పెంపు కోసం అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి అత్యంత ప్రాధాన్యమైందని కలెక్టర్ పేర్కొన్నారు జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్య భావనతో ఆర్కిటెక్టులు ఇంజనీర్లు డిజైన్ నిపుణులు ఈ డిజైన్ ఛాలెంజ్‌లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం జిల్లాలో ఆవిష్కరణాత్మక దృక్పథానికి దోహదం చేసి చిన్నారుల కోసం సురక్షితమైన స్ఫూర్తిదాయకమైన నేర్చుకునే వాతావరణాన్ని సృష్టించడంలో మైలురాయిగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు

# సంగెం భీమలింగేశ్వర స్వామీ పుణ్యక్షేత్రాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తేవాలి

### బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్పల మధు

**భువనగిరి వెలుతురు నవంబర్ 06:**
యాదాద్రి భువనగిరి జిల్లా సంగెం గ్రామంలో ఉన్నటువంటి గౌరీ సమేత శ్రీ భీమలింగేశ్వర స్వామీ పుణ్యక్షేత్రాన్ని ప్రభుత్వం వెంటనే దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోకి తీసుకురావాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్పల మధుగారు పత్రికా ప్రకటన ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సంగెం గ్రామంలో ఉన్నటువంటి త్రివేణి సంఘమ భీమలింగేశ్వర స్వామీ పుణ్యక్షేత్రం చాలా ప్రసిద్ధి చెందిందని వందల సంవత్సరాలు చరిత్ర కలిగి ఉన్న పుణ్యక్షేత్రమని ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి కి చాలా పెద్ద ఎత్తున రాష్ట్ర నలుమూలల నుండి వేలమంది భక్తులు వచ్చి భీమలింగేశ్వరుడిని దర్శనం చేసుకుంటారని తెలిపారు. ఇటీవలే రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఈ భీమలింగేశ్వర



స్వామీ పుణ్యక్షేత్రానికి వచ్చి దర్శనం చేసుకుని ఈ యొక్క పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేస్తానని నిధులు కేటాయిస్తున్నానని చెప్పడం జరిగింది . ఈ కార్తీక పౌర్ణమి కి భక్తులు తాకిడి ఎక్కువ ఉంటుందని సంగెం గ్రామ ప్రజలందరూ కలిసి కొన్ని చందాలు వేసుకొని తాత్కాలిక ఏర్పాట్లు చేయడం జరిగింది. ఎంతో మహిమలు కలిగిన భక్తుల కోరికలు తీర్చే ఈ భీమలింగేశ్వర స్వామీ పుణ్యక్షేత్రానికి శాశ్వతంగా ఉండేటట్లు మౌలిక వసతులు కల్పించి పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని తెలిపారు. ఇంతటి ప్రసిద్ధి కలిగిన పుణ్యక్షేత్రాన్ని వెంటనే ప్రభుత్వం గుర్తించి నిత్యం ఇక్కడ పూజలు జరిగేటట్టు ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా దర్శించుకునే విధంగా అభివృద్ధి జరిగే విధంగా చర్యలు తీసుకుని వెంటనే దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోకి తీసుకువచ్చి ఈయొక్క మహిమాన్విత పుణ్యక్షేత్రాన్ని మరింత ప్రాచుర్యంలోకి తేవాలని తెలిపారు. ముఖ్యమంత్రి ఈ యొక్క పుణ్యక్షేత్ర అభివృద్ధికి ఇస్తానన్న నిధుల కోసం గ్రామ ప్రజలందరితో కలిపి భీమలింగేశ్వర స్వామీ పుణ్యక్షేత్ర అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసుకొని అందరం కలిసి స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ముఖ్యమంత్రి ని కలిసి ఈ యొక్క పుణ్యక్షేత్ర అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

# రాష్ట్ర మాల సంఘాల జేఏసీ కి 20 రిజర్వేషన్ అమలు చేయాలి

**బషీర్ బాగ్ వెలుతురు నవంబర్ 06:**
రాష్ట్ర మహా సంఘాల జేఏసీ తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ పేరుతో గత ఐదు నెలలుగా ఎస్సీలోని 58 కులాలకు జరుగుతున్న తీవ్ర అన్యాయాన్ని, విద్య, ఉద్యోగ, ప్రమోషన్లలో ఎదురవుతున్న నష్టాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ మాందాల భాస్కర్ గారు, తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ గౌరవ చైర్మన్ చెరుకు రాంచందర్ గారు మాట్లాడుతూ. గత ఐదు నెలలుగా తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు వివిధ పార్టీల అధ్యక్షులకు తమకు జరుగుతున్న అన్యాయంపై వినతి పత్రాలు అందజేసినా స్పందన కరువైందని, మాల సమాజానికి జరుగుతున్న అన్యాయం, రిజర్వేషన్ల వర్గీకరణ వల్ల జరుగుతున్న నష్టంపై సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి తమ ఆకాంక్షను, ఆవేదనను తెలియజేయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.ఆరు నెలలుగా గ్రూప్-3లోని మాల, 25 కులాలకు జరుగుతున్న నష్టంపై ఈ పోటీ ఒక నిరసన యుద్ధంగా ఉంటుందని తెలిపారు. మాల సంఘాల జేఏసీ డిమాండ్లు ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని తక్షణమే సవరించాలి మాల సామాజిక వర్గానికి రిజర్వేషన్ శాతం పెంచాలి 20 లోపు రెండు రోస్టర్ పాయింట్లను కేటాయించాలి. సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించిన మందాల భాస్కర్, మాలలపై కక్ష సాధింపు చర్యలో భాగంగానే మాల సామాజిక వర్గ విద్యార్థుల విద్య, ఉద్యోగ అవకాశాలను దెబ్బకొట్టి, వర్గీకరణ ద్వారా మాలలను అన్ని రంగాల్లో నాశనం చేసే పనిలో రేవంత్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై



తీవ్ర విమర్శలు, భవిష్యత్తు కార్యాచరణ అమలుకాని ఆరు గ్యారంటీలు, అబద్ధపు హామీలతో దేశానికి వెన్నెముకైన రైతుల నడ్డి విరిచిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. యూరియా బస్తా కోసం రైతులు రోడ్ల మీదకు వచ్చారు రాష్ట్రంలో ప్రజా పరిపాలన ప్రజల ప్రాణాలను తీసే పరిపాలనగా మారింది. విద్య వ్యవస్థ నిర్వీర్యమైంది, ప్రభుత్వ విద్య, వైద్యం పేదలకు కరువైంది, ప్రభుత్వ దావఖానాలు దివాలా తీస్తున్నాయి రుణమాఫీ, రైతు భరోసా, వృద్ధాప్య పెన్షన్, మహిళలకు ?2500, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం చేతకాని రేవంత్ రెడ్డి.రేవంత్ రెడ్డి పరిపాలన తన సొంత కుటుంబం, అనుచరుల చేతుల్లో ఉన్నట్టు స్పష్టమవుతోంది. ప్రజాస్వామిక వాదులైన మాలలు, జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు కలిసికట్టుగా ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించి, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి నాంది పలకాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన పద్ధతి మార్చుకోకుంటే, రాబోయే రోజులలో లోకల్ బాడీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి మాలలు కంకణం కట్టుకుంటారని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ఈ సమస్యపై తక్షణమే స్పందించకుంటే, కాంగ్రెస్ పార్టీ అంతం మాలల పంతంగా భావిస్తూ తమ నిరసన యుద్ధాన్ని కొనసాగిస్తామని మందాల భాస్కర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ గౌరవ చైర్మన్ చెరుకు రాంచందర్, కన్వీనర్ నల్లాల కనకరాజు, వర్కింగ్ చైర్మన్ మంత్రి నరసింహ గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ బేరా బాలకిషన్, మాల స్టూడెంట్ జేఏసీ చైర్మన్ మాదాసు రాహుల్ రావు, యూత్ ప్రెసిడెంట్ పీవీ స్వామి, రమేష్, ఆవిష్ వర్మ, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి సీజన్ కి ఎరువుల సరఫరాలపై మంత్రి తుమ్మల సమీక్ష సమావేశం

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 06:**
యాసంగి సీజన్ కి సంబంధించిన ఎరువుల సరఫరాలపై రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారులతో గురువారం రోజున మంత్రి తుమ్మల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ గోపి మాట్లాడుతూ.. యాసంగి సీజన్ కోసం 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, 1.45 లక్షల మెట్రిక్ టన్నుల డిఎపి, 7 లక్షల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 0.65 లక్షల మెట్రిక్ టన్నులు ఎమ్ఓపి, 0.60 లక్షల మెట్రిక్ టన్నుల ఎస్ఎస్పి ఎరువులను రాష్ట్రానికి కేటాయించడం జరిగిందని అన్నారు. గౌరవ మంత్రి వర్యుల ఆదేశాలతో రాష్ట్రానికి కేటాయించిన 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో 6 లక్షల మెట్రిక్ టన్నులను అక్టోబర్, నవంబర్ మరియు డిసెంబర్ నెలలలో నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల చొప్పున సరఫరా చేయాల్సిందిగా కోరడం జరిగిందని, దానికి తగ్గట్లుగా నిరంతరము సంబంధిత అధికారులతో సంప్రదిస్తూ రాష్ట్రానికి రావాల్సిన ఎరువులను ముందుగానే తెప్పించే ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రివర్యుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ.. గత సీజన్ లో కేంద్ర ప్రభుత్వాన్ని సీజన్ ప్రారంభం కాకముందే అడిగినా ఎరువులు కేటాయించిన ప్రకారం సరఫరా చేయలేదని గుర్తుచేశారు. ఈ సీజన్ లో అయినా కేంద్రం కేటాయించిన ఎరువులను 60 నుంచి 70 శాతం మేర అక్టోబర్, నవంబర్ మరియు డిసెంబర్ లలో సరఫరా చేసినట్లయితే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంపిణీ చేయవచ్చనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కేటాయించిన ఎరువులలో 70 శాతం వరకు



ముందస్తుగా తెప్పించుకున్నట్టయితే, తరువాత నిరంతరం వచ్చే ఎరువులతో కలిపి రైతులకు అవసరమున్నంత మేరకు, ఏదైతే గత యాసంగి, అంతకుముందు వానాకాలంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంపిణీ చేయగలిగామో అలానే ఈ యాసంగిలో కూడా చేయవచ్చని అధికారులకు సూచించారు. కేంద్రం ప్రభుత్వము అక్టోబర్ మరియు నవంబర్ నెలలకు రాష్ట్ర ప్రభుత్వము కోరినట్లుగా నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల మేర యూరియా కేటాయించిందని, అయితే గత నెలలో ఇంకా 37 వేల మెట్రిక్ టన్నుల యూరియా, ఓడరేవుల నుండి రాష్ట్రానికి చేరుకోవాల్సి ఉందని, ఈ నెలలో ఇప్పటికే 25 వేల మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి చేరుకున్నట్లు, దీంతో 1.88 లక్షల మెట్రిక్ టన్నులు అక్టోబర్ నుండి ఇప్పటివరకు సరఫరా అయినట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1.43 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, 58 వేట టన్నుల డిఎపి, 2.09 లక్షల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఈ బఫర్ నిల్వలు రానున్న రోజుల్లో మరింతగా పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే రైల్వే శాఖ వారు వరంగల్ రేక్ పాయింట్ ను మూసివేసి goods handlings ను చింతలపల్లి పాయింట్ కు మార్చాలని నిర్ణయించడం జరిగిందని, ఇలా ఒక్కసారిగా వరంగల్ రేక్ పాయింట్ ను మూసివేయడం వలన ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఎరువుల సరఫరాలో ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని, కావున 4 నుండి 5 నెలల పాటు అది పూర్తి స్థాయిలో వాడకంలో వచ్చేదాకా వరంగల్ రేక్ పాయింట్ ను కొనసాగించాలని రైల్వే మంత్రి ని లేఖ ద్వారా అభ్యర్థించారు. మరో వైపు నవంబర్ నెల యూరియా సరఫరా ప్రణాళిక ప్రకారం రాష్ట్రానికి 2.00 లక్షల మెట్రిక్ టన్నులను కేంద్ర ఎరువుల శాఖ కేటాయించగా, అందులో 1.29 లక్షల మెట్రిక్ టన్నులు దిగుమతి యూరియా (CIL-1.02 LMT, IPL-0.27 LMT) కాగా, మిగతా 0.71 లక్షల మెట్రిక్ టన్నులు దేశీయ వనరుల నుండి కేటాయించబడ్డాయి. అక్టోబర్ నెలకు సంబంధించి CIL, IPL కంపెనీల నుండి రాష్ట్రానికి రావాల్సిన దిగుమతి యూరియాలో 0.37 లోటు ఏర్పడిందని అన్నారు. రాష్ట్రంలో యూరియా వినియోగం ప్రధానంగా డిసెంబర్ మూడో వారం నుండి ఉంటుందని, ఆ సమయంలో మక్కజొన్న, వరి పంటలతో గరిష్ట స్థాయికి చేరుకుంటుందని, ఈ సమయాలలో ఎరువుల కొరత రాకుండా ఉండటానికి కేంద్రం వెంటనే 0.50 లక్షల మెట్రిక్ టన్నుల దిగుమతి యూరియా కేటాయించడంతో పాటు, CIL ద్వారా త్వరితగతిన రవాణా చేయాలని కేంద్ర రసాయనాలు మరియు ఎరువుల శాఖ మంత్రి ని కోరినట్లు తెలిపారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ఫలితాలలో

# బీజేపీ మొదటి స్థానంలో నిలిచింది.

- బీఆర్ఎస్ మూడో స్థానానికి పరిమితమైంది.
- ప్రస్తుత సర్వేలన్నీ నమ్మదగినవి కావు
- జూబ్లీహిల్స్ ఎన్నికల్లో త్రిముఖ పోటీ ఉంది.
- సోమాజిగూడ లో జరిగిన మీట్ ది ప్రెస్ లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 06:**
కిషన్ రెడ్డి మాట్లాడిన ముఖ్య విశేషాలు ఏమిటంటే జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నికలు జరగబోతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ గెలవలేదు. అయితే 2024 ఎన్నికల్లో బీజేపీ మూడో స్థానంలో నిలిచింది. తరువాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం బీజేపీ మొదటి స్థానంలో నిలిచింది. బీఆర్ఎస్ మూడో స్థానానికి పరిమితమైంది. అనేక సర్వేలు జరుగుతున్నాయి, కానీ అవి ఏవీ నమ్మదగినవి కావు. ఈరోజు హైదరాబాద్ నగరంలో, జూబ్లీహిల్స్‌కి సంబంధించిన ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో మూడు ప్రధాన రాజకీయ పార్టీలు పోటీ పడుతున్న సంగతి అందరికీ తెలిసిందే. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి బిజెపి ఇప్పటివరకు ఎప్పుడూ గెలుపొందలేదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు ఈ ప్రాంతం నుండి బీజేపీ తరపున ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం జరగలేదు. గత శాసనసభ ఎన్నికల్లో మా పార్టీ తరపున పోటీ చేయడం జరిగింది. కానీ ఆ ఎన్నికల్లో ప్రధాన పోటీ రెండు పార్టీల మధ్యే ు ఒకవైపు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజారుద్దీన్ గారు, మరొకవైపు బీఆర్ఎస్ తరపున స్వర్గీయ గోపీనాథ్ గారు. అందువల్ల ఆ సమయంలో బిజెపి థర్డ్ ప్లేస్‌లో నిలిచింది. అయితే, ఆ తరువాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాన పోటీ కాంగ్రెస్ మరియు బీజేపీ మధ్యే జరిగింది. బీఆర్ఎస్ పార్టీ అప్పటికి మూడవ స్థానంలోకి పడిపోయింది. ఇప్పుడు జరుగుతున్న ఉపఎన్నికలు కూడా త్రికోణ పోటీగా ఉన్నాయి. గత అనేక రోజులుగా నేను నియోజకవర్గంలో డోర్ టు డోర్ క్యాంపెయిన్‌లు, గ్రూప్ మీటింగ్‌లలో పాల్గొంటున్నాను. ఓటర్లలో ఇంకా స్పష్టత రాలేదని గమనిస్తున్నాను. వివిధ సంస్థలు సర్వేలు నిర్వహిస్తున్నా ు అవి నమ్మదగినవిగా కనిపించడం లేదు. అందుకే నేను ఆ సర్వేలను విశ్వసించడం లేదు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం చాలా ప్రాధాన్యత కలిగినది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎన్నో సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్‌లో ప్రాతినిధ్యం వహించింది. 2014 తర్వాత బీఆర్ఎస్ పార్టీ నిరంతరంగా 11 సంవత్సరాల పాటు ఈ నియోజకవర్గాన్ని ప్రాతినిధ్యం వహించింది. కార్పొరేటర్లు కూడా ఉన్నప్పటికీ, ఈరోజు చాలామంది ముఖ్యమైన వ్యక్తులు జూబ్లీహిల్స్‌లో గల్లీల్లో తిరుగుతుంటే అభివృద్ధిలో జరిగిన నిర్లక్ష్యాన్ని చూసి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేక బస్తీల్లో ఏడాదంతా డ్రైనేజీ ఓవర్‌ఫ్లో అవుతుంటాయి. రోడ్ల పరిస్థితి దయనీయంగా ఉంది. తాగునీరు పరిశుభ్రంగా లేని పరిస్థితుల్లో డ్రైనేజీ కలుస్తోంది. నెలల తరబడి వీధిలైట్లు పనిచేయకపోవడం సాధారణంగా మారింది. ప్రత్యేకంగా బోరబండ, రహమత్‌నగర్, ఎర్రగడ్డ, యూసుఫ్‌గూడ, షేక్‌పేట్ వంటి ప్రాంతాల్లో గ్రామపంచాయతీ స్థాయి కూడా అభివృద్ధి లేదు. మండల కేంద్రాల స్థాయి సదుపాయాలు కూడా ఈ భాగ్యనగరంలో లేవు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరమని, ఇస్తాంబుల్, సింగపూర్, న్యూయార్క్, వాషింగ్టన్ DCతో పోలుస్తున్నా ు వాస్తవ పరిస్థితి చూస్తే దారుణంగా ఉంది. కొన్ని రోడ్లు వేసి, వాటిపై రంగులు వేసి, కొన్ని ఫ్లైఓవర్లు కట్టినంత మాత్రాన ఇది ఇంటర్నేషనల్ సిటీ అవదు. ఈరోజు ఓల్డ్ సిటీ, గౌలిపుర, మలక్‌పేట్, అంబర్‌పేట్, ముషీరాబాద్, సికింద్రాబాద్, సనత్‌నగర్, బోరబండ ప్రాంతాల్లో పరిస్థితి భయంకరంగా ఉంది. ప్రధాన రోడ్లు కూడా దయనీయంగా ఉండగా, బస్తీల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. గతంలో నేను మొదటిసారి శాసనసభకు ఎన్నికైనప్పుడు GHMCలో మిగులు బడ్జెట్ ఉండేది. కానీ ఇప్పుడు అవినీతి, నిర్లక్ష్యం, బలహీన పాలన కారణంగా పరిస్థితి పూర్తిగా మారిపోయింది. గతంలో GHMC వద్ద డబ్బులు డిపాజిట్‌లుగా ఉండేవి. కానీ ఈరోజు పరిస్థితి ఏమైందంటే ు వీధి లైట్లు వేయడానికి కూడా డబ్బులు లేవు. భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్లు, మా పార్టీ నాయకులు పెద్దఎత్తున ఆందోళనలు చేసిన తర్వాతే, GHMC అధికారులు ఒక్కొక్క కార్పొరేటర్‌కి "మీకు 50 లైట్లు ఇస్తాం, ఎక్కడ వేయాలో చెప్పండి" అనేట్టు పరిస్థితి ఏర్పడింది. భారతీయ పార్టీ తరపున, GHMC ఆఫీస్ ముందు కార్పొరేటర్లు వీధి లైట్ల కోసం తమ సమస్యలను వినిపిస్తూ కన్నీళ్లు పెట్టారు. చిన్న పనులు, రోడ్ల రిపేరింగ్, ప్యాచ్ వర్క్ కోసం రూ.10-20 లక్షల బిల్లులు కూడా సక్రమంగా చెల్లించబడకపోవడంతో కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందిలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్రానికి అత్యధిక రెవెన్యూ హైదరాబాద్ నగరంలో నుండే వస్తుంది, అయినప్పటికీ ప్రధాన సివిక్ సంస్థలైన



GHMC మరియు హైదరాబాదు మెట్రో వాటర్ బోర్డు పద్ధతి తప్పకుండా పనిచేయడం లేదని నిర్ధారణ. కానీ ఈ రెండు సంస్థలు కూడా నిధుల కొరతతో బాధపడుతూ, తమ బాధ్యతలను నిర్వర్తించలేని స్థితిలో ఉన్నాయి. హైదరాబాద్ నగరంలో వ్యవసాయం లేదు, కోఆపరేటివ్ లేదు, ట్రైబల్ శాఖ లేదు, అనేక విభాగాలు లేవు. ప్రజల పౌర సమస్యలను పరిష్కరించే బాధ్యత GHMC, హైదరాబాదు మెట్రో వాటర్ బోర్డు ఈ రెండు సంస్థలదే కానీ ఇవి రెండూ ఆర్థికంగా కుంగిపోయాయి. దాంతో బస్తీల్లో అనేక రకాల సమస్యలు ఉద్భవిస్తున్నాయి. రెవెన్యూ హైదరాబాద్ నుంచే వస్తున్నప్పటికీ, నగర పరిస్థితి మాత్రం దయనీయంగా ఉంది. జూబ్లీహిల్స్ ప్రాంతం కూడా ఈ నిర్లక్ష్యానికి ప్రతిబింబంలా మారింది. ఇప్పుడు ఈ ఎన్నికల్లో ప్రచార సరళి చూస్తే ు రెండు సంవత్సరాల క్రితం వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ, అలాగే ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ు ఈ రెండు పార్టీలు వెనుకబడిన పరిస్థితికి సమానంగా బాధ్యత వహించాలి. ఈ ఉపఎన్నిక ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ మా ఇచ్చిన ఆరు గ్యారంటీలు, వందల సబ్-గ్యారంటీలపై ఎక్కడా సమాధానం చెప్పడం లేదు. ప్రజలకు ఇచ్చిన హామీలపై ఒక్క మాట కూడా చెప్పక, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగత విమర్శలకే పరిమితమవుతున్నారు. ఈ విమర్శలు మజ్లిస్ పార్టీ మెప్పు పొందడానికేనని స్పష్టంగా కనిపిస్తుంది. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ కూడా "మేము వేల కోట్ల రూపాయలు జూబ్లీహిల్స్‌లో ఖర్చు పెట్టాం" అని ప్రచారం చేస్తోంది. కానీ బోడబండలో పరిస్థితి ఏమిటి? రోడ్లు లేని స్థితి, డ్రైనేజ్ సమస్యలు ఇంకా అలాగే ఉన్నాయి. బీఆర్ఎస్ పార్టీ "11 సంవత్సరాల్లో జూబ్లీహిల్స్‌పై వేలాది కోట్లు ఖర్చు చేశాం" అని చెబుతోంది. కానీ వాస్తవం భిన్నం. గ్రామాల నుంచి వచ్చిన లేదా ఇతర పార్టీల వర్గాలకు చెందిన వారు కూడా చెబుతున్నారు: "ఒక గ్రామ పంచాయతీ స్థాయి అభివృద్ధి కూడా ఇక్కడ లేదు. మండల కేంద్రం స్థాయి సదుపాయాలు బస్తీల్లో లేవు." పాదయాత్రలో ప్రజలకు కనిపించే మొదటి దృశ్యం డ్రైనేజ్ ఓవర్‌ఫ్లోలు, చెత్త గుంతలు, దుర్వాసన. ఇది భాగ్యనగరంలో నిజమైన పరిస్థితి. భారతీయ జనతా పార్టీ మాత్రం తన ప్రచారాన్ని బలంగా కొనసాగిస్తోంది. ప్రజల్లో బిజెపి కి మంచి స్పందన వస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన హామీలకు ఏమైంది? గత ఎన్నికల సమయంలో చెప్పిన ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి? ఏ హామీలు అమలయ్యాయి? కాంగ్రెస్ పార్టీ డిసెంబర్ 24లోపు అన్ని గ్యారెంటీలు అమలు చేస్తాం అని చెప్పి పత్రికల్లో పెద్ద ప్రకటనలు ఇచ్చారు. ప్రత్యేకించి "రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తాం" అని కాంగ్రెస్ పార్టీ ఫ్రంట్ పేజీ అడ్వర్టైజ్ మెంట్లు ఇచ్చింది. కానీ ఆ హామీలలో ఒక్కటీ నెరవేర్చలేదు. డిసెంబర్ 2024లోపల జాబ్ క్యాలెండర్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పింది. ఎప్పుడు, ఏ ఉద్యోగాలు భర్తీ చేస్తామో స్పష్టంగా ప్రకటిస్తామని చెప్పింది. కానీ ఆ రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడ పోయాయి? ఆ జాబ్ క్యాలెండర్ ఎక్కడ మాయమైందో కూడా ఇప్పటివరకు ఎవరికీ తెలియదు. ఇప్పుడు రెండు సంవత్సరాలు పూర్తవుతున్నాయి - కానీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు. ఇక మరో హామీ- ప్రతి పెళ్లి చేసుకున్న అమ్మాయికి ఒక తులం బంగారం ఇస్తామని చెప్పారు. కానీ ఇప్పటివరకు ఒక్క పేద కుటుంబానికి కూడా అది అందలేదు. ప్రభుత్వము మహిళలకు రూ.2,500 సాయం అందిస్తామని హామీ ఇచ్చింది, కానీ ఈరోజు వరకు పథకం ప్రారంభం కాలేదు. కేంద్ర ప్రభుత్వం పొదుపు సంఘాల (SHGs) కోసం బ్యాంకుల ద్వారా 20 లక్షల వరకు రుణాలు అందిస్తోంది. మునుపు ఈ రుణ పరిమితి ఒక్క లక్ష నుంచి మొదలై, తర్వాత 3 లక్షలు, 5 లక్షలు, 10 లక్షలు ు ఇప్పుడు 20 లక్షల వరకు పెంచబడింది. వడ్డీ భరించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత వహించాలి. కాని గతంలో డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం లానే BRS ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తోంది. డిగ్రీ విద్యార్థులకు స్కూటీలు ఇస్తాం అని పెద్ద ఎత్తున ప్రకటించారు. కానీ రెండు సంవత్సరాలుగా వస్తున్నా ు ఒక్క అమ్మాయికి కూడా స్కూటీ రాలేదు. నిరుద్యోగులకు సంబంధించి ు మొదటి ఏడాదిలోనే లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం అన్నారు. ఇవ్వకపోతే నిరుద్యోగులకు నెలకు రూ.4,000 భృతి ఇస్తాం అని రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి కలిసి అశోక్ నగర్ లైబ్రరీ దగ్గర నుంచి ప్రకటించారు. అనేక రకాల హామీలు ఇచ్చారు ు కానీ వాటిలో ఒక్కటీ అమలు కాలేదు. ఉద్యోగాల విషయంలోనూ, నిరుద్యోగుల సాయం విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. గతంలో టీఆర్ఎస్ పార్టీ నిరుద్యోగ యువతను ఎలా మోసం చేసిందో, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా అదే మార్గంలో నడుస్తోంది. ప్రభుత్వం "కొత్త పెన్షన్లు ఇస్తాం, ఉన్న వాటిని ?2,000 నుండి ?4,000కు పెంచుతాం" అని ప్రకటించినప్పటికీ, ఇప్పటివరకు ఒక కొత్త పెన్షన్ కూడా మంజూరు కాలేదు. వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పెన్షన్లను పెంచుతామని చెప్పినా, వాస్తవంలో ఒక రూపాయి కూడా పెరగలేదు. మేనిఫెస్టోలో దివ్యాంగుల పెన్షన్ రూ. 6,000 చేస్తాం అని హామీ ఇచ్చినా, అది ఇంకా అమలులోలేదు. చదువుకున్న విద్యార్థుల కోసం రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ ఇప్పటివరకు ఒక్క కార్డు కూడా విడుదల కాలేదు. దళితులకు ప్రతి కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థిక సహాయం ఇస్తామని చెప్పారు - కానీ ఒక్క కుటుంబానికీ ఈరోజు వరకు రూపాయి కూడా అందలేదు. బీసీల సంక్షేమం కోసం రూ.1 లక్ష కోట్లు కేటాయిస్తామని, బీసీ డిక్లరేషన్‌లో ఘనంగా ప్రకటించారు. కానీ ఆ డిక్లరేషన్ ఇప్పటికీ అమలు దిశగా కదలలేదు. ఇలా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అనేక హామీల్లో ఒక్కటీ నెరవేర్చలేదు. ఇవన్నీ జూబ్లీహిల్స్, హైదరాబాద్ నగరానికి సంబంధించిన అంశాలే. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలవకపోతే సన్న బియ్యం ఆగిపోతుంది, ఫ్రీ బస్సు ఆగిపోతుంది" అని ప్రజలను బెదిరించే రీతిలో మాట్లాడారు. అయితే సన్న బియ్యం పథకం కేవలం రాష్ట్ర పథకం కాదు ు ప్రతి కేజీకి రూ.42 కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది, రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.15 మాత్రమే ఇస్తుంది. అప్పుడు ఈ స్కీమ్ ఎలా ఆగిపోతుంది? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న ప్రధానమంత్రి ఉచిత ధాన్య పథకం (PM Gareeb Kalyan Anna Yojana) కింద 83 కోట్ల మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారు. కరోనా కాలం నుంచి ఈ పథకం ప్రారంభమై, ఇప్పటికీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు దాన్ని కొనసాగిస్తున్నారు. ప్రపంచంలోనే ఇదే పెద్దతమ ఉచిత ఆహార ధాన్య పంపిణీ పథకం. ఏ మతం, ఏ కులం, ఏ భాష, ఏ ప్రాంతానికి తేడా లేకుండా, అన్ని వర్గాల ప్రజలకు ఈ పథకం దోహదపడుతోంది. అయితే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఓడిపోతే ఈ పథకం ఎలా ఆగిపోతుందో రేవంత్ రెడ్డి చెప్పాలి. ప్రతి నెలా ప్రతి పేద కుటుంబానికి సగటున రూ.208 విలువైన బియ్యం కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. ఇది మోడీ ప్రభుత్వమే నిర్వహిస్తున్న పథకం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ ప్రశ్నకు "ఫ్రీ బస్" అనే సమాధానమే చెబుతోంది ు నిరుద్యోగ భృతి అడిగినా, పెన్షన్ అడిగినా, విద్యా రుణాలు అడిగినా ు సమాధానం ఒకటే "ఫ్రీ బస్"! ఈ విధంగా ప్రజా సమస్యలకు నిజమైన పరిష్కరించకుండా, మాయ మాటలతో తప్పుదోవ పట్టిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. 2014 నుండి 11 సంవత్సరాల పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. అయితే వారు అభివృద్ధిపట్ల పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. నియోజకవర్గంలోని అనేక బస్తీల్లో 365 రోజులు పొంగిపొర్లే డ్రైనేజీలు, వెలగని వీధి దీపాలు, పరిశుభ్రమైన తాగునీరు లేకపోవడం వంటి సమస్యలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. హైదరాబాద్‌ను సింగపూర్, ఇస్తాంబుల్‌గా మార్చుతామని బీఆర్ఎస్ హామీ ఇచ్చింది. కానీ నిజానికి ఏమైంది? కొన్ని రోడ్లకు రంగులు వేసి అదే అభివృద్ధి అని చూపించారు. బీజేపీ కార్పొరేటర్లు ప్రశ్నిస్తే స్పందన ఇవ్వలేదు. పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం లేదు. వారు తమ బిల్లుల కోసం దర్నాలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. నగరంలోని ప్రధాన పౌర సంస్థలైన జీహెచ్ఎంసీ, హైదరాబాదు మెట్రో వాటర్ బోర్డు వంటి సంస్థలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయి. హైదరాబాద్‌లో అనేక విభాగాలు కూడా లేవు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ వెనుకబాటుకు గురైంది. కాంగ్రెస్ పార్టీ చెప్పిన 6 గ్యారంటీల గురించి ఎక్కడా ప్రస్తావించటం లేదు. వ్యక్తిగత విమర్శలకే పరిమితమైన రేవంత్ రెడ్డి, కేవలం మజ్లీస్ మెప్పు పొందడం కోసం మాత్రమే పని చేస్తున్నారు. బీఆర్ఎస్ వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినట్టు చెబుతోంది ు కానీ అభివృద్ధి ఎక్కడుంది? గ్రామ, మండల స్థాయి అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కనిపించడం లేదు. కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల్లో ఎన్ని హామీలు నెరవేర్చింది? 2024 డిసెంబర్ లోపు 6 గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి మాట తప్పింది.

జాబ్ క్యాలెండర్ ఎక్కడ?
మహిళలకు ఇస్తామన్న రూ.2,500 సహాయం ఎక్కడ?
పావుల వడ్డీ రుణాలు, తులం బంగారం హామీ ఎక్కడ మాయమైంది?
నిరుద్యోగులకు ఇస్తామన్న రూ.4,000 నిరుద్యోగ భృతి ఏమైంది?
ఈ ప్రశ్నలకు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి.
కొత్త పెన్షన్లు ఎందుకు ఇవ్వడం లేదు?
పెన్షన్‌ను రూ.4,000కు పెంచుతామని చెప్పిన హామీ ఏమైంది?
జూబ్లీహిల్స్ అభివృద్ధికి బీజేపీ ఒక్కటే ప్రత్యామ్నాయం.

కరోనా సంక్షోభం నుండి సుమారు 80 కోట్ల మంది పేద ప్రజలకు మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు ఉచితంగా బియ్యాన్ని అందిస్తున్నారు. ఇదిలా ఉండగా, 'కాంగ్రెస్ పార్టీ ఓడిపోతే సన్న బియ్యం రావు' అంటూ ఓటర్లను భయపెట్టడం ఎంతవరకు సమంజసమో తెలంగాణ ముఖ్యమంత్రి ఆలోచించాలి. కాంగ్రెస్ పార్టీ ప్రతి సమస్యకు పరిష్కారంగా కేవలం ఉచిత బస్సు ప్రయాణాన్ని మాత్రమే చూపుతోంది.

1. హైదరాబాద్‌లో కేంద్రం భారీ మౌలిక వసతుల కల్పన:

హైదరాబాద్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక సహాయ సహకారాలు అందిస్తోంది. ముఖ్యంగా: రీజినల్ రింగ్ రోడ్డు (RRR): ఆర్.ఆర్.ఆర్. (RRR) మొదటి దశ నిర్మాణానికి రూ. 15,627 కోట్ల అంచనాతో డీపీఆర్ (DPR) తయారైంది. కేంద్ర కేబినెట్ దీనిని త్వరలో ఆమోదించనుంది.

ఫ్లై ఓవర్లు/ఎలివేటెడ్ కారిడార్‌లు:
అంబర్‌పేట ఫ్లైఓవర్: రూ. 410 కోట్లు.
ఉన్నల్ ఎలివేటెడ్ కారిడార్: రూ. 627 కోట్లు.
ఆరంఘర్ 6-లైన్ రోడ్డు: రూ. 387 కోట్లు.
కూకట్‌పల్లి - బీహెచ్ఈఎల్ ఫ్లైఓవర్: రూ. 136 కోట్లు.

2. రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు జరుగుతున్నాయి, 46 శాతం పనులు పూర్తయ్యాయి.
చార్లపల్లి రైల్వే స్టేషన్: రూ. 430 కోట్లతో నిర్మించాం.
నాంపల్లి రైల్వే స్టేషన్: రూ. 350 కోట్లతో అభివృద్ధి.
కాచిగూడ రైల్వే స్టేషన్: రూ. 424 కోట్లు.
లింగంపల్లి రైల్వే స్టేషన్: రూ. 310 కోట్లు.
బేగంపేట రైల్వే స్టేషన్: రూ. 23 కోట్లతో ఆధునికీకరణ పనులు పూర్తి. (ఇక్కడ మహిళా సిబ్బంది మాత్రమే పనిచేసే స్టేషన్‌గా దీనిని తీర్చిదిద్దుతున్నాం).
ఎంఎంటీఎస్ (MMTS) స్టేషన్ల పనులు:
హఫీజ్‌పేట రైల్వే స్టేషన్: పనులు జరుగుతున్నాయి.
హైటెక్ సిటీ రైల్వే స్టేషన్: 80 శాతం పనులు పూర్తయ్యాయి.
ఉప్పులగూడ రైల్వే స్టేషన్: రూ. 26 కోట్లతో పనులు జరుగుతున్నాయి.
మలక్‌పేట రైల్వే స్టేషన్: రూ. 36 కోట్లతో పనులు జరుగుతున్నాయి.
మల్కాజిగిరి రైల్వే స్టేషన్: రూ. 27 కోట్లతో పనులు జరుగుతున్నాయి.
ఉందానగర్ (రూ. 12 కోట్లు), యాకత్‌పురా రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.
హైదరాబాద్ నుండి 5 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. గోవా, జోధ్‌పూర్ వరకు నూతన రైళ్లు ప్రారంభమయ్యాయి.
MMTS ఫేజ్ 2 పనులు పూర్తయ్యాయిబీ దీనిని ప్రధానితో ప్రారంభించుకున్నాం.
యాదాద్రికి కూడా రూ. 436 కోట్లతో MMTS సేవలు ప్రారంభించుకోబోతున్నాం.

3. జాతీయ స్థాయి సంస్థలు (టెక్నాలజీ, రీసెర్చ్):

కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో అనేక ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి సంస్థలను ఏర్పాటు చేసింది/చేస్తోంది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రైల్వే ఫైనాన్స్ అండ్ మేనేజ్‌మెంట్ (IIRFM): రూ. 100 కోట్లతో ప్రారంభించాము. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రైల్వే కవచ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ రూ. 294 కోట్లతో ప్రారంభించబోతున్నాము. సివిల్ ఏవియేషన్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (CARO): రూ. 353 కోట్లతో ప్రారంభించబోతున్నాము. నేషనల్ యానిమల్ రిసోర్స్ ఫెసిలిటీ ఫర్ బయోమెడికల్ రీసెర్చ్ సెంటర్: జీనోమ్ వ్యాలీలో ప్రారంభించాము. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (NIPER): రూ. 346 కోట్లతో ప్రారంభించాము. నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (NCDC) మరియు సీఎస్ఐఆర్ - ఐఐసీటీ (CSIR-IICT) పెట్రో కెమికల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభించాం. నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ కింద రెండు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ యూనిట్లను ప్రారంభించాం. ఐసీఏఆర్ (ICAR) లో గ్లోబల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఫర్ మిల్లెట్స్ ('శ్రీ అన్న' సెంటర్) ప్రారంభం. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ మరియు బేగంపేటలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (NIELIT) సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభించాం. సెంటర్ ఫర్ కాంపోజిషనల్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ మెటీరియల్స్ ప్రారంభమైంది.

4. ఆరోగ్యం, విద్య, సంస్కృతి , ఇతర ప్రాజెక్టులు:

ఈఎస్ఐ మెడికల్ కాలేజీని ప్రారంభించుకున్నాం. ఎయిమ్స్ (AIIMS): రూ. 1,366 కోట్లతో బీబీనగర్లో నూతన భవన నిర్మాణం జరుగుతోంది. వచ్చే ఏడాది దీన్ని మోదీ గారి చేతుల మీదుగా ప్రారంభించుకోబోతున్నాం. ఉస్మానియా యూనివర్సిటీలో కొత్తగా ఎస్సీ, ఎస్టీ బాలికల హాస్టల్స్ నిర్మాణం. ఖేలో ఇండియా స్పోర్ట్స్ నిర్మాణాలు జరుగుతున్నాయి. రాంజీ గోండు ట్రైబల్ మ్యూజియం అబిడ్స్లో ప్రారంభించుకోబోతున్నాము. న్యూ మింట్ మ్యూజియం, నేషనల్ ఎపిగ్రాఫిక్ మ్యూజియం మరియు తెలంగాణ లిబరేషన్ వర్చువల్ మ్యూజియం పనులు జరుగుతున్నాయి. తార్నాకలో నేషనల్ సైన్స్ సిటీ సెంటర్ రూ. 436 కోట్లతో ఏర్పాటు చేసుకోబోతున్నాము. ఔటర్ రింగ్ రైలు సర్వేకు రూ. 14 కోట్లు కేటాయించడం జరిగింది. హైదరాబాద్ మెట్రోకు కేంద్రం రూ. 1,456 కోట్లు మంజూరు చేసింది (మొదటి దశలో రూ. 1,196 కోట్లు ఇచ్చింది). బస్తీ దవాఖానాలకు కూడా కేంద్రం నిధులు అందిస్తుంది. మహిళలకు సంబంధించిన ఆరు ఏటీఐ (ATI) స్కిల్ సెంటర్లలో ఒకటి హైదరాబాద్‌లో ఏర్పాటు చేశాము. ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ సిటీ అభివృద్ధికి మరియు తెలంగాణలో అనేక సంస్థల స్థాపనకు కృషి చేస్తోంది. ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నికల అనంతరం నన్ను మీట్ ది ప్రెస్ కార్యక్రమానికి ఆహ్వానించినందుకు పెద్దలందరికీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిపే లక్ష్యంగా దేప భాస్కర్ రెడ్డి ప్రచారం

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం దేప

**జూబ్లీహిల్స్ వెలుతురు నవంబర్ 06:**
గురువారం రోజున మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి %ఖూ=% గారి ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని సీనియర్ నాయకులు పీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి ధీమా వ్యక్తం



చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్లారెడ్డి గూడ మరియు పలు కాలనీల్లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నరు వారితో పాటు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నేతలతో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి, సామిడి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి ఓటేయాలని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.కుల మత వర్గాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కానీ దేశ వ్యాప్తంగా కూడా లౌకిక వాదానికి కట్టుబడి ఉండే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మద్దతుగా జూబ్లీహిల్స్ ఓటర్లు నిలబడాలని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటర్లు నీరాజనం పలుకుతున్నారని వారు తెలిపారు. బిఆర్ఎస్,



బిజెపి ఒక్కటై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడించడానికి కుట్ర జరుగుతోందని వారు ఆరోపించారు. ఎవ్వరూ ఎన్ని కుట్రలు చేసిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి ఉప ఎన్నికల్లో పట్టం కట్టడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేశ్వర మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సిహెచ్ యాదయ్య మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్స్ ధరవత్ స్వామి నాయక్, నక్క బాలకృష్ణ, మల్లేష్ యాదవ్ ఇంద్ర కంటి రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ కు అపార్ట్ మెంట్ వాసులు తరలి రావాలి

**గ్రామీణ ప్రాంతాల్లో మాదిరి పోలింగ్ పర్సంటేజ్ పెరగాలి**

**హైదరాబాద్ విశ్వ నగర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించాలి**

**సీఎం రేవంత్ రెడ్డి కి మద్దతుగా జూబ్లీ హిల్స్ ఓటర్లు చారిత్రక తీర్పు ఇవ్వాలి**

**ఎల్లారెడ్డి గూడ కమ్మ సంఘం ఆత్మీయ సమావేశంలో మంత్రి తుమ్మల**



**జూబ్లీహిల్స్ వెలుతురు నవంబర్ 06:** జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో విద్యావంతులు అపార్ట్ మెంట్ వాసులు తరలి వచ్చి పోలింగ్ నాడు ఓటు హక్కు వినియోగించుకోవాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. గురువారం నాడు మధురానగర్ ఎల్లారెడ్డి గూడ కమ్మ సంఘం ఆత్మీయ సమావేశంలో



పాల్గొన్న మంత్రి తుమ్మల మాట్లాడుతూ అపార్ట్ మెంట్ వాసులు ఓట్లు వేయరనే అపవాదు ఉంది,గ్రామీణ ప్రాంతాల్లో మాదిరి పోలింగ్ పర్సంటేజ్ పెరిగేలా అపార్ట్ మెంట్ వాసులు విద్యావంతులు పోలింగ్ కు తరలి రావాలని మంత్రి తుమ్మల కోరారు. హైదరాబాద్ విశ్వ నగరంగా మార్చాలనీ సీఎం రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారు,గత ప్రభుత్వంలో అవినీతి అరాచకం రాజ్యమేలాయనీ ప్రశాంతమైన హైదరాబాద్ కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వానికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని మంత్రి తుమ్మల కోరారు. ఈ సమావేశం లో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు స్థానిక నేతలు పాల్గొన్నారు.

## ప్రజల స్పందన ఎంతో ఉత్సాహభరితంగా, విశ్వాసపూర్వకంగా ఉంది

- **ఇది నవీన్ కుమార్ యాదవ్ నాయకత్వంపై ప్రజల విశ్వాసం, అభివృద్ధి పట్ల ఆయన కట్టుబాటుకు నిదర్శనం**
- **డా. రేఖ బోయలపల్లి ఉపాధ్యక్షురాలు తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్**





**జూబ్లీహిల్స్ వెలుతురు నవంబర్ 06:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు గురువారం రోజున జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో పాల్గొనడం నాకు ఆనందంగా ఉంది. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ ఆయన తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్, అలాగే ప్రఖ్యాత సినీ నటుడు హీరో సుమన్ సమక్షంలో కళ్యాణి నగర్ మరియు మధుర నగర్ ప్రాంతాలలో ప్రచారం నిర్వహించాం.ప్రజల స్పందన ఎంతో ఉత్సాహభరితంగా, విశ్వాసపూర్వకంగా ఉంది. ఇది నవీన్ కుమార్ యాదవ్ నాయకత్వంపై ప్రజల విశ్వాసం, అభివృద్ధి పట్ల ఆయన కట్టుబాటుకు నిదర్శనం. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రజలను కలుసుకుని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మహిళా – పేదల అభివృద్ధి కార్యక్రమాలు వివరించాం. ప్రజలందరికీ మన మనస్ఫూర్తి విజ్ఞప్తి – జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం, కాంగ్రెస్ పార్టీ విజయానికి, నవీన్ కుమార్ యాదవ్ ని గెలిపించండి!

## రెండేళ్లలో చేసిన అభివృద్ధిని చూసి ఓటేయండి

- **అభివృద్ధి ఆగొద్దంటే కాంగ్రెస్ కు ఓటు వేయండి**
- **బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే ప్రజలకు ఏం చేయలేదు**
- **జూబ్లీహిల్స్ లో గెలిచి ఏం సాధిస్తారు**
- **బీఆర్ఎస్ ను నమ్మి మోసపోవద్దు**
- **కేసీఆర్ పాలనలో రికార్డు స్థాయిలో అప్పులు**
- **రహమత్ నగర్ ఇంటింటి ప్రచారంలో మంత్రి జూపల్లి కృష్ణారావు**

**జూబ్లీహిల్స్ వెలుతురు నవంబర్ 06:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా రహమత్ నగర్ డివిజన్ లో పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడపగడప కు తిరుగుతూ మహిళలను, వృద్దులను



ఆప్యాయంగా పలకరిస్తూ.. యోగాక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గతంలో బీఆర్ఎస్ ఓటు వేస్తే చేసింది శూన్యమని, కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే ప్రజలకు ఏం చేయలేదని , ఇప్పుడు ఏం చేస్తారని , వారికి ఓటు వేస్తే వృధా అవుతుందని వెల్లడించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

## ఓటమి భయంతోనే బీఆర్ఎస్ నేతల దాగజారుడు మాటలు

- **జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం ఖాయం: మంత్రి జూపల్లి**





జూబ్లీహిల్స్ వెలుతురు నవంబర్ 06: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమి భయంతోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ నేతలు దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఎర్రగడ్డ డివిజన్ లోని మూసాపేటలో ఓ ఫంక్షన్ హాల్ లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో స్థిరపడ్డ కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్లతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజల అకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని, అధికారంలోకి వచ్చిన రేండేళ్లలోనే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేశారన్నారు. ఉమ్మడి పాలనలో ఏ ముఖ్యమంత్రి చేయని అప్పులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేశారని, ఆయన చేసిన రూ. 8 లక్షల కోట్ల అప్పులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడాదికి రూ. 75 కోట్ల వడ్డీలు చెల్లిస్తుందని చెప్పారు. సీయం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ వ్యాఖ్యలు బావదారిద్ర్యం, దివాలాకోరుతనాన్ని చాటుతున్నాయని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, వేల కోట్ల రూపాయలు అడ్డగోలుగా దోచుకున్నారని






ధ్వజమెత్తారు. ఆరాచక పాలన చేసిన కేసీఆర్ కుటుంబానికి ఓటు అడిగే హక్కు లేదని తేల్చి చెప్పారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు ఉందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి నీవీన్ యాదవ్ కు ఓటు వేయడమే కాకుండా.. ఇంటింటికి తిరుగుతూ.. నవీన్ యాదవ్ కు మద్దతుగా నిలబడి ఓట్లు వేయించాలని కోరారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమైందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీయే విజయం సాధిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## ఈగిల్ వ్యవస్థతో గంజాయి రహిత ఎపి

- **దాడులతో మారుతున్న పరిస్థితులు**
- **డ్రగ్స్, గంజాయిలకు వ్యతిరేకంగా ప్రచారం**
- **పట్టుబడ్డ గంజాయి స్మగ్లర్ జగన్ అనుచరుడు**
- **వివరాలు వెల్లడించిన హోంమంత్రి అనిత**



**అమరావతి,నవంబర్6( వెలుతురు):** ఈగల్ వ్యవస్థను స్థాపించాక ఏడాదిన్నరలో రాష్ట్రాన్ని జీరో గంజాయిగా మార్చామని హోంమంత్రి అనిత తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామని అన్నారు. మంగళగిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే నినాదాన్ని స్కూల్ స్థాయిలోకి తీసుకెళ్తున్నట్లు చెప్పారు. గతంలో గంజాయికి బానిసగా మారిన పిల్లలను చూసి తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారన్నారు. యువత భవిష్యత్తుకు భరోసా కల్పించాలనే ఈగల్ వ్యవస్థను తీసుకొచ్చినట్లు వివరించారు. డ్రగ్స్ వల్ల వచ్చే అనర్థాలు, కేసుల్లో ఇరుక్కుంటే వచ్చే నష్టాలేంటో అవగాహన కల్పిస్తున్నాం. యువత భవిష్యత్తుపై మాట్లాడే హక్కు జగన్‌కు లేదు. డ్రగ్స్ దందా చేసిన వాళ్లకు ఆయన ఒత్తాసు పలుకుతున్నారా? మాదకద్రవ కేసులో అడ్డంగా దొరికిన కొండారెడ్డి నేతృత్వంలో జగన్ శిక్షణ కార్యక్రమాలా? అతడిని పార్టీ నుంచి సస్పెండ్ చేయకుండా విద్యార్థులతో సమావేశాలా అని ప్రశ్నించారు. 2019–24 మధ్య దేశంలో గంజాయి ఎక్కడ దొరికినా దాని మూలాలు ఏపీలో ఉన్నాయని చెప్పుకొనే పరిస్థితి. అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్‌దని మండిపడ్డారు. స్కూల్ పిల్లల బ్యాగ్‌ల్లోకి కూడా దాన్ని చేర్చిన ఘనత ఆయనది. డ్రగ్స్, గంజాయిపై వైకాపా హయాంలో ఒక్క సమీక్ష అయినా చేశారా? కానీ సీఎం చంద్రబాబు దీని నిర్మూలనకు ఆరుగురు మంత్రులతో ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేశారు అని అనిత తెలిపారు. వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రెడ్డి.. ఇటీవల డ్రగ్స్ వాడుతూ ఈగల్ టీంకు పట్టుబడ్డారు. ఈ క్రమంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, కొండారెడ్డి కలిసి ఉన్న ఫోటోలను హోంమంత్రి వంగలపూడి అనిత గురువారం మీడియాకు విడుదల చేశారు. ఈ క్రమంలో వైసీపీ నేతలపై హోంమంత్రి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వైసీపీ నేతలు డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నారంటూ మండిపడ్డారు. డ్రగ్స్, గంజాయి ఏపీలో లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డ్రగ్స్ వద్దు బ్రో అని కూటమి ప్రభుత్వం అంటుంటే... వైసీపీ నేతలు డ్రగ్స్ కావాలి బ్రో అంటున్నారంటూ కామెంట్స్ చేశారు. ఈగల్ వ్యవస్థను ప్రారంభించాక యువత డ్రగ్స్ వాడకం తగ్గించిందన్నారు. విశాఖ వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డి డ్రగ్స్ వాడుతూ ఈగల్ టీంకు దొరికిపోయారని తెలిపారు. కొండారెడ్డి యువతకు డ్రగ్స్ ఇచ్చి పాడు చేస్తుంటే జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కొండారెడ్డిని పార్టీ నుంచి జగన్ ఎందుకు సస్పెండ్ చేయలేదని నిలదీశారు. డ్రగ్స్ వాడే వాళ్లకి పార్టీలతో సంబంధం లేదన్నారు. యూనివర్సిటీ విద్యార్థులకు కొండారెడ్డి డ్రగ్స్ ఇస్తున్నాడని తెలిపారు. తప్పు చేస్తే ఏ పార్టీ వ్యక్తి అయినా చర్యలు తీసుకుంటామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

## వైసిపి హయాంలో గంజాయి అడ్డాగా విశాఖ

- **డ్రగ్స్‌తో పట్టుబడిన వైసిపి యువనేత కొండారెడ్డి**
- **అతడిపై ఎందుకు చ ర్యలు తీసుకోలేదన్న పట్టాభి**



**విశాఖపట్నం,నవంబర్ 6( వెలుతురు):** జగన్ హయాంలో విశాఖను డ్రగ్స్ అడ్డాగా మార్చారని వైసీపీపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో గంజాయి కంటైనర్, పెద్ద ఎత్తున గంజాయి దొరికేవన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ నేతల అరాచకాలు ఆగడం లేదని... విశాఖలో వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రెడ్డి డ్రగ్స్‌తో పట్టుబడ్డారని అన్నారు. వైసీపీ యువజన విభాగం డ్రగ్స్ ముఠాగా మారిందని.. రెడ్ హ్యాండెడ్‌గా కొండా రెడ్డి దొరికారంటూ వ్యాఖ్యలు చేశారు. కొండారెడ్డి దొరకగానే వైసీపీ నేతలు ఏవేవో మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇప్పటి వరకు కొండారెడ్డిపై జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ విషయంలో గుడివాడ అమర్నాథ్ కూడా స్పందించాలని డిమాండ్ చేశారు. వైసీపీ నేతలు రేవ్ పార్టీ చేసుకున్నట్లు సమాచారం వచ్చిందని... విచారణ జరిపిస్తామని అన్నారు. వైసీపీ నేతలు యువతకు డ్రగ్స్ సరఫరా చేసి.. రప్పా రప్పా రాజకీయాలు చేయాలని అనుకుంటారా అంట్కూ ÷ర్ అయ్యారు. డ్రగ్స్‌పై కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని.. ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. విశాఖలో కానీ, ఎక్కడైనా సరే.. ఎవరైనా డ్రగ్స్ సరఫరా చేస్తే కఠిన చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వచ్చిందంటే అంతా చంద్రబాబు కృషి వలనే అని అన్నారు. డేటాకి మైండ్ అప్లై చేస్తే... ఏఐ అని జగన్ అంటారా ? ఆయన ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియట్లేదు అంటూ ఎద్దేవా చేశారు. మొదట గూగుల్ సెంటర్‌ను వైసీపీ నేతలు వ్యతిరేకించారని.. అందరూ ఉమ్ము వేస్తే ఇప్పుడు సమర్థిస్తున్నారని పట్టాభి వ్యాఖ్యలు చేశారు. పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామిక వేత్తలు విశాఖకు వస్తున్నారని పట్టాభి అన్నారు. విశాఖలో 14, 15 తేదీల్లో సీఐఐ భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లను సమీక్షించామని తెలిపారు. ఈ సమ్మిట్‌ను విజయవంతం చేయడానికి జీవీఎంసీ అద్భుతంగా పనిచేస్తోందని.. మేయర్ పీలా శ్రీనివాసరావును అభినందిస్తున్నామన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఈ సదస్సును నిర్వహిస్తున్నామని.. మూడు వేల మందికిపైగా ప్రతినిధులు వస్తారని చెప్పారు. పది లక్షల కోట్ల ఒప్పందాలు జరుగుతాయని.. ఏడున్నర లక్షల ఉద్యోగాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ సదస్సు ద్వారా జీరో వేస్ట్ కాన్సెప్ట్‌కు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో ఎక్కడా ఎ÷–లాస్టిక్ లేకుండా చూస్తున్నామని.. క్లే బాటిల్స్‌ను ఉపయోగిస్తున్నామని కొమ్మారెడ్డి పట్టాభి వెల్లడించారు.

## డిస్పీలకు శిక్షణ కార్యక్రమం

- **ప్రారంభించిన డిజిపి శివధర్ రెడ్డి**

**హైదరాబాద్,నవంబర్ 6( వెలుతురు):** గ్రూప్ 1లో ఎంపికైన 115 మంది డీఎస్పీలకు ట్రైనింగ్ కార్యక్రమం ప్రారంభమైంది. గురువారం ఉదయం డీజీపీ శివధర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. టీజీపీఏకు చేరుకున్న డీజీపీకి టీజీపీఏ డైరెక్టర్ అభిలాష బిస్త్ గౌరవ వందనంతో స్వాగతం పలికారు. రాజేంద్రనగర్‌లోని టీజీపీఏలో ప్రొబేషనరీ డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)లకు ట్రైనింగ్ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. 115 మందితో ఇదే అతిపెద్ద డీఎస్పీ బ్యాచ్ అని అన్నారు. ఈ 10 నెలలు చాలా కష్టంగా ఉంటుందని.. అన్నింటినీ ఎదుర్కొని సమర్థవంతంగా నిలుస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. పోలీస్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే ప్రజల హృదయాలు గెలవగలగాలని నిర్దేశించారు. కొత్తగా రిక్రూట్ అయిన మహిళా డీఎస్పీలు వచ్చే తరానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ట్రైనింగ్‌లో స్నేహపూర్వకం గా ఉంటూ.. ఒకరికి ఒకరు తోడ్పాటు అందించుకోవాలని సూచించారు. ఇంటెగ్రిటీ, ఎంపథీ, ప్రొఫెషనల్ ఎక్సలెన్స్.. ఈ మూడు ముఖ్యంగా గుర్తించుకోవాలని అన్నారు. ఈ వంద మంది ట్రైనింగ్‌లోనే కాదు.. బాధ్యతలు స్వీకరించిన తర్వాత కూడా కాంటాక్ట్‌లో ఉండాలని తెలిపారు. పోలీసింగ్‌కు నెట్వర్క్ చాలా ముఖ్యమని ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.



## పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం, రెండేళ్లుగా పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి సారించలేదు

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్





**జూబ్లీహిల్స్ వెలుతురు నవంబర్ 06:**
పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం, రెండేళ్లుగా పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి సారించలేదని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం షేక్ పేట్ లో నిర్వహించిన గౌడ సంఘం సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ గౌడ కులస్తుల గొప్పదనం గురించి ఎంత మాట్లాడినా తక్కువేనని అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలో గౌడ కులస్తుల పాత్ర ఏంటో కులస్తులు ఆలోచించాలని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శాసించే శక్తి గౌడ కులస్తులకు ఉండేదని అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత గౌడ కులస్తులు ముందు వరుసలో ఉండి రాష్ట్రాన్ని పరిపాలించాల్సి ఉండగా, కానీ కాంగ్రెస్, బిఆర్ఎస్ లో గౌడ్ల కు తగిన గుర్తింపు లేదని అన్నారు. కావున బిజెపికి ఒక్క ఛాన్స్ ని ఇవ్వాలని పిలుపునిచ్చారు





జూబ్లీహిల్స్ నియోజకవర్గం రెహమత్ నగర్ డివిజన్ లో గురువారం కాంగ్రెస్ ఇంచార్జ్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వందలాది మంది మైనార్టీ సోదరులు
జూబ్లీహిల్స్ వెలుతురు నవంబర్ 06:

## బిఆర్ఎస్ హయంలో జూబ్లీహిల్స్ అభివృద్ధి శూన్యం కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి మాజీ ఎంపీటీసీ లలితా శ్రీహరి





**జూబ్లీహిల్స్ వెలుతురు నవంబర్ 06:**
బి.ఆర్.ఎస్ హయంలో జూబ్లీహిల్స్ అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి మాజీ ఎంపీటీసీ లలితా శ్రీహరి గారు అన్నారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసఫ్ గూడ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా "గెలుపే లక్ష్యంగా ఇంటింటా బొట్టు కార్యక్రమం" ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించారు.మంత్రి వాకిటి శ్రీహరి గారి సతీమణి మాజీ ఎంపీటీసీ లలిత గారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ అంటే ఏదో సంపన్నులు ఉండే ప్రదేశం అనుకున్నాను,కానీ వాస్తవ పరిస్థితులు చూస్తే అందుకు భిన్నంగా ఉన్నాయన్నారు.ఇక్కడి బస్తీలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి.డ్రైనేజీ వ్యవస్థ అయితే అధ్వానంగా ఉందన్నారు.గత పది ఏళ్ళు బిఆర్ఎస్ హయంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు.

ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే తప్ప అభివృద్ధి జరగదని తెలిపారు.మహిళా సాధికారతలో భాగంగా అన్నిరంగాల్లో మహిళలకు పెద్దపీట వేస్తున్న పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. ఒక్క మహిళా మంత్రి లేకుండా ఉన్న క్యాబినెట్ ఏదైనా ఉందంటే అది బి.ఆర్.ఎస్ పాలనలోనే జరిగిందని మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తూ మంత్రులుగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు.ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఇంట్లో ఒక తమ్ముడి లాగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే తమ్ముడు నవీన్ యాదవ్ కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి కొండాసురేఖ,మేయర్ గద్వాల విజయలక్ష్మి,నవీన్ యాదవ్ భార్య వర్ష, మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి మంజుల, కాంగ్రెస్ నాయకురాలు ఇందిరా శోభన్ తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు.

# అబద్ధాలు చెప్పడంలో బిఆర్ఎస్, బిజేపీ పోటీ

- **అప్పుడు సాధ్యం కానిది ఇప్పుడు అవుతుందా?**
- **బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎందుకు సన్నబియ్యం ఇవ్వడం లేదు**
- **మంత్రి పొంగులేటి సమక్షంలో భారీ చేరికలు**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 06:**
జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు తథ్యమని తెలిసి బిఆర్ఎస్, బిజేపీలు లేనిపోని అబద్ధాలతో ప్రజలను మభ్యపెడుతున్నాయని రాష్ట్ర రెవెన్యూ ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి, రెహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రెహ్మత్‌నగర్ డివిజన్‌లో వివిధ పార్టీలకు చెందిన వందలాది మంది నాయకులు గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో రెహమత్ నగర్ డివిజన్ ఇన్‌ఛార్జి కొలను హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి కాంగ్రెస్ కండువాలు కప్పి మంత్రిగారు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక కాంగ్రెస్ అభివృద్ధి, సంక్షేమానికి, బిఆర్ఎస్ అబద్దాలకు మధ్య జరుగుతున్న యుద్ధమని ఆయన సరిపోల్చారు. గత పదేళ్లలో ఈ నియోజకవర్గాన్ని గాలికి వదిలేసిన బిఆర్ఎస్ ఇప్పుడు వేలాది కోట్లు ఖర్చు చేశామని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. అప్పుడు సాధ్యం కానిది ఇప్పుడు అవుతుందా? అని ప్రశ్నించారు. రెండేళ్లలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధిలో భాగంగా ఇప్పుడు నియోజకవర్గంలో 400 కోట్ల రూపాయిల పనులు జరుగుతున్నాయని, 14వేల కొత్త రేషన్ కార్డులు వచ్చాయని, 8వేల మంది పేర్లు రేషన్ కార్డులలో చేరాయని మంత్రి పొంగులేటి గుర్తుచేశారు. రాష్ట్రంలో 10 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని తెలిపారు.

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలపై పొంగులేటి తీవ్రంగా స్పందించారు. తెలంగాణలో ప్రజలకు పంపిణీ చేస్తున్న సన్నబియ్యంలో సగం ఖర్చు కేంద్రానిదే అని కిషన్ రెడ్డి చెబుతున్నారని, అలాంటప్పుడు బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎందుకు సన్నబియ్యం ఇవ్వడం లేదని మంత్రి పొంగులేటి ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నుంచి కూడా కేంద్రం వాటా పెరగడం లేదని లబ్ధిదారుల సంఖ్యను పెంచడం లేదని విమర్శించారు. పేదలు కూడా ధనవంతులు తిని బియ్యంతోనే అన్నం తినాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టామని అదే విధంగా రాష్ట్రంలో కొత్తగా 10 లక్షల కు పైగా రేషన్ కార్డులను ఇవ్వడం జరిగిందని అలాగే పది సంవత్సరాల నుంచి రేషన్ కార్డుల్లో పేరు నమోదు కోసం ఎదురుచూస్తున్న దాదాపు 13 లక్షల మంది పేర్లను రేషన్ కార్డులలో నమోదు చేశామని తెలిపారు. బిఆర్ఎస్, బిజేపీ చెప్పే అవాస్తవాలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని, ఈనెల 11న జరిగే ఎన్నికలు, 14న జరిగే ఓట్ల లెక్కింపుతో వారికి బుద్ది చెబుతారన్న నమ్మకాన్ని మంత్రి పొంగులేటి వ్యక్తం చేశారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే హైదరాబాద్ నగర సమగ్ర అభివృద్ధి జరిగింది

- **ఇవాళ లక్షల మంది ఐటీ ఉద్యోగులు ఉన్నారంటే దానికి అంకురార్పణ చేసిందే కాంగ్రెస్**
- **కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఒక్క పి.వి ఎక్స్ ప్రెస్ వే ఫ్లై ఓవర్..50 ఫ్లై ఓవర్లతో సమానం**
- **మేము నిర్మించిన లక్ష కోట్ల విలువ గల ORR ను ఎన్నికల ముందు 7వేల కోట్లకు బిఆర్ఎస్ అమ్ముకున్నది**
- **అసెంబ్లీకి రాని కేసీఆర్..రెండేళ్లలో అధికారంలోకి ఎలా వస్తాడు**
- **కేటీఆర్ ప్రస్టేషన్ లో ఉన్నాడు..ముందు నీ చెల్లె కవిత అడిగిన దానికి సమాధానం చెప్పు**
- **మొదటి టర్మ్ లో కాళేశ్వరం పేరిట దోచుకున్నారు..రెండో టర్మ్ లో ధరణి పేరిట దోచుకున్నారు**
- **ఇప్పుడు కల్వకుంట్ల కుటుంబంలో దోచుకున్న సొమ్ము పంచుకునే వాటాల పంచాయతీ నడుస్తుంది**
- **బిఆర్ఎస్ సెంటిమెంట్ మాటలు నమ్మి మోసపోతే గోస పడతారు, ప్రజలు ఆలోచన చేయాలి**
- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులందరం కలిసి సమష్టిగా ఇక్కడ అభివృద్ధి చేయాలని నిర్ణయించాం**
- **కంటోన్మెంట్ లో జరుగుతున్న దానికి రెట్టింపు అభివృద్ధి జూబ్లీహిల్స్ లో చేస్తాం**
- **రహమత్ నగర్ డివిజన్ ఇంటింటి ప్రచారంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 06:**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా రహమత్ నగర్ డివిజన్ లో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడపగడప కు తిరుగుతూ రహ్మత్ నగర్ వాసులను ఆప్యాయంగా పలకరించిన మంత్రి,హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచార సమయంలో మంత్రితో పలువురు యువతీ,యువకులు సెల్ఫీలు దిగేందుకు ఉత్సాహం చూపారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,స్థానిక నాయకులతో కలిసి రహమత్ నగర్ చౌరస్తా నుండి పలు బస్తీల్లో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సుదీర్ఘ సమయం ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే ప్రజలకు జరిగే మేలును వారికి అర్థమయ్యే రీతిలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వివరించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే సంక్షేమం,అభివృద్ధి అని, పేద ప్రజలను కడుపులో పెట్టుకొని కాపాడుకునే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని మంత్రి వారితో అన్నారు. బస్తీల్లో పేదలకు మంచి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినీ పెద్ద మెజార్టీతో ఆశీర్వదించాలనీ,స్థానికంగా ఉన్న సమస్యలు అన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులందరం కలిసి సమష్టిగా పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఏళ్ల తరబడి పేరుకు పోయిన సమస్యలు పరిష్కారం చేసుకునేందుకు జూబ్లీహిల్స్ ప్రజలకు దక్కిన గొప్ప అవకాశమని చెప్పారు. ప్రజల్లో ఆదరణ చూస్తుంటే నవీన్ యాదవ్ గెలుపు పక్కా అనిపిస్తుందని మెజార్టీ తేలాల్సి ఉందన్నారు.ఒరిజినల్ సర్వేలు అన్ని కాంగ్రెస్ గెలుస్తుందని చెప్తున్నాయనీ,దీంతో బిఆర్ఎస్ నేతలు పూర్తి నైరాశ్యంతో మాట్లాడుతున్నారని,వారి మోసపు మాటలు నమ్మొద్దని ఓటర్లను కోరారు.

**అక్కడే మీడియాతో మాట్లాడుతూ...**

**కాంగ్రెస్ హయంలోనే హైదరాబాద్ అభివృద్ధి:**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే హైదరాబాద్ మహానగర సమగ్ర అభివృద్ధి జరిగిందనీ మంత్రి పునరుద్ఘాటించారు..ఇవాళ లక్షల మంది ఐటీ ఉద్యోగులు ఉన్నారంటే దిగ్గజ కంపెనీలు హైదరాబాద్ వచ్చేలా అంకురార్పణ చేసిందే కాంగ్రెస్ అన్నారు. విశ్వ నగరంగా తీర్చి దిద్దేందుకు కాంగ్రెస్ హయాంలోనే ఎనలేని కృషి చేశామని, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం,ఔటర్ రింగ్ రోడ్డు,ఫార్మా,ఐటీ రంగాలకు ప్రోత్సాహం లాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. రక్షణ రంగానికి కూడా హైదరాబాద్ కీలక స్థావరం అన్నారు. ఇవన్నీ కేవలం కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడూ మాత్రమే జరిగాయని గుర్తు చేశారు. బిఆర్ఎస్ నేతలు ఏమైనా అంటే ఫ్లై ఓవర్లు నిర్మించామని అంటున్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన 14కి.మీ ఒక్క పి.వి ఎక్స్ ప్రెస్ వే ఫ్లై ఓవర్..50 ఫ్లై ఓవర్లతో సమానమన్నారు. బిఆర్ఎస్ నిర్మించిన చిన్న చిన్న ఏడు,ఎనిమిది ఫ్లై ఓవర్లకు పెద్ద ప్రచారం చేసుకుంటుందని ఎద్దేవా చేశారు.
హైదరాబాద్ కు మణిహారం లాంటి ఔటర్ రింగ్ రోడ్డును నిర్మిస్తే..లక్ష కోట్ల విలువ గల ORR ను ఎన్నికల ముందు 7వేల కోట్లకు బిఆర్ఎస్ అమ్ముకున్నదనీ మండిపడ్డారు. తన రోడ్లు భవనాలు శాఖ పరిధిలో మరో బృహత్తర ప్రాజెక్ట్ రీజినల్ రింగ్ రోడ్డు 30వేల కోట్ల వ్యయంతో నిర్మించబోతున్నామని 2026 ఫిబ్రవరి నుండి పనులు ప్రారంభం కాబోతున్నాయనీ అన్నారు. ORR నుండి రీజినల్ రింగ్ రోడ్డు సమాంతరంగా రేడియల్ రోడ్లు నిర్మించబోతున్నామని తెలిపారు. కోకాపేట,రాజేంద్ర నగర్ ప్రాంతాల్లో ఇటీవల జరిగిన వేలంలో ఎకరం 200కోట్లు పలికిందంటే అది కేవలం కాంగ్రెస్ ముందు చూపుతోనే సాధ్యమైందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు ప్రపంచంలోనే మేటి నగరంగా అన్ని హంగులతో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని తెలిపారు.

**అసెంబ్లీకే రాని కేసీఆర్..**

**రెండేళ్లలో అధికారంలోకి ఎలా వస్తాడు:**

జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓటమిని ముందే అంగీకరించి సెంటిమెంట్ కు,అబద్ధపు ప్రచారాలకు బిఆర్ఎస్ పార్టీ తెరలేపిందని మంత్రి తీవ్ర విమర్శలు చేశారు. 10ఏళ్లలో వాళ్ళు చేసిన అభివృద్ధి చెప్పుకోకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ పై వ్యక్తిగత విమర్శలు పాల్పడుతూ పసలేని ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు.
"కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నది 5సంవత్సరాల కోసం మేము వచ్చి 2ఏళ్ళు కూడా ఇంకా కాలే..ఇంకా 3ఏళ్ల సమయం ఉన్నది. అయినా కేటీఆర్ 2ఏళ్లలో కేసీఆర్ వస్తాడు అని చెప్తున్నాడు.అసెంబ్లీకి రాని కేసీఆర్..రెండేళ్లలో అధికారంలోకి ఎలా వస్తాడు. ఈ 3ఏళ్లు.. వచ్చే 5ఏళ్లు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నే అధికారంలో ఉంటుందని" మంత్రి కోమటి రెడ్డి తేల్చి చెప్పారు.



**కేటీఆర్ ప్రస్టేషన్ లో ఉన్నాడు:**

బిఆర్ఎస్ ఓటమి ఖాయమని తెలిసికేటీఆర్ ప్రస్టేషన్ లో ఉన్నాడు,ఏదేదో మాట్లాడుతున్నాడని విమర్శించారు.
"ముందు నీ చెల్లె కవిత అడిగిన దానికి సమాధానం చెప్పు.మొదటి టర్మ్ లో కాళేశ్వరం పేరిట దోచుకున్నారు..రెండో టర్మ్ లో ధరణి పేరిట దోచుకున్నారు. ఇప్పుడు కల్వకుంట్ల కుటుంబంలో దోచుకున్న సొమ్ము పంచుకునే వాటాల పంచాయతీ నడుస్తుంది." అని ఎద్దేవా చేశారు.
బిఆర్ఎస్ నేతల సెంటిమెంట్ మాటలు నమ్మి మోసపోతే..గోస పడతారనీ..ప్రజలు ఆలోచన చేయాలనీ జూబ్లీహిల్స్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మీ సమస్యలు అన్ని మాకు తెలుసు వాటిని పరిష్కరించే బాధ్యత మేం తీసుకుంటాం. కంటోన్మెంట్ లో జరుగుతున్న దానికి రెట్టింపు అభివృద్ధి జూబ్లీహిల్స్ లో చేస్తామని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి.





# అఖండ-2పై ఆసక్తికర పోస్ట్

## మూవీలో శంకర్ మహదేవ్, కైలాశ్ ఖేర్ పాటలు

తెలుగుతోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి అఖండ 2. బాలకృష్ణ , బోయపాటి శీను కాంబోలో వస్తోన్న ఈ సీక్వెల్ ప్రాజెక్ట్ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుందని తెలిసిందే. మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేసిన అఖండ 2 టీజర్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. అఖండ ఫస్ట్ పార్ట్‌లో మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ బీజీఎం ఏ రేంజ్‌లో సినిమాకు హైలెట్‌గా నిలిచిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇక సీక్వెల్ ప్రాజెక్ట్‌లో అంతకుమించిన స్కోర్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉండబోతుందని ఇప్పటివరకు వచ్చిన రషెస్ చెబుతున్నాయి. కాగా మూవీ అండ్ మ్యూజిక్ లవర్స్‌కు థ్రిల్ అందించే అదిరిపోయే వార్త ఒకటి ఇప్పుడు ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లెజెండరీ సింగర్స్‌లో టాప్‌లో ఉంటారు శంకర్ మహదేవన్, కైలాశ్ ఖేర్. ఈ ఇద్దరు సింగర్స్ పాటలు దేశమంతా ఎక్కడో ఒకచోట మార్మోగుతుంటాయని తెలిసిందే. అఖండ 2 కోసం ఈ ఇద్దరు కలిసి పనిచేయబోతున్నారన్న వార్త హైప్ పెంచేస్తుంది. నవంబర్ 7న అఖండ 2 ఫస్ట్ సింగిల్ ప్రోమోను ప్రకటించనున్నారని తెలిసిందే. నవంబర్ 9న ఫుల్ ట్రాక్‌ను లాంచ్ చేయనున్నారు. ఈ పాటను శంకర్ మహదేవన్, కైలాశ్ ఖేర్ పాడినట్టు థమన్ ప్రకటించడంతో ఓ వైపు పాటతోపాటు మరో సినిమాపై కూడా అంచనాలు పెరిగిపోతున్నాయి. ఇక ఈ ఇద్దరి వాయిస్‌తో థియేటర్లలో స్పీకర్లు బద్దలు ఖాయమైపోయినట్టేనని అంటున్నారు సినీ జనాలు.

# 'ఎస్ఎస్ఎంబి 29' మూవీపై వీడిన ఉత్కంఠ

## 15న గ్రాండ్ ఈవెంట్ నిర్వహిస్తున్న రాజమౌళి



ఇప్పుడు అంతటా మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కిస్తున్న'ఎస్ఎస్ఎంబి 29' గురించే చర్చ. ఈ నెలలో సినిమాకు సంబంధించి పెద్ద అప్డేట్ ఇస్తా అని రాజమౌళి ప్రకటించిన నేపథ్యంలో కొన్ని రోజులుగా నెట్టింట ఈ సినిమా పై చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే సినిమా టైటిల్ వదులుతార లేక మహేష్ బాబు లుక్ రివీల్ చేస్తారా అని అభిమానులు ఆతురతగా ఎదురు చూస్తున్నారు. అయితే దీని కోసం రాజమౌళి పెద్ద ఈవెంట్ ప్లాన్ చేసారు. ఈ విషయాన్నీ అయన తనయుడు కార్తికేయ అధికారికంగా ప్రకటించారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ నెల 15న ఈవెంట్ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ వీడియోను పోస్టు చేశారు. అలాగే ఈ సినిమా ఈవెంట్ ను 'జియో హాట్‌స్టార్' ఓటీటీ లో స్ట్రీమింగ్ కానుందంటూ వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో తన ట్వీట్‌కు ఓటీటీ సంస్థ ఖాతాను కార్తికేయ ట్యాగ్ చేయడంతో దీనిపై క్లారిటీ వచ్చింది. జియోహాట్ స్టార్ ఈ వీడియోను పోస్టు చేస్తూ ఇండియాలో 'ఎస్ఎస్ఎంబి 29' ఈవెంట్ తమ ఓటీటీలోనే స్ట్రీమింగ్ అవుతుందని తెలిపింది.

# బాక్సాఫీస్ వార్ అన్నది మీడియా సృష్టి

## ఏ సినిమాకు ఏదీ పోటీ కాదన్న అడవి శేష్



బాక్సాఫీస్ వార్ అనేది మీడియా సృష్టించిన పదం అని నటుడు అడివి శేష్ తన అభిప్రాయపడ్డారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన 'డెకాయిట్' మార్చి 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇదే తేదీన యశ్ నటిస్తోన్న 'టాక్సిక్' కూడా విడుదల కానుంది. దీంతో ఈ రెండు సినిమాల మధ్య బాక్సాఫీస్ వార్ తప్పదని కామెంట్స్ వినిపిస్తున్నాయి. తాజాగా దీనిపై అడివిశేష్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. టాక్సిక్' సినిమాకు మేం భయపడడం లేదు. నేను ఎప్పుడూ సైలెంట్‌గా వచ్చి హిట్‌ను సొంతం చేసుకుంటాను. ప్రేక్షకులు కనీసం ఊహించని చోట వాళ్లను ఆశ్చర్యపరచడం నా అలవాటు. ఇక ఒకేసారి రెండు సినిమాలు విడుదలై హిట్‌లు సొంతం చేసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. 2018లో యశ్ నటించిన 'కేజీఎఫ్' షారుక్ 'జీరో' ఒకేసారి విడుదలయ్యాయి. రెండూ ఆదరణ సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు కూడా అంతే మా రెండు చిత్రాలు హిట్ అవుతాయని నాకు నమ్మకం ఉందన్నారు. రెండు సినిమాలు ఒకేరోజు ప్రేక్షకుల ముందుకు వస్తే వాటిలో ఒకటి ఫ్లాప్ అవుతుందనేది పూర్తిగా అసత్యం. ప్రేక్షకులే విజేతను నిర్ణయిస్తారు. 'లగాన్', 'గదర్: ఏక్ ప్రేమ్ కథ' ఒకేసారి వచ్చి రెండూ బ్లాక్‌బస్టర్ విజయాలను సొంతం చేసుకున్నాయి. బాక్సాఫీస్ వార్ అనేది మీడియా సృష్టించిన ఒక పదమంతే. దాన్ని ప్రేక్షకులు పట్టించుకోరు. కథ బాగుంటే అది ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పిస్తుంది. ఆ వారాంతంలో ఏదైనా పండగ వస్తే అప్పుడు మరింత సందడి నెలకొంటుందని అడివి శేష్ చెప్పారు.

# కేజీఎఫ్' ఫేమ్ హరీశ్ రాయ్ కన్నుమూత

శాండల్‌వుడ్‌లో విషాదం నెలకొంది. కన్నడ నటుడు, 'కేజీఎఫ్' ఫేమ్ హరీశ్ రాయ్ కన్నుమూశారు. గత కొంతకాలంగా థైరాయిడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన నేడు తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో కన్నడ సినీ పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. హరీశ్ రాయ్ తన సుదీర్ఘ నట జీవితంలో ఎన్నో సినిమాల్లో తనదైన నటనతో ప్రేక్షకులను మెప్పించారు. 'ఓం' (1995) సినిమాలో డాన్ రాయ్‌గా, 'కేజీఎఫ్' సిరీస్‌లో ఖాసిం చాచా గా ఆయన చేసిన పాత్రలు ప్రేక్షకులకు చిరకాలం గుర్తుండిపోతాయి. మూడేళ్ల క్రితం ఒక ఇంటర్వ్యూలో హరీశ్ రాయ్ తన అనారోగ్య పరిస్థితిని వెల్లడించారు. ఆర్థిక సాయం చేయాలని ఆయన సినీ ప్రముఖులను కోరగా, పలువురు హీరోలు స్పందించి సహాయం అందించారు. కేజీఎఫ్‌లో హరీశ్ రాయ్ గడ్డం పెంచడానికి కూడా ఒక కారణం ఉంది. ఆ టైంలో అతడు క్యాన్సర్‌తో బాధ పడుతుండగా.. క్యాన్సర్ వలన గొంతు వాచిపోయింది. అది కనపడకుండా ఉండేందుకు గడ్డం పెంచానంటూ ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు.



# దుల్కర్ కాంత మూవీ ట్రైలర్ విడుదల

**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) నవంబర్ 6 :**
మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ , దగ్గుబాటి రానా మల్టీస్టారర్‌గా వస్తున్న చిత్రం 'కాంత'. ఈ సినిమాకు తమిళ దర్శకుడు సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుంది. సముద్రఖని కీలక పాత్రలో నటిస్తున్నాడు. స్పిరిట్ మీడియా, వేఫేరర్ ఫిల్మ్స్ పతాకాలపై రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 1950 మద్రాస్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. ఈ చిత్రం నవంబరు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. 'ఊదిపడేయ డానికి నేను మట్టిని కాదు.. పర్వతాన్ని..' అంటూ దుల్కర్ చెప్పే డైలాగులు ఆకట్టుకుంటున్నాయి.




# ముదిరిన మంగళసూత్రం వివాదం

## గాయని చిన్మయిపై అసభ్య ట్రోల్స్


## గనర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్‌కు ఫిర్యాదు

ప్రముఖ సినీ గాయని చిన్మయి శ్రీపాద మరోసారి సోషల్ మీడియాలో ట్రోలింగ్ బారిన పడింది. సోషల్ మీడియాలో కొందరు వ్యక్తులు తనను, తన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని ఆమె హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ దృష్టికి తీసుకెళ్లింది. చిన్మయి చేసిన ఫిర్యాదు ప్రకారం సోషల్ మీడియాలో కొంతమంది వ్యక్తులు చాటింగ్ ద్వారా తనను ఉద్దేశిస్తూ రాయడానికి వీలు లేని అసభ్య పదాలతో వేధిస్తున్నారు. తాను సాధారణంగా ట్రోలింగ్‌ను పట్టించుకోనప్పటికీ, ఈసారి ట్రోలర్స్ తన పిల్లలను కూడా ట్రోలింగ్‌లోకి లాగి, వారు చనిపోవాలని కోరుకుంటున్నట్లు వ్యాఖ్యానించడంతో తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ముఖ్యంగా, 'మంగళసూత్రం' ధరించడం గురించి తన భర్త, నటుడు రాహుల్ రవీంద్రన్ ఇటీవల చేసిన కామెంట్స్‌పై ఒక యువకుడు అసభ్యంగా ట్రోల్ చేయడాన్ని చిన్మయి పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు. అయితే చిన్మయి ఫిర్యాదుపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ తక్షణమే స్పందించారు. ఈ విషయంపై వెంటనే స్పందించాలంటూ సైబర్ క్రైమ్ పోలీసులతో పాటు హైదారాబాద్ పోలీసులను ఆదేశించాడు. సింగర్ చిన్మయి భర్త, దర్శకుడు రాహుల్ రవీంద్రన్ ప్రస్తుతం తన తాజా చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా ఇటీవల ఒక మీడియా ఇంటర్వ్యూలో 'మంగళసూత్రం' గురించి మాట్లాడుతూ, 'మంగళసూత్రం ధరించాలా? వద్దా? అనేది పూర్తిగా తన భార్య చిన్మయి నిర్ణయం అని. ఆ విషయంలో ఆమెను తాను బలవంతం చేయను అని వ్యాఖ్యానించారు. అయితే రాహుల్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారి తీశాయి. కొందరూ వ్యాఖ్యలపై రాహుల్‌కి మద్దతునిస్తుండగా.. మరికొందరూ.. హిందు ధర్మాన్ని కించపరుస్తున్నారంటూ చిన్మయి-రాహుల్ దంపతులను టా÷-గ్గ్÷ట్ చేసి విమర్శించడం మొదలుపెట్టారు. అయితే ఈ వివాదంలో చివరకు పిల్లల వరకు వెళ్లి ట్రోల్ చేయడంతో చిన్మయి పోలీసులను ఆశ్రయించాల్సి వచ్చింది.



# తెలుగులోకి ఎంట్రీ ఇచ్చిన కుంభమేళా మోనాలిసా

సోషల్ మీడియా వచ్చాక చాలామంది ఫేమస్ అవుతున్నారు. తమ టాలెంట్‌తో ముందుకు సాగుతున్నారు. . మహాకుంభమేళాలో దేవుడిని దర్శించుకొని రాకుండా కొంతమంది యూట్యూబర్స్ ఒక పూసలు అమ్మే అమ్మాయిని వీడియోలు తీసి సోషల్ మీడియా సెన్సేషన్ గా మార్చారు. ఆమె మోనాలిసా. కలువ రేకుల్లాంటి కళ్లు.. హీరోయిన్ ను మించిన అందం అంటూ మోనాలసాను ఆకాశానికి ఎత్తారు. ఇక ఆ వీడియోలు వైరల్ గా మారి మోనాలిసా సెలబ్రిటీగా మారడమే కాకుండా హీరోయిన్ గా కూడా ఛాన్స్ దక్కించుకుంది. ఇప్పటికే బాలీవుడ్ డైరెక్టర్ ఆమెను హీరోయిన్ గా చేస్తానని మాట ఇచ్చి తప్పిన విషయం తెల్సిందే. ఆ సినిమా మొదలు కాకముందే ఆగిపోయింది. ఇక ఇప్పుడు మోనాలిసా టాలీవుడ్ కు ఎంట్రీ కూడా ఎంట్రీ ఇచ్చింది. ఇటీవలే ఆమె నటిస్తున్న తొలి తెలుగు సినిమా పూజా కార్యక్రమాలతో మొదలయ్యింది. ఇట్స్ ఓకే గురు, క్రష్ లాంటి సినిమాలతో తెలుగుతెరకు పరిచయమైన హీరో సాయి చరణ్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం లైఫ్. శ్రీను కోటపాటి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను శ్రీ వెంగమాంబ మూవీస్ బ్యానర్ పై అంజయ్య విరిగినేని, ఉష విరిగినేనిలు నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమాలో సాయి చరణ్ సరసన మోనాలిసా హీరోయిన్ గా నటిస్తోంది. మంచి కథతో తెరకెక్కుతున్న చిత్రమని, పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ కు ప్లాన్ చేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలోనే రిలీజ్ కు సిద్ధమవుతుందని తెలుస్తోంది. ఈ సినిమా కొద్దిగా పాజిటివ్ టాక్ తెచ్చుకున్నా మోనాలిసాను తెలుగులో ఆపడం ఎవరితరం కాదు. మరి ఈ పూసలు అమ్ముకొనే పిల్ల తెలుగు హీరోయిన్ గా సెట్ అవుతుందా లేదా అనేది చూడాలి.



# ఖాళీగా కూర్చుంటే ఏముందని రిస్క్ చేసిందే ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో : తిరువీర్

థియేటర్ ఆర్టిస్ట్‌గా కెరీర్ మొదలుపెట్టి జార్జిరెడ్డి, పలాస 1978 సినిమాలతో యాక్టర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు తిరువీర్ ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తున్న తాజా చిత్రం ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో . టీనా శ్రావ్య ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. రోహన్ రాయ్, నరేంద్ర రవి, యామిని నాగేశ్వర్ ఇతక కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రాహుల్ శ్రీనివాస్ కథ, దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ నవంబర్ 7న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తిరువీర్ చేసిన ఓ చిట్‌చాట్‌లో పలు ఆసక్తికర విషయాలు షేర్ చేసుకున్నాడు.తిరువీర్ తన జర్నీ గురించి మాట్లాడుతూ.. సర్వైవల్ అనేది నాకు ఎప్పుడు లిమిటెడ్‌గానే ఉంటుంది. డబ్బు వెనకాల నేనెప్పుడూ పరుగెత్తలేదు. నేను వర్క్‌తో సంతోషంగా ఉన్నానా.. అనేది నా మొదటి ప్రాధాన్యత అన్నాడు. నేను టీ కోసం నాటకాలు వేసిన రోజులు కూడా ఉన్నాయి. నా దగ్గర ఒక కాలేజ్ బ్యాగ్ ఉండేది. అందులో వాటర్ బాటిల్, లంచ్ బాక్స్ ఉండేది. మా సార్ నువ్వు ప్రపంచాన్ని గెలిచేయొచ్చు తెలుసా..? అని అనేవాడు. వాటి (వాటర్ బాటిల్, లంచ్ బాక్స్) తో నేనెక్కడైనా తినేవాడిని.. నేనెక్కడికైనా వెళ్లిపోయేవాడిని. నాటకమైనా.. సినిమా ట్రయల్స్ అయినా వెళ్లేవాడిని. నేను ఆర్థికంగా ప్రలోభానికి లోనయ్యేవాడిని కాదు. ముందు నాకు నేను సంతృప్తిగా ఉంటానా అనేది చూసుకునేవాడినన్నాడు తిరువీర్ . ప్రీ వెడ్డింగ్ షో సినిమాకు నిర్మాత కొత్త వ్యక్తి. తక్కువ డబ్బులతో చేద్దామనుంటున్నాడు. తన వల్ల అయ్యేది అంతే అన్నప్పుడు నేను కో ప్రొడక్షన్‌కు వెళ్లా.. డబ్బులు తీసుకోలేదు. అది అమ్మితే డబ్బులొస్తాయి. నేను ఇంట్ల ఖాళీగా కూర్చొని మస్తు రోజులున్నా. రోల్స్ రానప్పుడు, రోల్ వచ్చాక సినిమా మొదలు కానప్పుడు సంవత్సరాలు ఖాళీగా ఉన్నా. ఇంకో 30 -40 రోజులు ఖాళీగా కూర్చుంటే ఏముందని రిస్క్ చేసిందే ప్రీ వెడ్డింగ్ షో సినిమా .. అని చెప్పుకొచ్చాడు తిరువీర్.

# బండి బోరబండ ప్రచారానికి అనుమతి నిరాకరణ

**- పోలీసుల తీరుపై మండిపడ్డ బిజెపి శ్రేణులు**

**హైదరాబాద్,నవంబర్6( వెలుతురు):**
జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి మద్దతుగా చేయనున్న ప్రచారంలో భాగంగా బోరబండలో బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ మీటింగ్‌కు పోలీసులు అనుమతి రద్దు చేశారు. షెడ్యూల్ ప్రకారం బండి సంజయ్ మీటింగ్ గురువారం సాయంత్రం కొనసాగాల్సి ఉంది. తాజాగా ఆయన మీటింగ్ కు పర్మిషన్ ఇవ్వకపోవంతో పోలీసుల తీరుపై బీజేపీ శ్రేణుల మండిపడుతున్నాయి. కాంగ్రెస్ తమపై కుట్రలు చేస్తోందని, కనీసం ప్రచారం చేసుకోనివ్వకుండా ఇలా పర్మిషన్ కూడా ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అయితే తమ సభకు అనుమతి ఇచ్చి రద్దు చేయడమేంటని బీజేపీ ఎన్నికల ఇంఛార్జ్ ధర్మారావు ప్రశ్నించారు. కచ్చితంగా సాయంత్రం బోరబండలోనే మీటింగ్ జరిపి తీరుతామని స్పష్టం చేశారు. బీజేపీ శ్రేణులంతా భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. బండి సంజయ్ సభకు ఆటంకాలు లేకుండా సహకరించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని వెల్లడించారు.

# చీమల ఫోబియాతో మహిళ ఆత్మహత్య

**సంగారెడ్డి,నవంబర్6( వెలుతురు):**



అనేక మంది అనేక రకాల వ్యాధులతో, మానసిక ఇబ్బందులతో చనిపోతుంటారు. ఆరోగ్యం బాగాలేక, లైఫ్ ఫెయిల్యూర్ కావడం, డిప్రెషన్, లోన్ల ఒత్తిడి వంటి కారణాలతో ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. కానీ ఇందుకు భిన్నంగా తాజాగా జరిగిన ఓ ఘటన తీవ్రంగా కలిచివేస్తోంది. ఎలాంటి ఆరోగ్య సమస్యలు, ఫైనాన్సియల్ సమస్యలు, లైఫ్ ఫెయిల్యూర్ వంటి సమస్యలు లేకపోయినా ఆమె చనిపోయింది. ఆమె ఆత్మహత్య చేసుకోవడానికి ముందు రాసిన సూసైడ్ నోట్ ఒక్కసారిగా షాక్ కు గురి చేస్తోంది. ఇలా కూడా చనిపోతారా? వామ్మో అంటూ ఈ విషయం తెలుసుకున్నవారు ఆశ్చర్యానికి గురవుతున్నారు.సంగారెడ్డిలో జరిగిన ఈ ఘటన తీవ్రంగా కలచివేస్తోంది. ఓ మహిళ అనూహ్యంగా మరణించిన ఘటన సంగారెడ్డి జిల్లాలో జరిగింది. చీమల ఫోబియాతో ఓ గృహిణి ఆత్మహత్య చేసుకుంది. అమీన్ పూర్ మున్సిపాలిటీలోని శర్వా హోమ్స్ లో మనీషా ఉరి వేసుకొని సూసైడ్ చేసుకుంది. చీమల ఫోబియాతో తాను చనిపోతున్నానని, తన కూతురు జాగ్రత్త అంటూ సూసైడ్ నోట్‌లో పేర్కొంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చీమల ఫోబియాతో మహిళా చనిపోవడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గృహిణి మరణించడంతో ఆ గ్రామంలో విషాదం నెలకొంది.

# పత్తి రైతులను వెంటనే ఆదుకోండి

**- కొనుగోళ్లలో ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**- కేంద్రమంత్రికి లేఖ రాసిన అచ్చన్నాయుడు**


**అమరావతి,నవంబర్ 6( వెలుతురు):**



రాష్ట్రంలో పత్తి రైతుల సమస్యలపై కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు మంత్రి అచ్చెన్నాయుడు లేఖ రాశారు. మొంథా తుఫాను ప్రభావంతో పత్తి పంట తీవ్రంగా దెబ్బతిందని, రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరలకు పత్తి అమ్ముకోవాల్సి వస్తోందని లేఖలో వెల్లడించారు. రాష్ట్రంలో 2025-26 ఖరీఫ్ సీజన్‌లో 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు, 8 లక్ష మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సీఎం ఏపీపీ, ఆధార్ ఆధారిత ।-పంట వ్యవస్థ ద్వారా పత్తి కొనుగోళ్లు డిజిటల్ విధానంలో నిర్వహిస్తోందని తెలిపారు. కేంద్రం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్‌ను రాష్ట్ర అనుసంధానం చేసిన తర్వాత సాంకేతిక సమస్యలు తలెత్తి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లేఖలో వివరించారు. రైతుల వివరాలు రియల్ టైమ్‌లో సమన్వయం అయ్యేలా చేయాలని కోరారు. రైతులు సమీప జిల్లాలోని జిన్నింగ్ మిల్లులలో పత్తి విక్రయించుకునేలా మ్యాపింగ్ చేయాలని అన్నారు. రైతులు దూరప్రాంతాలకు వెళ్లకుండా ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 జిన్నింగ్ మిల్లులను ఒకేసారి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని వినతి చేశారు. గుంటూరులో ప్రత్యేక సాంకేతిక సిబ్బందిని నియమించాలని కోరారు. వర్షానికి తడిసిన లేదా రంగు మారిన పత్తిని తగిన ధరకు కొనుగోలు చేయాలన్నారు. సహజ విపత్తుతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో కేంద్రం తక్షణ సహకారం అందించాలని మంత్రి అచ్చెన్నాయుడు లేఖలో విజ్ఞప్తి చేశారు.

# రాజేంద్రనగర్‌లో విషాద ఘటన

**- డ్రగ్స్ ఓవర్ డోస్‌తో వ్యక్తి మృతి**



**హైదరాబాద్,నవంబర్ 6 ( వెలుతురు):**
డ్రగ్స్ భూతం యువతను పట్టిపీడిస్తోంది. ఎంతో భవిష్యత్తు ఉన్న అనేక మంది డ్రగ్స్ భూతానికి బలైపోతున్నారు. తమ బంగారు భవిష్యత్తును చేతులారా నాశనం చేసుకుంటూ తల్లిదండ్రులకు శోకాన్ని మిగులుస్తున్నారు. ఇటీవల కాలంలో హైదరాబాద్‌లో తరచుగా డ్రగ్స్ పట్టుబడటం కూడా తీవ్ర కలకలం రేపుతోంది. పోలీసులు అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఏదో ఒక విధంగా సిటీలోకి డ్రగ్స్ ఎంటరవుతూనే ఉంది. తాజాగా డ్రగ్స్ తీసుకుని ఓ వ్యక్తి మరణించడం సంచలనంగా మారింది. డ్రగ్స్ ఓవర్ డోస్‌తో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. రాజేంద్రనగర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. మొబైల్ రిపేర్ బిజినెస్ చేస్తున్న అలీ డ్రగ్స్‌కు బానిసగా మారాడు. డ్రగ్స్ తీసుకోకుండా ఉండలేని పరిస్థితికి వచ్చాడు. ఈ క్రమంలో నిన్న ఒక అపార్ట్‌మెంట్‌లో అలీ డ్రగ్స్ సేవించాడు. అయితే డ్రగ్స్ ఓవర్ డోస్‌గా తీసుకోవడంతో అలీ ప్రాణాలు కోల్పోయాడు. విషయం తెలిసిన వెంటనే రాజేంద్రనగర్ పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అసలు అలీకి డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చింది?... ఎవరి దగ్గర తీసుకున్నాడు? అలీకి డ్రగ్స్‌ను ఎవరు విక్రయించారు? అనే విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# ICAR-IIRR ఇండస్ట్రీ మీట్ 2025 విజయవంతం





**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 06:**
హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో ఉన్న ప్రఖ్యాత భారతీయ వరి పరిశోధన సంస్థ (ICAR-IIRR) నవంబర్ 6, 2025న ఇండస్ట్రీ మీట్ 2025ను విజయవంతంగా నిర్వహించింది. సంస్థ డైరెక్టర్ డా. ఆర్. ఎం. సుందరం స్వాగత ప్రసంగంలో IIRR సాధించిన ప్రధాన విజయాలు, సాంకేతిక పరికరాల వాణిజ్యీకరణను బలోపేతం చేసే దిశగా చేపట్టిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. డి. కె. యాదవ, డీడీజీ (క్రాప్ సైన్స్), మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఇండస్ట్రీ మీట్‌ను సంస్థ నిరంతరంగా నిర్వహిస్తూ సాధించిన సానుకూల ప్రభావాన్ని ప్రశంసించారు. అలాగే ICAR యొక్క AgriInnovate కార్యక్రమం, టెక్నాలజీ కమర్షియలైజేషన్‌లో ICAR చేపడుతున్న విస్తృత ప్రయత్నాలను వివరించారు. డా. ఎస్. కె. ప్రధాన్, ఏడీజీ (ఎఫ్ఎఫ్‌సీ), మార్కెట్ అవసరాల ఆధారంగా బలమైన ఉత్పత్తి ప్రొఫైల్స్ అభివృద్ధి చేయాలనే అవసరాన్ని పేర్కొన్నారు. డా. శివ్ దత్, ప్రిన్సిపాల్ సైంటిస్ట్ (IP&TM), వ్యవసాయ పరిశోధన-సాంకేతిక బదిలీలో పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్‌ల ప్రాధాన్యతను హైలైట్ చేశారు. అగ్రినోవేట్ ఇండియా లిమిటెడ్ నుండి శ్రీ ధృవ ICARలో కమర్షియలైజేషన్ ప్రక్రియNU వివరించారు. IIRR శాస్త్రవేత్తలైన డా. ఎస్. వి. సాయి ప్రసాద్, డా. ఎం. బి. బి. ప్రసాద్ బాబు, డా. సి. కన్నన్ సంస్థ అభివృద్ధి చేసిన వరి రకాలూ – హైబ్రిడ్లు, పంట ఉత్పత్తి – రక్షణ



సాంకేతికతలు, మరియు టెక్నాలజీ యాక్సెస్ విధానాలను వివరించారు. ఈ సందర్భంగా డి.ఆర్.ఆర్ దాన్ 48, డి.ఆర్.ఆర్.హెచ్ 6 మరియు సాయిల్ టెస్టింగ్ కిట్ లకు సంబంధించిన 5 లైసెన్సింగ్ ఒప్పందాలు ప్రైవేట్ సంస్థలతో కుదిరాయి. ప్రైవేట్ రంగ నిపుణుడు మాట్లాడుతూ, జనోమ్ ఎడిటింగ్, ఫాల్స్ స్మట్, బ్రౌన్ స్పాట్ వంటి ప్రధాన రంగాల్లో IIRR చేస్తున్న ముందడుగు పరిశోధనలను ప్రశంసించారు. క్షేత్ర ప్రదర్శనలను అద్భుతంగా నిర్వహించినందుకు టీం IIRRను అభినందించారు. 70కి పైగా సీడ్ కంపెనీలు, ఇన్‌పుట్ ఇండస్ట్రీ, స్టార్టప్‌లు, యువ పారిశ్రామికవేత్తలు పాల్గొనడంతో కార్యక్రమం మరింత సమృద్ధిగా సాగింది. జీనోమిక్స్, అధిక దిగుబడి-వాతావరణ అనుకూలత – పోషక విలువలున్న వరి రేఖలపై రూపొందించిన నూతన ఉత్పత్తుల ఫీల్డ్ ప్రదర్శనలు ఆకర్షణగా నిలిచాయి. అలాగే వరి రకాలు/హైబ్రిడ్‌లు, పురోగతి సాధించిన పంట ఉత్పత్తి – రక్షణ సాంకేతికతలు, AI ఆధారిత మట్టి పరీక్ష





పరికరాలు, ఆటోమేటిక్ నీటి నిర్వహణ వ్యవస్థలు, వాణిజ్యీకరణకు సిద్ధంగా ఉన్న కొత్త రైస్-బేస్డ్ ఉత్పత్తులతో ప్రత్యేక ప్రదర్శన కూడా ఏర్పాటు చేయబడింది.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com